ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కర్నూలు fb.com/vaartha
Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa,Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
20-7-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 171 పేజీలు: 10+4 వెల: 6.50

దేశంలోకి మాదకద్రవ్యాలను అనుమతించం: అమిత్‌షా 5లో
రొట్టెలపండుగకు రూ.5కోట్లు: సిఎం చంద్రబాబు 7లో

## పలు దేశాలలో స్తంభించిన
# ఆన్‌లైన్




### మైక్రోసాఫ్ట్ విండోస్ సాంకేతిక లోపంతో ఎయిర్‌పోర్టుల్లో గందరగోళం
### విమానాలు నిలిచిపోయి అవస్థలు పడిన ప్రయాణికులు
### మార్కెట్లు, బ్యాంకులకు సైతం విఘాతం
### పరిస్థితి మెరుగు పడుతోందన్న కేంద్ర ఐటిమంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, జులై 19:** మైక్రోసాఫ్ట్‌లో తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా అంతర్జాతీయంగా పలు సర్వీసులకు అంతరాయం కలిగింది. సూపర్‌మార్కెట్లనుంచి విమాన సర్వీసులు, బ్యాంకింగ్‌కార్యకలాపాలకు తీవ్ర విఘాతం కలిగింది. మైక్రోసాఫ్ట్ కంపెనీలో తలెత్తిన సాంకేతిక విఘాతాలు ప్రపంచ వ్యాప్తంగా పలు సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. భారత్‌లోని విమాన సర్వీసులన్ని నిలిచిపోయాయి. విస్తారా, ఇండిగో, స్పైస్‌జెట్, ఆకాశఎయిర్ వంటిసంస్థలు సాంకేతిక సమస్యలు ఎదుర్కొన్నాయి. బుకింగ్, చెక్‌ఇన్,విమాన సర్వీసుల అప్‌డేట్లపై సాంకేతికపర సమాచారం ఇవ్వలేకపోయాయి.కస్టమర్లకు చేతితో రాసిన స్లిప్‌లను మాత్రం అందిస్తు న్నారు. మాన్యువల్‌సేవలతో ప్రయాణీకులు ఎయిర్‌పోర్టుల్లో తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. బోర్డింగ్‌పాస్‌లు కూడా మాన్యువల్‌గానే పలు సంస్థలు జారీచే సాయి. అంతేకాకుండా ఎయిర్‌పోర్టులకు ముందుగానే వచ్చి మాన్యువల్ పాస్‌లు తీసుకోవాలని తమతమ కస్టమర్లకు అలర్ట్‌లు జారీచేసాయి. ఇండిగో, విస్తారా >>2




చెన్నై, ఢిల్లీ ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికులు పడిగాపులు దృశ్యం

# వరదలపై హైఅలర్ట్



శుక్రవారం ఆయా జిల్లా అధికారులకు వరదలు,వర్షాల సందర్భంగా మార్గదర్శకాలు జారీ చేస్తున్న సీఎం చంద్రబాబు

### ఎక్కడా ఆస్తి, ప్రాణనష్టం లేకుండా తక్షణ చర్యలు తీసుకోండి
### వాగులు, కట్టలపై పూర్తినిఘా ఉంచండి
### సహాయక చర్యల్లో డైనమిక్‌గా ఉండాలి
### వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులకు వర్చువల్‌గా సిఎం చంద్రబాబు ఆదేశాలు

**విజయవాడ,జూలై 19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీవర్షాలు,వరదల విషయంలో పూర్తి అప్రమత్తతో వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. పూర్తి అలెర్ట్‌గా ఉండి ప్రాణ, ఆస్తి, నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యుద్ధప్రతిపాదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు. ఏపీలో భారీ వర్షాలు,వరదలపై శుక్రవారం పలుపర్యాయాలు సీఎం ఉండవల్లిలోని తన నివాసగృహంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎప్పటికప్పుడు అప్డేట్ సమాచారం తెలుసుకున్నారు. 8 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు,ఉన్నతాధికారులు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు జిల్లాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. చెరువులు,వాగుల్లో ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. గతంలో జరిగిన ఇసుక,మట్టి, అక్రమ తవ్వకాలతో గోదావరి కట్టలు బలహీనపడ్డాయని,వాటిపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఇరిగేషన్,రెవెన్యూశాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. విపత్తులు వచ్చినప్పుడే సమర్థత బయటడుతుందని చెప్పారు. అధికారులు,పూర్తి అప్రమత్తంగా డైనమిక్‌గా పని చేయాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్నజిల్లాల్లో ఉన్న తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. పరిస్థితులను అంచనా వేసి,అందుకు అనుగుణంగా సహాయక చర్యలను ముందస్తుగానే చేపట్టాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల వారికి సురక్షిత ప్రాంతాల్లో సహాయక శిబిరాలు ఏర్పాటు చేసి,అక్కడికి తరలించి,వారికి ఆహారం,పాలు తదితరులు అందించాలన్నారు. వైద్యసహాయక చర్యలు అందుబాటులో ఉంచాలన్నారు. వాతావరణశాఖ ద్వారా వర్షాలను, వరదలను అంచనా వేసి ప్రజలను అప్రమత్తత చేయాలని సీఎం అన్నారు. ఈఏడాది ఇప్పటివరకు సాధారణ వర్షపాతం 185మి.మిగాను,224మి.మి నమోదైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అదనంగా 31 శాతం అదన >>2




పెద్దవాగుకు గండితో వేలేరుపాడు, అల్లూరినగర్‌లో కొట్టుకు పోయిన రహదారులు

## పెద్దవాగు గండితో
# పెను నష్టం

### కొట్టుకుపోయిన రోడ్లు
### వందల పశువులు మృతి
### నిలువ నీడలేని నిర్వాశితులు
### బైక్‌పై పర్యటించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి

**వేలేరుపాడు,ఏలూరు,ప్రభాతవార్త, జూలై 19:** వేలేరుపాడు మండలానికి చెందిన ఉమ్మడి ప్రాజెక్టు 250 మీటర్ల గండిపడటంతో పలు గ్రామాలు ముంపుభారీన పడ్డాయి. వందలాదిగా పశువులు, వేల సంఖ్యలో కోళ్లు జలానికి ఆహుతయ్యాయి. ప్రధానంగా గుంజలకు కట్టి వుంచిన ఆవులు తప్పించుకోలేక చనిపోయాయి. వాటి మీద కరెంటు స్తంబాలు భారీవృక్షాలు పడ్డాయి. అల్లూరినగర్ బాధితులను జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి,ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివకిషోర్ పరామర్శించి వారిని సురక్షిత ప్రాంతాలకు పంపించే ప్రయత్నం చేసారు. కలెక్టర్ స్కూటర్‌పై పర్యటించి బాధితులను ఓదార్చి ధైర్యం చెప్పారు. భారీ వర్షాలు వరదలు మరికొన్ని రోజులు వుండే అవకాశం ఉన్నందున సురక్షిత ప్రాంతాలలో వుండాలని కోరారు. విద్యుత్ లైన్ల పునరుద్దరణకు ఆదేశాలు జారీచేసారు. బాధితులకు 3వేల ఆహారపొట్లాలను అందించారు. ఎగువ నుండి వరద నీరు పెరగడంతో దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని కోరారు. జంగా రెడ్డిగూడెం ఆర్డీఓ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. నారాయణపురం గ్రామం వద్ద గల కట్ట మైసమ్మ గుడి వద్ద పెద్దవాగు ప్రాజెక్టు వరద నీటిలో చిక్కుకున్న 30 మందిని హెలికాప్టర్ సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూర్యతేజ పాల్గొని సహాయ చర్యలు ముమ్మరం చేసారు. కాగా వేలేరుపాడు మండలంలో అల్లూరునగర్, మేడేపల్లి, కమ్మరి గూడెం,పూటగుంపు, కోయమాదారం,రాళ్ళపూడి గ్రామాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళడానికి ఏర్పాటుచేసారు. పలుచోట్ల ఇళ్ళు నేలమట్ట మయ్యాయి. ఎగువ ప్రాంతాలలో వరదలు పెరగడంతో భద్రాచలం వద్ద 25అడుగుల నీటిమట్టం ధవళేశ్వరం వద్ద 10.8 అడుగుల నీటిమట్టం నమోదయ్యాయి. పోలవరం వద్ద ఎగువ కాఫర్‌డ్యాం వద్ద 29 మీటర్లు, దిగువ కాఫర్ డ్యాం వద్ద 19 మీటర్లు వరదనీరు పెరగ డంతో సముద్రంలోని 3.5 లక్షల క్యూసెక్కుల నీరును విడుదల చేసారు. పశ్చిమలో ఎడతెరిపిలేని వర్షాలతో నక్కల కాలువ, మొగల్తూరు, గొంతేరు, దర్భరేవు, సరిపల్లి, యనమదుర్రు,కాజా,ఆచంట మురుగు కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఎగువ నుండి వరదనీరు పెరగడం స్థానికంగా వర్షాలు జోరెక్కడంతో వశిష్ట నది కూడా పొంగి ప్రవహిస్తోంది. వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడడంతో తీరప్రాంత గ్రామాలు వేములదీవి, బియ్యపుతిప్ప,పెదమైనివానిలంక,చినమైనివానిలంక,పేరుపాలెం ప్రాంతాలు మరింత సముద్రపు కోతకు గురయ్యాయి. గతంవారం రోజులుగా వర్షం ఆగకపోవడంతో సార్వా ఆకు మడులు పూర్తిగా నీటమునిగి కుళ్లిపోతున్నాయి. భారీవర్షాలతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, నరసాపురం పట్టణాల్లో డ్రెయిన్లు పొంగి పారిశు ధ్యం మరింత హీనంగా మారింది. వెంకయ్య వయ్యేరు పొంగడంతో తణుకు ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ ముంపు ప్రాంతాలను సందర్శించారు. జంగారెడ్డిగూడెం ప్రాంతంలోని కరాటం జలాశ యానికి వరదనీరు పోటెత్తడంతో ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తివేసి 15 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసారు. దీంతో లక్కవరం చుట్టుప్రక్కల ప్రాంతాల్లో భూములకు, పాడి గేదెలకు నష్టం వాటిల్లింది. పశ్చిమజిల్లాలో శుక్రవారం ఉదయానికి తాడేపల్లిగూడెం 133 మి.మి, పెంటపాడులో 113 మి.మి, పెనుమంట్రలో 100మి.మి, పాలకొల్లులో 123 మి.మి అత్యధిక వర్షపాతం నమోద కాగా ఏలూరు జిల్లాలో వేలేరుపాడు మండలం లో 269 మి.మి, బుట్టాయిగూడెంలో268 మి.మి, కుక్కునూరులో 179మి.మి, జంగారెడ్డి గూడెం170 మి.మి. జీలుగుమిల్లిలో 142 మి.మి వర్షం కురిసింది.




శుక్రవారం అసెంబ్లీ సమావేశాల ఏర్పాట్లపై చర్చిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మండలి చైర్మన్ మోషేన్‌రాజు

# 22 నుంచి అసెంబ్లీ

### పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయండి: స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ఛైర్మన్ మోషేరాజు

**సచివాలయం,జూలై 19,ప్రభాతవార్త :** ఈనెల 22 నుంచి జరగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సమా వేశాల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏరా ట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి అధ్యక్షుడు కె.మోషేన్ రాజు,శాసనసభాపతి సిహెచ్ అయ్యన్నపాత్రుడు పోలీస్‌శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర అసెంబ్లీ భవనంలో పోలీస్‌శాఖ అధికారులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనమండలి అధ్యక్షులు కొయ్యే మోషన్‌రాజు మాట్లాడుతూ ఈసారి అసెంబ్లీ సమావేశాలకు 88మంది కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు, కొంతమంది శాసనమండలి సభ్యులు హాజరు కానున్న నేపథ్యంలో ఆయా సభ్యులను సక్రమంగా గుర్తించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలోని అన్ని సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశాలకు సెక్యూరిటీ, ఇతర >>2

# ప్రధానికి జగన్‌లేఖ

### అధికారపార్టీ దౌర్జన్యాలను అరికట్టాలని వినతి

**విజయవాడ,జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రజలపై అధికార పార్టీ చేస్తున్న దౌర్జన్యపూర్తి చర్యలను నియంత్రించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడికి విజ్ఞప్తి చేసారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం అత్యంత పాశవికంగా కక్షపూరితంగా ప్రవర్తిస్తోందన్నారు. ప్రభుత్వమే స్వయంగా అరాచకాలను ప్రోత్సహిస్తుందని అభియోగించారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ 3 పేజీల లేఖ రాశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, వారికి ఎన్నికల్లో ఓటేయని వారిపై యధేచ్ఛగా దాడులు చేస్తున్నారని లేఖలో ఆరోపించారు. వైకాంగ్రెస్ పార్టీ నేతలు, వైకాంగ్రెస్ పార్టీకి సానుభూతిపరులుగా ఉన్నవారిని లక్ష్యంగా అధికార కూటమి నాయకులు దాడులు చేస్తున్నారనీ, వైకాంగ్రెస్ పార్టీ నేతల ఇళ్ళు, ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని లేఖలో తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసినగ్రామ,వార్డు సచివాలయాలు, రైతుభ రోసా కేంద్రాలు,విలేజ్ క్లినిక్‌లపై దాడులు చేస్తున్నారనీ, రాష్ట్రంలో వైసీపీఎంపీ,ఎంఎల్‌ఏలుగా పోటీ చేసిన అభ్యర్థులకు భద్రత కరువైందని రాశారు.




శుక్రవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వరదలతో నీట మునిగిన గ్రామాలు

## ప్రతిజిల్లా కేంద్రంలో
# కంట్రోల్ రూమ్
### రాష్ట్ర హోంమంత్రి అనిత



**విజయవాడ.జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారీవర్షాలు,వరదలను దృష్టిలో ఉంచుకుని సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు రాష్ట్ర హోం, ప్రకృతి విపత్తుల నిర్వాహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు తెలిపారు. ఏ ఒక్కరికి ఇబ్బంది కలుగుకుండా ప్రభుత్వపరమైన చర్యలను ప్రారంభించామన్నారు. ప్రకృతి విపత్తుల నిర్వాహణ శాఖ అధికారులతో ఆమె వరదల పరిస్థితిపై సమీక్షను నిర్వహించారు. బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. నదులు పొంగి వరదలు వస్తున్నాయన్నారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి అనిత అధికారులను అప్రమత్తం చేసినట్లు ఆమె మీడియాకు వివరించారు. ప్రజలకు నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు, వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ఏలూరు, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఏపీలోని పలుప్రాంతాల్లో భారీవర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు >>2

# రాష్ట్రపతి పాలన విధించాలి



### రాష్ట్రంలో శాంతి భద్రతలు విచ్ఛిన్నం
### 24న ఢిల్లీలో ధర్నా
### వినుకొండలో రషీద్ కుటుంబాన్ని పరామర్శించిన జగన్

**అమరావతి, జూలై 19, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని అందుకు నిరసనగా ఈనెల 24న బుధవారం ఢిల్లీలో ధర్నా చేస్తామని వైఎస్సార్సీ పార్టీ అధ్యక్షుడు, మాజీ సిఎం జగన్ పేర్కొన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో హత్యకు గురైన వైఎస్సార్సీ పార్టీ కార్యకర్తల రషీద్ కుటుంబాన్ని బుధవారం ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులకు నిరసనగా బుధవారం ఢిల్లీలో పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ధర్నా చేస్తున్నట్టు జగన్ తెలిపారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలని డిమాండ్ చేస్తామని అన్నారు. ఢిలీల్లో ప్రధాని సహాఅందరికీ కలుస్తానని జగన్ తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులకు కేంద్రానికి వివరిస్తామని తెలిపారు. 45 రోజుల్లో దాదాపు 46 రాజకీయ హత్యలు, 300 కుపైగా హత్యాయత్నాలు, టిడిపి వేధిం పులు భరించలేక 35 మంది ఆత్మహత్యలు చేసు కున్నారని జగన్ పేర్కొన్నారు. అంతేకాకుండా 560 ప్రాంతాల్లో ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేశారని అన్నారు. ఇళ్లల్లో చొరబడుతున్నారని తెలిపారు. షాపులను కాల్చివేస్తున్నారని జగన్ పేర్కొన్నారు. వైఎస్సార్సీ సానుభూతిపరుల చినీ >>2

## మరో 3 రోజులు
# భారీ వర్షాలు

### రాజమహేంద్రవరం వద్ద పెరిగిన గోదావరి ఉధృతి
### పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
### కొన్ని జిల్లాలలో స్కూళ్లకు సెలవులు

**విజయవాడ,జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఒడిశా, ఉత్తరాంధ్ర మీదుగా కొనసాగుతున్న అల్పపీడనం వాయిగుండంగా బలపడింది. ఇది వాయవ్య దిశగా పయనించిపూరి సమీపంలో శనివారం తెల్లవారు జామున తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తరువాత ఇది క్రమంగా బలహీన పడుతుందంటున్నారు. దీని ప్రభావంతో ఈ రాత్రి నుంచి శనివారంతో మరో రెండు రోజులు వానలు పడే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం,పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు,ఏలూరు,నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి ,పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముంది. గుంటూరు. బాపట్ల, పల్నాడు, నెల్లూరు. కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి నగర్, వైఎస్సార్ కడప. అన్నమయ్య, చిత్తూరు. తిరు పతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూటిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అత్యవసర సహాయక చర్యలు కోసం 3 ఎస్డీఆర్ఎఫ్:,. 2ఎన్టీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో వరద ప్రవహిస్తున్న వాగులు,కాలవలు దాటే ప్రయత్నం చేయోద్దని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకో వాలని కోరారు. ఇకపీపీలోని పలుప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. రాజమహేంద్రవరం వద్ద గోదావరి ఉధృతిపెరిగింది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్‌వద్ద నీటిమట్టం 10.8అడుగులకు >>2




పెద్దవాగుగండితో ముంపునకు గురైన ప్రాంతాలలో మోటార్ సైకిల్‌పై పర్యటించిన కలెక్టర్ వెట్రిసెల్వి


భారీ వర్షాలకు కూలిపోయిన ఇల్లు

# వరదలపై హైఅలర్ట్

>> పు వర్షపాతం నమోదైందన్నారు. 13 సెంటీమీటర్లు నమోదైన ప్రాంతాలున్నాయన్నారు. ఫ్లడ్ మాన్యువల్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంలో మన అధికారులు శక్తివంతంగా, సమర్ధవతంగా పనిచేస్తారన్నదే తన నమ్మకం అన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను గతంలో ఉన్న ఇతర సహాయక వ్యవస్థలను వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు. మళ్ళీ వాటిని క్రియాత్మకం(యాక్టివేట్) చేయాలన్నారు. ఈకాన్ఫరెన్స్ లో అల్లూరిసీతా రామ రాజు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి. కోనసీమ, కాకినాడ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఆయా జిల్లాల అధికారులు పాల్గొన్నారు. ఇక రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో శుక్రవారం కుడా ఎడతెరపి లేకుండా కురుస్తున్నాయి, ఊహించని రీతిలో వర్షాలు పలుప్రాంతాలకు భారీ నష్టం కలిగించాయి. వాగులు, వంకలు, పొంగి ప్రవహిస్తున్నాయి. గోదావరికి వరద ఉధృతి అధికంగా ఉంది. గోదావరి వరద నీట పలు లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. ఉమ్మడి గోదావరి జిల్లాలపై వాన ప్రభావం తీవ్రంగానే ఉంది. ఏలూరు జిల్లాకు భారీ నష్టవాటిల్లింది. ఇదే సందర్భంలో కృష్ణానదికి వరద నీరు క్రమంగా పొంగుతుంది. నది ఉపనదులు వైరా, కట్టలేరు, పాలేరు, మునేరులకు వరద నీరు భారీగానే చేరుతుంది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఆదేశాలతో అధికారులు అప్రమత్తమవుతున్నారు. అన్ని జిల్లాల్లో వరద ప్రభావిత ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. విద్యుత్తు సరఫరా తదితరంశాల్లో, వరద బాధితులకు నిత్యావసర వస్తువులను అందించే దిశలో చర్యలు ముమ్మరం చేసారు. వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ సూచించారు. ఈ రోజు బంగాళా ఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు, మిగిలిన చోట్ల ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందన్నారు.

అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీనంబర్లు 1070, 112, 180042 50101లను సంప్రదించాలని సూచించారు.


శుక్రవారం పోలవరంప్రాజెక్టు వద్ద వరద ఉధృతి దృశ్యం

# రాష్ట్రపతి పాలన విధించాలి

>> చెట్లలను నరికేస్తున్నారని చెప్పారు. 490 ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారన్నారు. వెయ్యికి పైగా దౌర్జన్యాలు, దాడులు చేశారని జగన్ తెలిపారు. 45 రోజులు టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఇలా ఉందన్నారు. ఎంత దారుణంగా లా అండ్ ఆరనడర్ ఉందో చెప్పటానికి రషీద్ కేసే తీసుకోవచ్చన్నారు. ఇదే వినుకొండకు సంబంధించి పల్నాడు జిల్లా ఎస్పీగా ఇంతకు ముందు రవిశంకర్‌రెరడ్డి ఎస్పీగా ఉండేవారని ఆయన మంచి అధికారి అని అన్నారు. అలాంటి అధికారిని తప్పించారని అన్నారు. టిడిపికి అనుకూలంగా ఉన్న బిందుమాధవ్ అనే అధికారిని ఎస్పీగా నియమించారని తెలిపారు. ఆయన్ని ఎన్నికల కమిషనే సస్పెండ్ చేసిందన్నారు. ఆ తర్వాత మల్లికాగార్గ్‌ను నియమించిందని, చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ అధికారిని ఇక్కడి నుంచి పంపించారని అన్నారు. గర్గ్ వెళ్లి పోయిన తర్వాత కొత్త ఎస్పీని తెచ్చుకున్నారని అన్నారు. కొత్త ఎస్పీ వచ్చిన రెండు, మూడు రోజులకే హత్య జరిగిందన్నారు. తాజాగా సిట్టింగ్ ఎంపి మిధున్‌రెడ్డిపై రాళన దాడి చేశారని జగన్ పేర్కొన్నారు. పుంగనూరు అన్నది తన సొంత నియోజకవర్గం వాళ్ల నాన్న ఎమ్మెల్యే, మాజీ ఎంపి రెడ్డప్ప పుంగనూరు నివాసి అని అన్నారు. ఆయన ఇంట్లో కూర్చొని ఉంటే ఏకంగా ఇంటిని దిగ్బంధం చేసి, రెడ్డప్ప కారును కాల్చేశారన్నారు. పోలీసుల సమక్షంలో ఇదంతా జరుగుతుందటే ఇంతకన్నా దారుణమైన పరిస్థితులు ఎక్కడైనా ఉంటాయా? అని అన్నారు. దొంగ కేసులు పెడుతున్నారని, లా అండర్ ఆర్డర్ గురించి పోలీసులు పట్టించుకోవటం లేదన్నారు. రషీద్‌ను దారుణంగా చంపారని, ఈ ఘటనలపై సిఎం చంద్రబాబు క్షమాపణ చెప్పాలన్నారు. ఇక మీదట ఇలాంటి సంఘటనలు జరగవని భరోసా నివ్వాలన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించేలా తాము పోరాటాలు చేస్తామని జగన్ పేర్కొన్నారు.

# మరో 3 రోజులు భారీ వర్షాలు

>> చేరుకుంది. దీంతో సముద్రంలోకి 3.50 లక్షల క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేస్తున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం, రాజా నగరం, అనపర్తి, మండపేట, కొత్తపేట, పి.గన్న వరం, అమలాపురం నియోజకవర్గాల్లో వర్షం కురుస్తోంది. దీంతో అక్కడి 7 వేల ఎకరాల్లోని పొలాలు నీటమునిగాయి. కోనసీమ జిల్లా బూరు గులంక వద్ద గోదావరిలో తాత్కాలిక రహదారి కొట్టుకుపోయింది. దేవీపట్నం మండలం గండి పోశమ్మ ఆలయాన్ని వరద ముంచెత్తింది. దీంతో ఆలయాన్ని మూసివేశారు. విలీన మండలాల్లోనూ వాగులు పొంగుతున్నాయి. వరరామచంద్రాపురం మండలంలో అన్నవరం వాగు పొంగుతోంది. దీంతో చింతూరు-వరరామచంద్రాపురం మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చింతూరు వద్ద శబరి వరద అంతకంతకు పెరుగుతోంది. కోనసీమలోని రాజోలు, ముమ్మిడివరం నియోజకవర్గాల్లోనూ వర్షాలు కురుస్తున్నాయి. అల్లూరి జిల్లాలో భారీ వర్షాలకు కొండ వాగులు పొంగుతున్నాయి. పాడేరు మండలం రాయగడ్డ, పరదానిపుట్టు వద్ద మత్స్యగెడ్డ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. జి.మాడుగుల మండలం కుంబిడిసింగి బ్రిడ్జిపై వరద ప్రవాహంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పెదబయలు మండలం గిన్నెలకోట, జామిగూడలో గెడ్డలు పొంగాయి. ముంచంగిపుట్టు మండలం బిరిగూడ గెడ్డ పొంగి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అరకు నియోజకవర్గం వ్యాప్తంగా భారీవర్షాలు కురుస్తున్నాయి. డుంబ్రిగూడ మండలం బొందగూడ వద్ద కాజ్‌వేపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. అల్లూరి జిల్లాలో అన్ని విద్యాసంస్థలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు. ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. జ్ఞానాపురం పాత వంతెన వద్ద నీరు నిలిచింది. విశాఖ ఆర్‌అండ్‌బీ నుంచి బిర్లా వరకు సర్వీసు రోడ్డుపై వరద నీరు నిలిచింది. అన్ని విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో ఏకధాటిగా వర్షం కురుస్తోంది. తాండవ, వరాహ నదుల్లోకి వరద వచ్చి చేరుతోంది. జిల్లాలో విద్యాసంస్థలకు నేడు కలెక్టర్ సెలవు ప్రకటివంచారు. రైవాడ, కొనాం జలాశయాల్లోకి భారీగా వరద చేరుతోంది. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజయ ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. కల్యాణపులోవ రిజర్వాయర్ లోకి భారీగా వరద వచ్చి చేరుతోంది. గేట్లు ఎత్తి నీటిని సర్పా నదిలోకి విడుదల చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఏలూరు జిల్లాలోని మన్యం గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. దీంతో ఏజెన్సీ ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అలివేరు, జల్లేరు, బైనేరు వాగు, అశ్వారావుపేట, పడమటి వాగులు పొంగుతున్నాయి. సుమారు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నీటిమట్టం భారీగా పెరిగింది.

## 22 నుంచి అసెంబ్లీ

>> బందోబస్తు నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలనుంచి పోలీసు అధికారులు, సిబ్బందిని, నియమించడం జరుగుతుందని కావున వారికి సకాలంలో తాగునీరు, ఆహారం వంటి కనీస సౌకర్యాలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను కె.మోషెన్‌రాజు ఆదేశించారు.

రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఈనెల 22నుంచి అసెంబ్లీ సమావేశాలు సుమారు 5రోజులపాటు జరిగే అవకాశం ఉందని కావున సమావేశాలు ప్రశాంతంగా సజావుగా జరిగేందుకు వీలుగా విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. అసెంబ్లీ గ్యాలరీల్లో ప్రవేశించే వారిని పూర్తిగా తనిఖీ చేశాకే అనుమతించాలని స్పష్టంచేశారు. గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే అనుమతించాలని తెలిపారు. సమావేశంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, శాంతి భద్రతల ఐజి శ్రీకాంత్, గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్, ఎస్పీఎఫ్ ఎస్పీ ఎం.శంకర్‌రావు, గుంటూరు అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, విజయవాడ డిసిపి చక్రవర్తి, సచివాలయ చీఫ్ సెక్యూరిటీ అధికారి కె.కృష్ణమూర్తి, భద్రయ్య తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 621274
2nd Prize Rs.7000/- 77512
3rd Prize Rs.3500/-
21819 30812 34688 55872 57130
62914 77116 82595 88051 98704
4th Prize Rs.200/-
0557 2562 2794 3808 4306
5079 6113 6654 6835 9845
5th Prize Rs.100/-
0519 0733 2094 2511 3496
6544 6882 7240 7949 9794
6th Prize Rs.50/-
0025 1512 2773 4292 6379 8743
0081 1534 2910 4321 6839 8858
0143 1545 3107 4351 6905 8903
0174 1580 3142 4455 7179 8921
0251 1584 3274 4659 7238 9017
0382 1763 3343 4957 7313 9037
0470 1859 3463 4975 7514 9389
0832 1879 3544 5053 7586 9417
0862 1952 3606 5077 7820 9558
0905 1955 3676 5199 7877 9611
0993 2012 3695 5271 7885 9681
1035 2134 3723 5291 7985 9708
1043 2145 3821 5391 8136 9721
1201 2243 3928 5795 8289 9732
1247 2524 4019 6008 8348 9738
1305 2569 4049 6185 8614
1418 2685 4261 6297 8671

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 316092
2nd Prize Rs.7000/- 18082
3rd Prize Rs.3500/-
00109 02725 21906 39168 39702
44711 50754 59742 77291 88064
4th Prize Rs.200/-
1609 4006 4858 5632 6043
6121 6683 8184 9586 9903
5th Prize Rs.100/-
0019 1001 2017 3036 3325
6107 6235 6877 8542 9184
6th Prize Rs.50/-
0093 1554 3702 5856 7532 8962
0250 1736 3766 6022 7603 9104
0288 1847 3791 6109 7651 9300
0395 2634 3922 6152 7756 9304
0546 2729 4007 6297 7813 9322
0555 2821 4166 6350 7905 9369
0560 2956 4174 6404 7991 9407
0643 3018 4501 6598 8024 9413
0760 3042 4742 6600 8072 9426
1146 3065 4912 6870 8259 9486
1245 3119 4957 6930 8385 9500
1260 3142 5041 7010 8400 9741
1342 3279 5145 7020 8459 9754
1395 3441 5262 7325 8560 9772
1436 3517 5387 7346 8637 9973
1535 3554 5612 7422 8718
1541 3598 5770 7490 8907

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 612245
2nd Prize Rs.7000/- 90806
3rd Prize Rs.3500/-
08211 15370 28699 51642 54757
59708 62761 68893 82002 96059
4th Prize Rs.200/-
0034 0441 3499 3869 4289
4948 6343 8397 8636 8976
5th Prize Rs.100/-
0050 0080 2536 3521 7097
7844 8163 8835 9134 9489
6th Prize Rs.50/-
0003 1650 3331 5665 6801 8573
0044 1772 3404 5745 6898 8606
0148 1988 3498 5908 6989 8858
0176 2034 3526 6154 7309 8865
0202 2045 3549 6239 7564 9010
0212 2170 3689 6325 7594 9063
0267 2210 3925 6333 7626 9254
0459 2431 4027 6360 7831 9352
0629 2511 4308 6465 7853 9453
0723 2549 4343 6497 7891 9476
0841 2731 4566 6545 7906 9484
0920 2888 4602 6582 7942 9514
1033 2979 5020 6591 7965 9560
1192 3060 5038 6695 8174 9584
1252 3104 5066 6696 8487 9985
1472 3137 5154 6700 8526
1581 3277 5404 6718 8532

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 376716
2nd Prize Rs.7000/- 17571
3rd Prize Rs.3500/-
02010 19977 22941 27533 34129
41360 45514 57150 57890 67310
4th Prize Rs.200/-
0284 1871 3523 4204 5788
6102 6559 9215 9528 9851
5th Prize Rs.100/-
1218 1538 1653 2082 2548
3209 3587 5875 6890 9049
6th Prize Rs.50/-
0001 1906 3689 4897 6638 8350
0004 2217 3693 4928 6675 8544
0216 2336 3820 4931 6688 8577
0288 2375 3846 5344 6743 8645
0320 2473 3952 5423 7065 9053
0435 2571 4015 5505 7152 9152
0730 2696 4187 5623 7393 9165
0951 2773 4399 5727 7400 9426
0952 2894 4636 5822 7428 9477
1016 2916 4650 5841 7552 9530
1168 2917 4687 6034 7741 9583
1216 2944 4688 6097 7812 9609
1260 3311 4768 6107 7836 9686
1530 3455 4774 6128 7904 9717
1687 3517 4798 6175 8122 9926
1715 3542 4890 6217 8135
1752 3557 4892 6491 8165

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 284180
2nd Prize Rs.7000/- 20094
3rd Prize Rs.3500/-
22937 34891 43485 54047 65003
70333 78127 82070 95271 97646
4th Prize Rs.200/-
0240 0550 1018 1210 1378
1507 1877 1920 4649 6247
5th Prize Rs.100/-
1327 1756 2935 4224 6612
6618 7954 8160 8302 8328
6th Prize Rs.50/-
0276 1670 3049 4747 6840 8434
0397 1875 3271 4753 7043 8548
0506 1888 3358 5110 7156 8644
0542 2038 3636 5203 7193 8659
0620 2096 3767 5484 7341 8818
0789 2123 3807 5491 7365 8839
0861 2234 3855 5692 7622 8988
0978 2282 4069 5778 7639 9361
1033 2398 4083 5933 7650 9453
1080 2466 4100 5945 7672 9704
1105 2541 4147 6073 7688 9739
1157 2561 4382 6158 7759 9797
1221 2618 4420 6437 7928 9877
1226 2699 4483 6487 7983 9972
1432 2768 4546 6623 8023 9983
1531 2838 4571 6626 8267
1583 2898 4589 6740 8377

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 149861
2nd Prize Rs.7000/- 99637
3rd Prize Rs.3500/-
05749 08714 14398 30385 36403
52277 70553 72499 77087 96532
4th Prize Rs.200/-
1471 1601 2012 3713 4073
4642 5741 7470 7596 9099
5th Prize Rs.100/-
0620 1334 1461 1892 3084
4417 5022 7144 9950 9975
6th Prize Rs.50/-
0062 1478 3537 5011 6870 8609
0114 1588 3671 5047 6943 8660
0466 2157 3673 5159 6972 8814
0471 2238 3678 5308 7040 9021
0527 2263 3815 5311 7197 9127
0617 2290 3822 5383 7336 9184
0738 2468 3842 5568 7485 9207
0873 2646 3929 5576 7534 9371
0980 2810 3963 5608 7561 9403
1000 2876 4178 5667 7763 9423
1119 2886 4270 5706 8030 9491
1131 2978 4322 5805 8032 9550
1205 3111 4343 5902 8095 9572
1220 3132 4580 6148 8135 9854
1304 3185 4704 6273 8151 9982
1384 3220 4728 6486 8203
1470 3255 4954 6826 8548

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 837700
2nd Prize Rs.7000/- 78774
3rd Prize Rs.3500/-
14134 26207 26669 33081 39276
48865 54837 64729 69402 95317
4th Prize Rs.200/-
0133 2194 3648 4084 4332
4752 6509 6656 8524 9852
5th Prize Rs.100/-
0592 0739 0918 3152 3662
4139 4324 4671 4710 8512
6th Prize Rs.50/-
0371 1721 3000 4819 6824 8611
0463 1817 3035 4940 7243 8630
0597 1838 3088 4964 7271 8752
0776 1955 3319 5044 7483 8757
0884 2034 3322 5075 7606 8826
1235 2082 3403 5084 7645 9009
1318 2124 3443 5159 7650 9223
1385 2141 3657 5343 7827 9393
1424 2154 3940 5358 8136 9458
1461 2203 4005 5386 8174 9548
1541 2214 4111 5428 8244 9650
1587 2226 4240 5503 8283 9724
1594 2250 4326 5712 8338 9844
1644 2323 4452 5741 8375 9868
1665 2576 4552 5823 8399 9917
1666 2616 4739 6055 8429
1684 2697 4758 6488 8553

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 837342
2nd Prize Rs.7000/- 63471
3rd Prize Rs.3500/-
29943 37421 40463 51387 56427
67761 72992 86105 86925 88670
4th Prize Rs.200/-
1479 3694 4095 4475 4658
5414 5464 5474 6832 8571
5th Prize Rs.100/-
1279 2016 3017 3416 4227
4570 4636 6034 6198 7185
6th Prize Rs.50/-
0011 1355 2775 4300 6419 8325
0077 1365 2859 4367 6434 8582
0193 1401 2871 4374 6458 8707
0243 1428 2873 4426 6526 8851
0349 1660 2899 4523 6528 9024
0406 1697 3003 4814 6551 9050
0487 1769 3354 5050 6779 9146
0515 2009 3367 5175 6844 9247
0634 2167 3385 5289 7160 9261
0869 2209 3413 5441 7284 9271
1116 2312 3445 5500 7344 9419
1224 2332 3621 5641 7684 9521
1270 2359 3687 5719 8018 9679
1280 2410 3696 5860 8077 9953
1297 2542 3728 5984 8291 9998
1336 2559 4274 6273 8303
1341 2743 4279 6334 8321

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 321925
2nd Prize Rs.7000/- 54623
3rd Prize Rs.3500/-
19649 21445 32404 43379 54243
65260 65946 76230 87822 98600
4th Prize Rs.200/-
1373 1585 1887 3046 4029
4126 7980 8100 8159 9107
5th Prize Rs.100/-
1486 2252 3627 4410 6009
6400 6568 7909 8591 9402
6th Prize Rs.50/-
0074 1639 3184 4691 6484 8358
0436 1701 3206 4715 6580 8375
0524 1714 3282 4869 6608 8392
0607 1738 3301 4909 6707 8425
0633 1805 3423 5132 6860 8732
0723 1944 3670 5199 6980 8888
0932 2051 3870 5244 7329 8910
0936 2060 3873 5370 7363 9111
0938 2536 3924 5386 7447 9156
1098 2689 3997 5402 7507 9322
1120 2715 4019 5530 7525 9650
1156 2751 4185 5932 7575 9752
1163 2843 4215 5965 7609 9820
1188 2961 4228 6005 7769 9943
1363 2999 4437 6159 7831 9952
1577 3016 4496 6165 7949
1632 3143 4647 6370 8112

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 153916
2nd Prize Rs.7000/- 31536
3rd Prize Rs.3500/-
18235 29301 31900 42595 53587
64287 64708 75609 86532 97549
4th Prize Rs.200/-
0154 0995 5348 6920 7045
7144 7153 7623 8471 9866
5th Prize Rs.100/-
0447 1566 1732 1907 3142
3413 4019 5097 5825 7313
6th Prize Rs.50/-
0080 1516 4108 5226 7231 8852
0181 1678 4210 5374 7414 8856
0278 1930 4237 5432 7576 9122
0349 1991 4250 5564 7593 9162
0355 2156 4408 5599 7674 9272
0740 2199 4571 5621 7959 9411
0767 2347 4673 5712 7966 9441
0785 2474 4764 5762 8122 9443
0798 2543 4825 6169 8236 9454
0980 2588 4840 6271 8281 9509
0992 2980 4918 6470 8303 9552
1001 3049 4921 6475 8385 9592
1063 3250 4957 6789 8477 9694
1118 3478 4973 6953 8594 9876
1340 3527 5089 7022 8607 9917
1392 3597 5111 7025 8831
1487 4066 5114 7107 8845

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:19/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 488911
2nd Prize Rs.1000000/- 559385
3rd Prize Rs.7000/- 60983
4th Prize Rs.3500/-
23813 33358 39243 44701 45009
56041 56080 56798 72763 96751
5th Prize Rs.200/-
0092 1006 2586 4435 6569
6741 7127 8729 9342 9511
6th Prize Rs.100/-
0513 3603 4021 4073 4922
4971 9075 9411 9548 9751
7th Prize Rs.50/-
008 184 219 379 412
546 656 719 856 975
8st Prize Rs.100000/- 488911
9st Prize Rs. 50000/- 88911
10st Prize Rs. 30000/- 8911
11st Prize Rs. 1000/- 911
12st Prize Rs. 100/- 11
13st Prize Rs. 10/- 1

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 762306
2nd Prize Rs.1000000/- 819651
3rd Prize Rs.7000/- 05221
4th Prize Rs.3500/-
11872 37437 53166 55263 62259
75312 76242 79202 85403 97929
5th Prize Rs.200/-
0557 0736 1043 3381 6635
7128 7254 7686 8597 8990
6th Prize Rs.100/-
1229 1638 3694 3906 4949
5998 7441 8889 8905 9307
7th Prize Rs.50/-
060 145 239 369 450
598 626 753 874 970
8st Prize Rs.100000/- 762306
9st Prize Rs. 50000/- 62306
10st Prize Rs. 30000/- 2306
11st Prize Rs. 1000/- 306
12st Prize Rs. 100/- 06
13st Prize Rs. 10/- 6

# ప్రతిజిల్లా కేంద్రంలో కంట్రోల్‌రూమ్

>> పొంగిపొర్లుతున్నాయి. రాజమహేంద్రవరం వద్ద గోదావరి ఉధృతి పెరిగింది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద నీటిమట్టం 10అడుగులు దాటిందన్నారు. దీంతో సముద్రంలోకి 3.50 లక్షల క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం, రాజానగరం, అనపర్తి, మండపేట, కొత్తపేట, పి.గన్నవరం, అమలాపురం నియోజకవర్గాల్లో వర్షం కురుస్తోంది. దీంతో అక్కడి 7 వేల ఎకరాల్లోని పొలాలు నీటమునిగాయి. కోనసీమ జిల్లా బూరుగులంక వద్ద గోదావరిలో తాత్కాలిక రహదారి కొట్టుకుపోయింది. దేవీపట్నం మండలం గండిపోశమ్మ ఆలయాన్ని వరద ముంచెత్తింది. దీంతో ఆలయాన్ని మూసివేశారు. విలీన మండలాల్లోనూ వాగులు పొంగుతున్నాయి. వరరామచంద్రాపురం మండలంలో అన్నవరం వాగు పొంగుతోంది. దీంతో చింతూరు-వరరామచంద్రాపురం మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చింతూరు వద్ద శబరి వరద అంతకంతకు పెరుగుతోంది. కోనసీమలోని రాజోలు, ముమ్మిడివరం నియోజకవర్గాల్లోనూ వర్షాలు కురుస్తున్నాయి. అల్లూరి జిల్లాలో భారీ వర్షాలకు కొండ వాగులు పొంగుతున్నాయి. పాడేరు మండలం రాయగడ్డ, పరదానిపుట్టు వద్ద మత్స్యగెడ్డ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. జి.మాడుగుల మండలం కుంబిడిసింగి బ్రిడ్జిపై వరద ప్రవాహంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పెదబయలు మండలం గిన్నెలకోట, జామిగూడలో గెడ్డలు పొంగాయి. ముంచంగిపుట్టు మండలం బిరిగూడ గెడ్డ పొంగి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అరకు నియోజకవర్గం వ్యాప్తంగా భారీవర్షాలు కురుస్తున్నాయి. డుంబ్రిగూడ మండలం బొందగూడ వద్ద కాజ్‌వేపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. అల్లూరి జిల్లాలో అన్ని విద్యాసంస్థలకు రెండు రోజులు కలెక్టర్ సెలవు ప్రకటించారు. ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. జ్ఞానాపురం పాత వంతెన వద్ద నీరు నిలిచింది. విశాఖ ఆర్‌అండ్‌బీ నుంచి బిర్లా వరకు సర్వీసు రోడ్డుపై వరద నీరు నిలిచింది. అన్ని విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో ఏకధాటిగా వర్షం కురుస్తోంది. తాండవ, వరాహ నదుల్లోకి వరద వచ్చి చేరుతోంది. జిల్లాలో విద్యాసంస్థలకు నేడు కలెక్టర్ సెలవు ప్రకటివంచారు. రైవాడ, కొనాం జలాశయాల్లోకి భారీగా వరద చేరుతోంది. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజయ ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. కల్యాణపులోవ రిజర్వాయర్‌లోకి భారీగా వరద వచ్చి చేరుతోంది. గేట్లు ఎత్తి నీటిని సర్పా నదిలోకి విడుదల చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఏలూరు జిల్లాలోని మన్యం గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. దీంతో ఏజెన్సీ ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అలివేరు, జల్లేరు, బైనేరు వాగు, అశ్వారావుపేట, పడమటి వాగులు పొంగుతున్నాయి. సుమారు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నీటిమట్టం భారీగా పెరిగింది. జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులును ఎప్పటకప్పుడు పరిస్దితులపై ఆరా తీస్తున్నామన్నారు.

# పలు దేశాలలో స్తంభించిన ఆన్‌లైన్

>> సంస్థలు కూడా ఇదేవిధంగా ఉన్నాయి. బెంగళూరు ఎయిర్‌పోర్టులో అయితే 90శాతం సర్వీసులన్నీ నిలిచిపోయినట్లు తెలుస్తోంది. అన్ని విమానయానసంస్థల సర్వీసుల్లోను జాప్యం జరిగింది. అలాగే ఢిల్లీ ఎయిర్‌పోర్టు కూడా ప్రయాణీకులకు హెచ్చరికలు జారీచేసింది. ప్రపంచ వ్యాప్తంగా తలెత్తిన ఐటి సమస్య కారణంగా ఢిల్లీ ఎయిర్‌పోర్టులో కొన్ని సర్వీసులు రద్దు చేసినట్లు వెల్లడించింది. హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటుచేసి ప్రయాణీకులకు సమాచారం చేరవేసారు. పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు వెంటనే స్పందించారు. ఎయిర్‌పోర్టుల అథారిటీ మాన్యువల్ పద్దతుల్లో కొనసాగిస్తునాయని, సేవల అంతరాయాన్ని గణనీయంగా తగ్గిస్తునట్లు తెలిపారు. మైక్రోసాఫ్ట్ బ్లూ ఎర్రర్ కారణంగా అధ్వాన్నంగా ప్రభావితమైన దేశం ఆస్ట్రేలియా అన్ని ఎయిర్‌పోర్టుల్లోను సర్వీసులకు విఘాతం కలిగింది. ఇక లండన్ స్టాక్ ఎక్చేంజి సేవలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అధికారులు కూడా అనేక మేజర్ యుఎస్ ఎయిర్‌లైన్స్ అంటే డెల్టా, యునైటెడ్, అమెరిక్‌ఎయిర్‌లైన్స్ అన్ని నిలిచిపోయాయి. 911 అత్యవసర సర్వీసులు అనేక రాష్ట్రాల్లో దెబ్బతిన్నట్లు అమెరికా వెల్లడించింది. యూరోప్ దేశాలను కూడా మైక్రోసాఫ్ట్ సమస్య తాకిడి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్లకొద్దీ వినియోగదారులు బ్లూస్క్రీన్ ఆఫ్ డెత్ సమస్యను దుర్కొన్నారు. కంప్యూటర్లకు షట్‌డౌన్ లేదా రీస్టార్ట్‌చేసినా సమస్యలు అదేవిధంగా కొనసాగడంతో సేవలకు ఫుల్‌స్టాప్ పడింది. మైక్రోసాఫ్ట్ 365, మైక్రోసాఫ్ట్ అజూర్ వ్యవస్థలకు ఈ తీవ్రత మరింత ఎక్కువ ఉంది. బ్యాంకింగ్ రంగంలో భారతీయ స్టేట్‌బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులకు విఘాతం కలిగింది. ఇన్‌స్టాగ్రామ్, అమెజాన్, జిమెయిల్ సంస్థలకు కూడా ఈ సమస్య తాకిడి ఎక్కువగా ఉందని అమెరికా ట్రాకింగ్ వెబ్‌సైట్ డౌన్ డిటెక్టర్ వెల్లడించింది.

**సాంకేతిక లోపం గుర్తించాం. అప్‌డేట్స్ విడుదలయ్యాయి:ఐటి మంత్రి అశ్వినీ వైష్ణవ్**

మైక్రోసాఫ్ట్ విండోస్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంపై కేంద్ర ఐటిశాఖమంత్రి అశ్వినివైష్ణవ్ స్పందించారు. కేంద్ర ప్రభుత్వం మైక్రోసాఫ్ట్‌తో నిరంతరం టచ్‌లో ఉందని, సాంకేతిక సమస్యకు మూలాలను గుర్తించినట్లు ఆయన ఎక్స్‌లో వెల్లడించారు. వీటిని పరిష్కరించేందుకు అప్‌డేట్‌లు విడుదలయ్యాయని ప్రకటించారు. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ నెట్‌వర్క్ ఎఉలాంటి ప్రభావానికి గురికాలేదని మంత్రి వెల్లడించారు. ఈ సమస్యకు సంబంధించి కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సెర్ట్) సాంకేతిక సలహాలను జారీచేస్తోందని తెలిపారు. విండోస్ హోస్ట్‌కు సంబందించిన క్రౌడ్ స్ట్రైక్ ఏజెంట్ ఫాల్కన్ సెన్సర్ రీసెంట్ అప్‌డేట్ మూలంగానే ఈ సమస్య తలెత్తిందని సెర్ట్ తన అడ్వయి జరీలో పేర్కొంది. క్రౌడ్ స్ట్రైక్ టీమ్‌మార్పులను రివర్ట్‌చేసిందని సెర్ట్ వివరించింది. మైక్రోసాఫ్ట్ విండోస్ బ్లూస్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్ తలెత్తడంతో స్క్రీన్ ఒక్కసారిగా ఆఫ్ అయి డెత్ ఎర్రర్ దర్శనమిస్తోంది. భారత్, అమెరికా, యూరోప్, ఆస్ట్రేలియా ఖండంలోని దేశాల్లో ఈ ఎఫెక్ట్ ఎక్కువ ఉండటంతో అత్యవసర సర్వీసులకు తీవ్ర విఘాతం కలిగింది.

## వారం - వర్జ్యం

తేది : 20-07-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి సా.6.00
పూర్వాషాఢ రా.1.48
వర్జ్యం మ.12.04-1.35
దు.ఉ.5.51-7.31
శుభసమయం : ఉ.7.45-8.20,
సా.5.30-6.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం** : మిత్రులతో ఏర్పడిన విభేదాలు తీరి ఊరట చెందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**వృషభం** : మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. పాత బాకీలు వసూలవుతాయి.

**మిథునం**: సంతానం నూతన ఉద్యోగ ప్రాప్తి పొందుతారు. సంఘంలో గౌరవం లభిస్తుంది.

**కర్కాటకం** : మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. వస్తు లాభం.

**సింహం**: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య** : దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**తుల** : బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది. శుభకార్యాలలో పాల్గొంటారు.

**వృశ్చికం**: చేపట్టిన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**ధనుస్సు**: ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**మకరం**: కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు. ఉద్యోగాలలో అనుకూలత.

**కుంభం**: ప్రయాణాలలో తొందరపాటు వద్దు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**మీనం** :శుభకార్యాలలో పాల్గొంటారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. ఆప్తులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# భార్యాభర్తల మధ్య వివాదాలు పిల్లల సంరక్షణకు అవరోధం కాకూడదు: హైకోర్టు

## - తల్లిదండ్రుల ప్రేమపొందటం పిల్లల కనీస మానవహక్కు

**విజయవాడ,జూలై 19,ప్రభాతవార్తప్రతినిధి:** భార్యాభర్తల మధ్య వివాదాలు పిల్లల సంరక్షణకు అవరోధంగా మారడానికి వీల్లేదని హైకోర్టు తేల్చిచెప్పిందితల్లిదండ్రుల ప్రేమానురాగాలు, ఆప్యాయత, రక్షణ పొందడం మైనర్ల కనీస మానవ హక్కు అని స్పష్టంచేసింది.. మామ వద్ద ఉంటున్న ఏడేళ్ల తన కుమారుడిని కలుసుకునేందుకు తండ్రికి వెసులుబాటు ఇచ్చింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రవినాథ్ తిల్హరీ, జస్టిస్ విజయ్‌తో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. ఏడేళ్ల కుమారుడికి తనను సహజ సంరక్షకుడిగా ప్రకటించాలని కోరుతూ కడపకు చెందిన ఓ వ్యక్తి అనంతపురం జిల్లా కోర్టులో 2020లో పిటిషన్ వేశారు. దాన్ని కొట్టేయడంతో 2023లో హైకోర్టును ఆశ్రయించారు. భార్య వద్ద ఉన్న తన కుమారుడిని కొద్దిసేపు కలుసుకునేందుకు అవకాశం ఇవ్వాలని అనుబంధ పిటిషన్ వేశారు. తన భార్య మరో వ్యక్తిని వివాహం చేసుకొని సౌదీలో ఉంటోందని, తమ కుమారుడిని ఆమె తండ్రి వద్ద వదిలిపెట్టి వెళ్లారని తెలిపారు. తమ కుమారుడు ఆమె వద్దే ఉండేలా 'ఖుల్లా' ప్రకటన చేశారన్నారు. ఈ నేపథ్యంలో మామ వద్ద ఉంటున్న కుమారుడిని కలుసుకునేందుకు తనకు హక్కు కల్పించాలని కోరారు. ఆమె తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ పిటిషనర్ మరో మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నారని, ఈ నేపథ్యంలో భర్తను వదిలేశారని చెప్పారు. ఇరువైపుల వాదనలు విన్న ధార్మసనం: భార్యభర్తల మధ్య అహంతో ప్రారంభమయ్యే వివాదాలు తీవ్రమైన గొడవలుగా మారుతాయని సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని గుర్తుచేసింది. తల్లిదండ్రుల ప్రేమ, అనురాగం, ఆప్యాయత, సహవాసం, రక్షణ పొందడం పిల్లల కనీస మానవ హక్కు అని స్పష్టం చేసింది. కదిరి పట్టణంలో తాత ఇంటివద్ద ఉన్న కుమారిడిని వారంలో ఓసారి కలిసి రెండు గంటలు గడిపేందుకు పిటిషనర్‌కు వెసులుబాటు ఇచ్చింది. రోజూ కొద్ది నిమిషాలు కుమారుడికి ఫోన్ చేసి మాట్లాడుకునే అవకాశం ఇచ్చింది.

# వినతులతో పోటెత్తిన టిడిపి జాతీయ కార్యాలయం



శుక్రవారం టిడిపి కార్యాలయంలో ప్రజల అర్జీలు స్వీకరిస్తున్న రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసయాదవ్

## - భూసమస్యలు, నిరుద్యోగ సమస్యలు, అక్రమ కేసులుపై వినతులు
## - ఫీజురియింబర్స్‌మెంట్ సమస్యలు, పింఛన్ సమస్యలపై వినతుల స్వీకరణ
## - అర్జీలను స్వీకరించిన అనంతరం పరిష్కరిస్తామని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు 'పల్లా' వెల్లడి

**అమరావతి, జూలై 19, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాసమస్యల పరిష్కారంలో భాగంగా టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ వినతుల స్వీకరణ కార్యక్రమానికి అర్జీదారులు పోటెత్తారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నేరుగా వారి నుంచి వినతులు స్వీకరించారు. వెంటనే పరిషనకరించదగిన వినతులపై సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి అర్జీదారుల సమస్యను తెలియజేసి ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారురు. ముఖ్యంగా భూ కబ్జాలు, అక్రమ కేసులు, నిరుద్యోగ సమస్యలు, ఫీజు రీయింబర్స్ మెంట్ సమస్యలు, పింఛన్ సమస్యలు, ఇళ్ల సమస్యలు, వైఎస్సార్సీ హయాంలో అక్రమంగా ఆపేసిన బిల్లులు, తొలగించిన ఉద్యోగాలు, ఇంకా వైఎస్సార్సీ తొత్తులుగా పనిచేస్తున్న అధికారుల సమస్యలపై అర్జీలు పోటెత్తాయి. పలువురు వైద్య సహాయార్థం సిఎం రిలీఫ్ ఫండ్‌ను అభ్యర్థించగా, పార్టీ కసం పనిచేసి నాయకులు నామినేటెడ్ పదవులు ఆశిస్తూ పల్లాకు వినతులు అందించారు. అర్జీదారుల్లో రాయలసీమ నుంచి వందల మంది వచ్చి వారి సమస్యలపై వినతులు అందించారు. నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవరానగనికి చెందిన కాటసాని వెంకట రమణారెడ్డి తన భూ సమస్యలను 'పల్లా' వద్దకు తీసుకొచ్చారు. తాము ముగ్గురు అన్నదమ్ములమని, తన సోదరుల భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించి తన భూమిని ఆన్‌లైన్ చేయకుండా అధికారులు ఇబ్బంది పెడుతున్నారని సమస్యలను పరిష్కరించాలని కోరారు. వెంటనే పల్లా ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి బిసి జనార్దన్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిషనకరించాలని కోరారు. పుట్టపర్తి నియోజకవర్గం దొనకొట మండలం, సుబ్బరాయుపల్లె నుంచి వచ్చిన వెంకట లక్ష్మి తనకు ఎవరూ లేరని, ఉండటానికి ఇల్లు కూడా లేదని, కూలీ చేసుకుంటూ బతుకుతున్న తనకుసాయం చేయాలని అర్థించారు. కడప జిల్లా పోరుమామిళ్ల మండలం నుంచి వచ్చిన షేక్ లియాజ్ తమ భూసమస్యను వివరించారు. వైసిపి వైస్ ఎంపిపి ప్రోద్భలంతో అప్పటి ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తమపై అక్రమ కేసులు పెట్టి వేధించారని, వాటిని పరిష్కరించాలని కోరారు. తంబళ్లపల్లె నుంచి 100 మంది టిడిపి నాయకులు, కార్యకర్తలు తమ సమస్యను విన్నవించారు.

తమ నియోజకవర్గంలో ఇన్‌చార్జిని నియమించాలని కోరారు. విదేశాల్లో డాక్టర్ కోర్సులు చదువుతూ, కరోనా సమయంలో ఇండియాకు వచ్చిన తాము ఇంటర్న్‌షిప్ సమస్యను ఎదుర్కొంటున్నామని తమ సమస్యను పరిష్కరించాలని పలువురు వైద్యులు కోరారు.

# తిరుమల సమాచారం

# రేపటి నుండి పెద్దజీయర్‌స్వామి చాతుర్మాస్య దీక్ష సంకల్పం

**తిరుమల, జులై 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలో దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి కైంకర్యాలు, సేవలు పర్యవేక్షించే పెద్దజీయర్‌స్వామి చాతుర్మాస దీక్ష సంకల్పం చేపట్టనున్నారు. తొలి ఏకాదశి తరువాత స్వామీజీలు, పీఠాధిపతులు, జీయర్లు చాతుర్మాసదీక్ష చేపట్టడం పరిపాటి. ఇందులో భాగంగా తిరుమలలోని టిటిడి పెద్దజీయర్‌స్వామి చాతుర్మాసదీక్ష ఆదివారం చేపడతారు. హైందవ సనాతన వైదిక ధర్మంలో ఈ చాతుర్మాసదీక్షలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. శ్రావణ, భాద్రపద, ఆశ్వయుజ ,కార్తీక పవిత్ర మాసాలలో ఆచార్య పురుషులు స్నాన,జప,హోమ, వ్రత దానాదులను నిర్వహించడం ఆనవాయితీ. రామానుజాచార్యులవారి వంశపారంపర్యంలో భాగంగా వ్యాసపూర్ణిమ మరుసటిరోజు నుండి చాతుర్మాసదీక్ష సంకల్పం చేయడం పరిపాటి. తిరుమల క్షేత్రసాంప్రదాయాన్ని పాటిస్తూ ముందుగా పెద్దజీయంగారు తిరుమల బేడి ఆంజనేయస్వామి ఆలయం పక్కన ఉన్న పెద్ద జీయంగారి మఠం నుండి చిన్న జీయంగారు శిష్యబృందంతో ముందుగా వరాహస్వామి ఆలయాన్ని, స్వామి పుష్కరిణిని సందర్శించి అనంతరం శ్రీవారి ఆలయానికి విచ్చేస్తారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి అధికారులు మర్యాదపూర్వకంగా జీయరు స్వామిని ఆహ్వానిస్తారు.



# మెట్ల మార్గంలో అభివృద్ధి జరగాలి

## - దివ్యదర్శనం టోకెన్లు జారీచేయండి: హోంమంత్రి అనిత



**తిరుమల, జులై 19ప్రభాతవార్తప్రతినిధి:** ఆపద మొక్కులవాడు అనాధరక్షకుడు కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి కాలినడకన వస్తున్న భక్తుల సౌకర్యార్థం అలిపిరి మెట్లమార్గాన్ని అభివృద్ధిచేయాలని రాష్ట్రహోమ్ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. మెట్లమార్గంలో మరింత అభివృద్ధి పనులు చేపట్టి భక్తులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. నడకమార్గంలో భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేస్తామని చెప్పారు. నడక మార్గంలో దివ్యదర్శనం టోకెన్లు జారీ చేయడం లేదని, తిరిగి టోకెన్లను పునరుద్ధరించాలని అధికారులకు సూచించారు. హోమ్‌మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత రెండవసారి కాలినడకన శుక్రవారం మధ్యాహ్నం ఆమె తిరుమలకు చేరుకున్నారు. ఆమెకు తిరుమలలో టిటిడి అధికారులు సాదర స్వాగతం పలికారు. శనివారం ఉదయం ఆమె ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోనున్నారు. అంతకుముందు తిరుపతికి చేరుకున్న హోమ్‌మంత్రి అనితకు ఏఆర్ పోలీసులు గౌరవవందనం సమర్పించారు.

# ఎమ్మీఒ వెంకటరమణరావు కుటుంబానికి మంత్రి 'నిమ్మల' పరామర్శ

## - అధైర్యపడొద్దు, ధైర్యంగా ఉండాలని విజ్ఞప్తి
## - అదృశ్యం కేసు దర్యాప్తు పురోగతిపై అధికారులతో ఆరా




**అమరావతి, జూలై 19, ప్రభాతవార్త ప్రతినిధి:** కొద్ది రోజులుగా అదృశ్యమైన పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం ఎమ్మీఒ వెంకట రమణరావు కుటుంబ సభ్యులను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరామర్శించారు. పెనమలూరు మండలం కానూరులో నివాసం ఉంటున్న ఎమ్మీఒ నివాసానికి వెళ్లారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి అధైర్యపడొద్దని ధైర్యంగా ఉండాలంటూ మంత్రి రామానాయుడు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మీఒ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదృశ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మీఒ అదృశ్యకేసు దర్యాప్తు పురోగతి, ఏలూరు కాలువలో గాలింపు చర్యలు గురించి కృష్ణా పశ్చిమ గోదావరి జిల్లాల ఎస్పీ, కలెక్టర్లతో ఫోన్‌లో ఆరా తీశారు. ఎమ్మీఒ కుటుంబ సభ్యులను అధైర్యపడొద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఏలూరు కాలువలో గాలింపు చర్యల్లో భాగంగా డ్రోన్ ద్వారా గుర్తింపు చర్యలు.

# అప్పట్లో అత్యాచార నిందితుల్లో సగం మంది జగన్‌తో సెల్ఫీలు దిగారు

## - జగన్‌పై కూడా రేప్ కేసులు పెట్టాలి కదా?: మంత్రి 'అనగాని'



**అమరావతి, జూలై 19, ప్రభాతవార్త ప్రతినిధి:** తాజాగా మాజీ సిఎం జగన్ వినుకొండ పర్యటనలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందించారు. ఈమేరకు శుక్రవారం సాయంత్రం ట్వీట్ చేశారు. 'నిందితుడు టిడిపి నేతలతో దిగిన ఫొటోలు ఉన్నాయి. వాళ్లపై కేసులుఎందుకు పెట్టలేదని పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి పేర్కొన్నారని, అలా అయితే వైఎస్సార్సీ హయాంలో జరిగిన అత్యాచార నిందితుల్లో సగం మంది జగన్‌తో సెల్ఫీలు దిగారని తెలిపారు.

వాళ్లతోపాటు జగన్‌పై కూడా రేప్ కేసులు పెట్టాలి కదా..అంటూ మంత్రి అనగాని ట్వీట్ చేశారు.

# వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నా

## - సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కోహ్లి



**తిరుమల, జులై 19ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఆశీస్సు లందుకున్నామని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హిమకోహ్లి తెలిపారు. శుక్రవారం ఉదయం జస్టిస్ కోహ్లి దంపతులు సాంప్రదాయదుస్తుల్లో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మద్యం అక్రమాలపై సిఐడి దర్యాప్తు ముమ్మరం

**విజయవాడ,జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీతో పాటు, డిస్టిలరీల కమిషనర్‌గా పనిచేసిన వాసుదేవ రెడ్డి మద్యం వ్యవహారంలో తీవ్ర అక్రమాలకు పాల్పడ్డారనే దిశలో సీఐడీ కూపీ దర్యాప్తు ముమ్మరం చేసింది. గత ప్రభుత్వ హయంలో ఆయన ప్రత్యక్ష ప్రమేయంతో పలు అక్రమాలు జరిగినట్లు ఏపీ సిఐడి ఆరోపించింది.ఆ దిశలో దర్యాప్తు జరుపుతుంది. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీతో పాటు, డిస్టిలరీల కమిషనర్‌గా గత ప్రభుత్వం ఆయనకు బాధ్యతలు అప్పగించింది. ఎక్సైజ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి, కమిషనర్ లకు ఫైళ్లు పంపకుండా నిర్ణయాలు తీసుకునేలా అధికారాలు ఇచ్చింది. ఉన్నతాధికారులను బదిలీ చేయించగలనంటూ వాసుదేవరెడ్డి బెదిరించినట్లు ఆరోపణలు వచ్చాయి.

మద్యం కొనుగోళ్లలోనూ భారీగా అవకతవకలకు పాల్పడ్డారనే అబియో గాలను ఆయనపై సీఐడీ అభియో గిస్తుంది. 2014-2019 మధ్యలో తక్కువ రేటు ఉన్న మద్యం బ్రాండ్‌లు 32 అందుబాటులో ఉంటే వాటిని గత ప్రభుత్వం రెండుకి కుదించింది.



# 23నుంచి కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన

## - రెండు గ్రామాల దత్తతకు శ్రీకారం

**కుప్పం, జులై 19 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఈనెల 23-26 తేదీల్లో నాలుగు రోజుల పాటు కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా సిఎం సతీమణి గుడుపల్లె మండలం కంచిబందార్లపల్లి, కుప్పం మండలం పైపాళ్యం గ్రామాలను దత్తత తీసుకోనున్నారు. ఈసందర్భంగా మహిళలతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొంటారు. కుప్పంలో నారా భువనమ్మ పర్యటన వివరాలిలా.. ఈనెల 23వతేది మధ్యాహ్నం 12గంటలకు గుడుపల్లె మండల ం కమ్మగుట్టపల్లి చేరుకుంటారు. అక్కడ మహిళలతో ముఖాముఖి కార్యక్రమం అనంతరం కంచిబందార్లపల్లి గ్రామాన్ని చేరుకుని గ్రామాన్ని దత్తత తీసుకునే కార్య క్రమంలో పాలొ ్గంటారు. మధ్యాహ్నం 3.30గంటలనుంచి గుత్తార్లపల్లి, కోటపల్లి గ్రామాల్లో మహిళలతో ముఖాముఖి అనంతరం సాయంత్రం 5.45గంటలకు కుప్పం పిఇఎస్ అతిథిగృహం చేరుకుని అక్కడే బస చేస్తారు. 24వతేది ఉదయం 9గంటలకు కుప్పంలో ఎన్టీఆర్ ట్రస్ట్‌చే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభిస్తారు. అనంతరం కుప్పం మండలం ఎన్. కొత్తపల్లి, నడిమూరు గ్రామాల్లో మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తారు.

మధ్యాహ్నం 12.15గంటలకు పైపాళ్యం గ్రామం చేరుకుని గ్రామాన్ని దత్తత తీసుకునే కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం ఉర్లఓబనపల్లి, గుడ్లనాయనపల్లి గ్రామాల్లో మహిళలతో ముఖాముఖి అనంతరం పిఇఎస్ ఆడిటోరియంలో కుప్పం కోఆర్డినేషన్ కమిటీ,

# వాసంతి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

## వాసంతి తల్లిదండ్రులు ఇద్దరు పిల్లలను చూస్తే హృదయం కలచివేస్తుంది
## ఈ సంఘటన వెనక ఎంతటి పెద్దవారి హస్తం ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తిలేదు
## - రోడ్లు, భవనాల మంత్రి బిసి జనార్ధనరెడ్డి



వాసంతి కుటుంబానికి చెక్కును అందజేస్తున్న మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యే

**పగిడ్యాల, జూలై 19,ప్రభాతవార్త** వాసంతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటామనీ సిఎం నారా చంద్రబాబు నాయుడు అలోచలో వుందనీ రోడ్డు భవ నాల శాఖమంత్రి బిసి.జనార్ధనరెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి పరిధిలోని కొత్త ఎల్లాల గ్రామానికి చెందిన వాసంతి (9)అడుకోవడానికి 7వతేదీన పాత ముచ్చుమర్రి పార్కుకు వెళ్లిన వాసంతిని ఆదేగ్రామానికి చెందిని ముగ్గురు మైనర్ బాలురు లైంగికంగా దాడీ చేసి హత్యచేసి శవం ఆచూకిలేకుండా చేసిన సంఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఈ హృదయ విధారకమైన సంఘటన రాష్ట్రప్రజలను కలివేసింది. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్తముచ్చుమర్రి పరిధిలోని కొత్త ఎల్లాల గ్రామంలో నివాసం వుంటున్న వాసంతి కుటుంబ సభ్యులను శుక్రవారం రోడ్డు భవనాలశాఖ మంత్రి బిసి. జనార్ధనరెడ్డి, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూఖ్‌లు పరమార్శించారు. వాసంతి తల్లి సుజాత ఏడుస్తూ పాప పోయి 13రోజులు అయిందిసార్ పాప ఆచూకి ఇంతవరకు లేదు సార్ మా పాపకావాలి సార్ అనీ కన్నీటి పర్యంతమయ్యారు. ధైర్యంగా వుండడమ్మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రభుత్వం అని న్నివిధాల అడుకుంటుందన్నారు. నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి వాసంతి తల్లిని ఓదార్చారు ధైర్యంగా వుండమనీ నేను ఉన్నాననీ చెప్పారు. వాసంతి తల్లిదండ్రులు సంగెం మద్దిలేటి,సంగెం సుజాతకు రూ.10లక్షల చెక్కు ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి బిసి.జనార్ధనరెడ్డి మాట్లాడుతూ వాసంతి తల్లిదండ్రుల ఆవేదన ఇద్దరు పిల్లను చూస్తుంటే హృదయం కలివేసిందన్నారు. ఏమిటి ఈ సమాజంలో చిన్న పిల్లలపై ఈవిధంగా జరుగు తుందనీ, జరిగిన విధానమే కాకుండా వాసంతి శవాన్ని లేకుండా తల్లిదండ్రులు కడచూపుకూడా లేకుండా చేయడం దుర్మార్గమన్నారు. దీని వెనక ఎంత పెద్ద వారు ఉన్నా వదిలిపెట్టే ప్రశక్తిలేదన్నారు. కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా కొత్తగా వచ్చారు తాము న్యాయం చేస్తామన్నారు. వాసంతి బాడీకోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయనీ ఇక్కడ జరిగింది ఏమి టంటే చుట్టూ పక్కన ముచ్చుమర్రి ఎత్తిపోతల పథక ం కాలువ, రిజర్వాయర్ ఇవి వుండటంవల్ల వాటిలో శవం వేసినందున గాలింపు చర్యలు కొనసాగుతున్నాయనీ పోలీసులు ఎన్నో కష్టాలు పడుతున్నారనీ శవం ఆచూకి దొరకలేదనీ గాలింపు చర్యలు కొనసాగుతాయన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుని భవిషత్తులో వారి పిల్లలను చదువుకు గానీ కుటుంబానికి సహకారాలు అందించేందుకు జిల్లా కలెక్టర్ రాజకుమారికి ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయన్నారు.

# శ్రీవారి దర్శనంతో మనసు ప్రశాంతం: ఎమ్మెల్సీ కళ్యాణి





**తిరుమల,జులై 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని ఏపి ఎంఎల్‌సి కల్యాణి, టిఎస్ ఎంఎల్‌సి మహేందర్‌రెడ్డి తెలిపారు. స్వామివారి దయతో తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు. శుక్రవారం ఉదయం కుటుంబంంతో కలసి తిరుమలేశుని దర్శించుకుని కానుకలు సమర్పించారు.

రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు ,శ్రీవారి చిత్రపటం అందజేశారు.

# శ్రీవారి సేవలో మాజీ మంత్రి టి.సుబ్బరామిరెడ్డి



**తిరుమల,జులై 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగు ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు మాజీమంత్రి టి.సుబ్బరామిరెడ్డితెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎంపి మిధున్,మాజీ ఎంపి రెడ్డెప్ప, దేశం నాయకులపై కేసులు నమోదు

**పుంగనూరు,జూలై 19 ప్రభాతవార్త:** పుంగనూరులో గురువారం ఉద్రిక్తత,ఘర్షణలకు సంబంధించి పుంగనూరు పోలీసులు రాజంపేట ఎంపి మిధున్‌రెడ్డి,చిత్తూరు మాజీ ఎంపి ఎన్.రెడ్డెప్పలతో పాటూ తెలుగుదేశం,కూటమికి చెందిన వారిపై శుక్రవారం పలుకేసులు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. రాజంపేట ఎంపి మిధున్‌రెడ్డి, చిత్తూరు మాజీ ఎంపి ఎన్. రెడ్డెప్పను కలవడానికి గురువారం పోలీసులకు ఎటు వంటి సమాచారం అందివ్వకుండా పట్టణంలోనికి రావడం జరిగింది. గతంలో జరిగిన ఘర్షణల నేపథ్యంలో ఎంపి మిధున్‌రెడ్డి పట్టణంలోకి రావడంతో గోబ్యాక్ మిధున్‌రెడ్డి అంటూ రైతులు,కూటమి నేతలు నిరసన తెలిపారు. ఈనేపథ్యంలో మిధున్‌రెడ్డి, మాజీ ఎంపి రెడ్డెప్ప ఇంట్లో ఉన్నట్లు తెలియడంతో ఆందోళనాకారులు ఆయన ఇంటిని చుట్టుముట్టారు. తమకు న్యాయం చేయాలంటూ రైతులు,ఊర్లోకి ఎలా వస్తారని ప్రశ్నిస్తూ కూటమి నాయకులు రెడ్డెప్ప ఇంటి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో ఎంపి మిధున్‌రెడ్డి వెంట వచ్చిన వైకాపా నాయకులు,అక్కడ గుమికూడిన కూటమి నాయకులు కార్యకర్తల మధ్యన ఘర్షణ చెలరేగింది. ఇరువర్గాలు రాళ్ళు రువ్వుకున్నారు. ఈఘటనకు కారణమైన ఇరువర్గాలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈఘర్షణలలో తనపై హత్యాయత్నం జరిగిందని పేర్కొంటూ తెలుగుదేశం నాయకుడు సయ్యద్‌సుహేల్‌బాషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంపి మిధున్‌రెడ్డిని ఏ1గా,మాజీ ఎంపి రెడ్డెప్పను ఏ2గానూ, మరో 34 మందిపై పోలీసులు పలు సెక్షన్లకింద కేసులు నమోదుచేశారు. అదే విధంగా దేశం నాయకుడు ఆర్కే ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంపి మిధున్‌రెడ్డి, మాజీ ఎంపి రెడ్డెప్పతో సహ 33 మందిపై సెక్షన్ 307తో పాటూ పలు సెక్షన్లకింద కేసలు నమోదుచేశారు. అయితే, మాజీ ఎంపి రెడ్డెప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు 9మందితో పాటూ మరి కొందరిపై ఎస్సీ ఎస్టీకేసులు నమోదయ్యాయి.ఈనెల 28 వరకుఎటువంటి ర్యాలీలు,సభలు నిర్వహించరాదని పేర్కొంటూ ఎస్పీ మణికంత చందోల్ ప్రకటించి, నియోజకవర్గంలో 144 సిఆర్‌పిసి సెక్షన్ అమలు చేశారు. ఈనేపథ్యంలో ఎంపి మిధున్‌రెడ్డి మరోసారి సదుం మండల కేంద్రంలో పర్యటనకు సిద్ధమయ్యారు.

# సిఎం చంద్రబాబు కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి రాజమౌళి



**విజయవాడ,జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి రాజమౌళి నియమితులయ్యారు. ఇటీవల కేంద్ర సర్వీసుల నుంచి రిలీవ్ అయిన రాజమౌళి శుక్రవారం ఏపీ ప్రభుత్వానికి రిపోర్టు చేసారు.ఆ వెంటనే ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం చంద్రబాబు కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజమౌళి 2003 బ్యాచ్ ఉత్తర ప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారిగా ఉన్నారు.తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో 2015-19 మధ్య ముఖ్యమంత్రి కార్యదర్శిగా సీఎంవోలో రాజమౌళి పనిచేసారు.ప్రస్తుతం హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఇప్పుడు ఆయన ప్రభుత్వ అభ్యర్ధన మేరకు ఏపీ సర్వీసులకు వచ్చారు.


ప్రకృతి అంతా త్యాగంతో, ప్రేమతో మనల్ని సేవిస్తుండగా, మనం ప్రకృతిపట్ల, సాటి ప్రాణుల పట్ల ఎలా ఉంటున్నామో ఆలోచించాలి.

-ఎమ్. షాగిన్యాన్

# పతనం అంచున ప్రజారోగ్యం?

ఎవరిగోల వారికి ఆనందం అంటారు. దేశంలో రకరకాల వ్యాధులతో కోట్లాది మంది ప్రజలు విలవిల్లాడుతుంటే రాబోయే ఎన్నికల గూర్చి కొందరు, ఉన్న ప్రభుత్వాలను ఎలాకూలదోయాలని మరికొందరు,పదవుల కోసం పరితపిస్తూ నేతల చుట్టూ ప్రదక్షిణలు చేసే ఇంకొందరు రాజకీయ నేతలు కాలం గడుపుతున్నారు.దేశంలో డెంగ్యూ,చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలతోపాటు మలేరియా, డయేరియా, ఒకటేమిటి అన్ని రకాల వ్యాధులు ప్రజారోగ్యంపై దాడి చేస్తున్నాయి. ఈ విషజ్వరాల బారినపడి ఎందరో అసువులు బాస్తుండగా మరెందరో ఆస్పత్రిపాలవుతున్నారు. ప్రజారోగ్యం ఇంతటి తీవ్ర పరిస్థితుల్లో ఉన్నా బాధ్యత కలిగిన రాష్ట్రాల పాలకులకు కానీ, కేంద్ర పెద్దలకు కానీ ప్రజల పరిస్థితి పట్టించుకునే తీరిక, ఓపిక ఉన్నట్లు కన్పించడం లేదు.ఈ వ్యాధులతోపాటు కేన్సర్, ఎయిడ్స్ లాంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలిపోతున్నాయి. అన్నింటికంటే మించి ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా ఇరవైఐదేళ్లలోపు ఉన్న యువకులతో సహా ఎందరో గుండెజబ్బులతో పరలోకానికి పయనం కడుతున్నారు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూవీరూ అని తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడు ఎప్పుడు తలవంచుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. మొన్నటి కరోనా రక్కసి సృష్టించిన బీభత్సం నుండి ఇప్పటికీ కొందరు కోలుకోలేకపోతున్నారు. కరోనా చికిత్సకు వాడిన మందుల ప్రభావం నేటికీ కొందరిపై తీవ్రంగానే చూపుతున్నది. మామూలు మనుషులు కాలేకపోతున్నారు. సైన్స్‌ఎంతో అభివృద్ధి చెందిందని, ఎన్నో కొత్తమందులు కనుగొంటున్నామని చెప్పుకుంటున్న మానవుని మేధాశక్తిని సవాలు చేస్తూ ఎప్పటికప్పుడు కొత్త జబ్బులు వస్తూనే ఉన్నాయి. ఈ యేడాది వర్షాలు కొంత ఆలస్యంగా ఆరంభమైనా జ్వరాలుమాత్రం విజృంభించాయనే చెప్పొచ్చు. అవి ఎందుకు వస్తాయో? ఎలా వస్తాయో చెప్పలేని పరిస్థితి. ఈ వ్యాధులు సోకిన లక్ష్మీప్రసన్నుల సంగతి అలా ఉంచినా మధ్యతరగతి, ముఖ్యంగా రెక్కాడితే కానీ డొక్కాడని రోజువారీ కూలీలు, చిన్నాచితక వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగించేవారి పరిస్థితి దారుణంగా ఉంది. కొత్త కొత్త వ్యాధులు వారిని గడగడలాడిస్తున్నాయి. ఒకటి, రెండు రోజుల కాదు. వారాల తరబడి మంచం వదల్లేకపోతున్నారు.చికెన్‌గున్యా లాంటి వ్యాధి సోకినవారు అయితే కొన్ని రోజులు కాలకృత్యాలకు కూడా మరొకరి సహాయం లేకుండా తీర్చుకోలేకపోతున్నారు. ఈ మధ్యకాలంలో ఈ వ్యాధి తగ్గినట్లు కన్పించినా ఈ యేడాది మరింత విస్తరించినట్లు వార్తలు అందుతున్నాయి. వాస్తవంగా చికెన్‌గున్యా ఇప్పటికిప్పుడు పుట్టింది కాదు. 1953లోనే టాంజేనియాలో దీనిని కనుగొన్నట్లు శాస్త్రవేత్తలు వెల్లడిస్తున్నారు. మన దేశానికి సంబంధించి 1955లో కోల్‌కతాలో కన్పించింది. ఆ తర్వాత 1962 ప్రాంతంలో కేరళ, తమిళనాడులోకి వ్యాపించి ఆంధ్రప్రదేశ్‌లో కూడా అక్కడక్కడ కన్పించిందంటున్నారు. ఈడిసీ ఈజిప్ట్ అనే దోమకాటువల్ల ఈవ్యాధిసోకుతుందని ఈదోమ మురుగునీటిలో కాకుండా మంచినీటిలో ఉద్భవిస్తుందని పగలు మాత్రమే సంచరిస్తుందని శాస్త్రజ్ఞులు స్పష్టం చేస్తున్నారు. దీనికితోడు డెంగ్యూ,స్వైన్‌ఫ్లూ వంటి జ్వరాలు వీరవిహారం చేస్తున్నాయి. పరిస్థితి రానురాను తీవ్రరూపం దాలుస్తున్నా పాలకులు మాత్రం శ్రద్ధచూపడం లేదు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యం పతనం అంచునకు చేరుకుందనే చెప్పొచ్చు. పెద్దపెద్ద రోగాల సంగతి అటుంచి చిన్నవ్యాధులకు వాడే సూదిమందులు, మందు బిళ్లలు కూడా ప్రభుత్వ వైద్యశాలలో దొరకడం లేదు. అవసరం మేరకు సిబ్బంది లేరు. డాక్టర్లు ఉండరు.ఉన్నా సకాలంలో విధులకు హాజరుకారు. సమీక్షలు,పర్యవేక్షణలు అంటూ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నా అవి నగరాలు,పట్టణాలకే పరిమితమవుతున్నాయి. దీనికి తోడు పేరామిలటరీ సిబ్బంది కొరత అన్నీ కలిపి ప్రజారోగ్యాన్ని పతనం అంచునకు చేరుస్తున్నాయి. ఉన్న కొద్దిపాటి సిబ్బందితో కూడా పనిచేయించుకోలేని దురదృష్టపు పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇక వచ్చీరాని వైద్యంతో కొందరు గ్రామీణప్రాంతంలో చేస్తున్న చికిత్సలతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. నకిలీ డాక్టర్లు కూడా పరిస్థితిని మరింత దిగజారుస్తున్నట్లు చెప్పొచ్చు. కనీస విద్యార్హత లేకపోయినా తెల్లకోటు తొడుక్కోవడం, మెడలో స్టెథస్కోప్ తగిలించుకొని డాక్టర్లుగా చెలామణి అవుతూ ఏకంగా క్లినిక్‌నే ప్రారంభిస్తున్నారు. నకిలీ వైద్యులు అనుమతులు లేని క్లినిక్‌ల బాగోతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌యే కాదు దేశమంతా విస్తరించిపోయింది. దేశరాజధానిలో నకిలీ డాక్టర్ల ముఠా గురించి ఢిల్లీ ఉన్నత న్యాయస్థానంలో ఆరేడు నెలలక్రితం కేసు దాఖలైంది. పిత్తాశయంలో రాళ్ల తొలగించడంతోపాటు సీజేరియన్ ప్రసవాలకు సంబంధించిన శస్త్రచికిత్స ఈ ముఠా చేస్తుండేది. ఆ క్లినిక్‌లో సర్జరీ చేయించుకున్న ఇద్దరు రోగులు ప్రాణాలు కోల్పోవడంతో ఈ ముఠాసభ్యుల బాగోతం వెలుగు చూసింది.వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఇద్దరు వైద్యులను మరో ఇద్దరు నకిలీ డాక్టర్లను అరెస్టు చేయడంతో మొత్తం గుట్టురట్టు అయింది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. వైద్యఆరోగ్య శాఖ రోగులకు చికిత్స అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఈ వ్యాధులకు మూలకారణమైన కలుషిత నీరు సరఫరా కాకుండా పటిష్టమైన ఏర్పాటు చేయాలి. ప్రజారోగ్య సంరక్షణ బాధ్యత ప్రభుత్వాలపైనే వదలకుండా స్వచ్ఛంద సంస్థలు కూడా ఈయజ్ఞంలో పాలుపంచుకోవాలి.

మాట్లాడిన మాట, వదిలిన బాణం, జరిగిన కాలం, వదులుకున్న అవకాశం ఈ నాలుగు వెనక్కిరావు.



అరిస్టాటిల్

రథం ఒకే చక్రంతో ఎలా నడవలేదో అలాగే కేవలం అదృష్టంతోనే పనులు నెరవేరవు.అదృష్టం, మానవప్రయత్నం ఈ రెండూ కార్యసాధనకు రెండు చక్రాలు.



డబ్ల్యు.ఎమర్సన్

## ప్రజావాక్కు



### చెక్ డ్యాంలను పునరుద్ధరించాలి

రాష్ట్రవ్యాప్తంగా గత అయిదుసంవత్సరాలలో చెక్ డ్యాంలను పట్టించుకున్న పాపానపోలేదు. ఇప్పుడు అవి మరమ్మత్తులకు నోచుకోక, పూడికలతో శిథిలావస్థకు చేరుకుని నిరుపయోగంగా మిగిలిపోయాయి. ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో చెక్ డ్యాంలలో చుక్క నీరు నిలవని దుస్థితి నెలకొంది. దీంతో వన్యప్రాణులు దాహార్తి తీర్చుకోవడానికి సమీప గ్రామాల్లోకి వస్తున్నాయి. అలాగే కొద్దిపాటి భూములు కలిగిఉన్న సన్నకారురైతులకు ఈ చెక్ డ్యాంలు ఎంతో ఉపయుక్తంగా ఉండేవి.భూగర్భజలాలు పెరగడానికి దోహదపడేవి. ప్రభుత్వం ఇప్పటికైనా వాటిని మరమ్మత్తులు చేసి, పూడికలను తొలగించి గరిష్ట స్థాయిలో నీరు నిల్వ ఉండేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. పూర్తిస్థాయిలో చెక్ డ్యాంలను పునరుద్ధరించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎర్రమట్టి దిబ్బలకు పెనుముప్పు

విశాఖ జిల్లాలోని జాతీయ భౌగోళిక వారసత్వ ప్రదేశం ఎర్రమట్టి దిబ్బల ఉనికి పెనుప్రమాదంలో పడింది.భీమిలి సమీపంలో దాదాపు1200ఎకరాల్లో ఎర్రమట్టి దిబ్బలు విస్తరించి ఉన్నాయి. వీటిలో 262 ఎకరాలను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా జియో హెరిటేజ్ సైట్‌గా ప్రకటించింది. ఈ దిబ్బలకు సమీప భూములకు ఇటీవల కాలంలో మంచి డిమాండ్ ఏర్పడింది. ఇక్కడ అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. భూముల రేట్లు కూడా భారీగా పెరిగాయి. ఇవన్నీ ఎర్రమట్టి దిబ్బల ఉనికిని ప్రశ్నార్థకంగా మార్చేస్తున్నాయి. భారీ యంత్రాలతో మట్టి దిబ్బలను తవ్వేశారు. దీంతో సహజంగా ఏర్పడిన ఎర్రమట్టి దిబ్బల సహజత్వం దెబ్బతింటుంది.ఈ దిబ్బలకు చుట్టుపక్కల తవ్వకాలు సాగడంతో వీటికి భారీ ముప్పు ముంచుకొస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### అలవెన్సులు వర్తింప చేయాలి

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ సంస్థలలో పని చేసే వికలాంగులైన ఉద్యోగులు అటెండర్ నుండి ఐఎఎస్ ఆఫీసర్ వరకు ఉన్న ఉద్యోగులకు ప్రభుత్వం నుండి రావలసిన హక్కులు,అలవెన్సులు రాయితీలు2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం సామాజిక న్యాయంలో భాగంగా వారికి తప్పకుండా వర్తింపచేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### మారని రోడ్ల దుస్థితి

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రహదారులు దెబ్బతిన్నాయి. ఎటు చూసినా రాళ్లుతేలినదారులు నోళ్లుతెరిచిన గుంతలే దర్శనమిస్తున్నాయి. ఈ రోడ్ల వల్ల వాహనదారులు కిందపడి గాయాల పాలవుతున్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో చాలా చోట్ల రహదారుల మరమ్మతులకు టెండర్లు వేయడానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదు.రోడ్ల మీద ప్రయాణంతో వాహనాలు దెబ్బతింటున్నాయి. కోట్ల రూపాయలు వెచ్చించి వేసిన ఆర్‌అండ్‌బి రోడ్లపై ఎవరి ఇష్టానుసారంగా వారు నడిరోడ్డుపైగుంతలు తీయడంవల్ల వాహనదారులుపడే ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి గుంతలమయమైన రోడ్ల మరమ్మత్తులకై తగిన చర్యలు తీసుకోవాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### లోపభూయిష్టంగా ఉద్యోగ బిల్

కర్ణాటక తెచ్చిన ఉద్యోగాలబిల్ లోపభూయిష్టంగా ఉంది. స్థానికులకు మాత్రమే ఉద్యోగాల పేరుతో తీసుకొచ్చే బిల్ కారణంగా రాజ్యాంగ స్ఫూర్తి కొరవడడంతోపాటు భారతీయ వైవిధ్యత దెబ్బతింటుంది. భారత్ ఇవ్వాలా ప్రపంచ వేదికలపైన సూపర్ పవర్‌గా నిలిచింది. అంటే దానికి కారణం ఆ వైవిధ్యత అనే గుర్తుపెట్టుకోవాలి. అంతేకాకుండా రాజ్యాంగపరంగా లభించే సమానత్వం,సంచార స్వేచ్ఛ,ఉద్యోగాలు పొందే స్వేచ్ఛ లాంటివి అన్ని పొందకుండా రాజ్యాంగ స్ఫూర్తి కొరవడుతుంది. అలా కాకుండా రాజ్యాంగ సమాఖ్య లక్షణాలకు అనుగుణంగా లేదా రాజ్యాంగ స్ఫూర్తితో చర్యలు చేపట్టాలి.

-భారత అవినాష్, జనగామ

### రాజ్యమేలుతున్న కల్తీ ఆహారం

కల్తీఆహారపదార్థాలు మార్కెట్‌లో రాజ్యమేలుతున్నాయి. తయారీదారులు కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. ఆయా ఆహార పదార్థాలపై తయారీ తేదీ, ఎంతకాలంలోగా వినియోగించాలనే వాటిని ముద్రించకుండానే విక్రయిస్తున్నారు. పాలు,పెరుగు,సుగంధ ద్రవ్యాలు,నెయ్యి డాల్డా, పోపుగింజలు, మసాల దినుసులు, పొడులు, పసుపు, కారం, తదితర వస్తువులతోపాటు పచ్చళ్లు వంటి పదార్థాలు కూడా యధేచ్ఛగా గురవుతున్నాయి. ఆహార తయారీదారులు ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ లైసెన్సులు లేకుండానే తయారు చేసి విక్రయిస్తున్నారు. ఆహార కల్తీ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పాత్రధారులే కాదు సూత్రధారులూ మూలమే

**మాదకద్రవ్యాలను నిరోధించడం మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. వినియోగం, ఉత్పత్తి, నిల్వ, వ్యాపారానికి పాల్పడడం అత్యంత తీవ్రమైన నేరాలుగా కొన్ని దేశాలు పరిగణిస్తున్నాయి. కాంబోడియా, వియత్నాం, థాయిలాండ్, సింగపూర్ లాంటి దేశాలు ఈ నేరాలకు ఏకంగా మరణశిక్షలు విధిస్తున్నాయి. పాలకులు కూడా అలాంటి కఠిన శిక్షల వైపు దృష్టి సారించాలి. ఇందులో భాగస్వామ్యమైతే ఏ పరిస్థితుల్లోనూ చట్టం, శిక్షల నుంచి తప్పించుకోలేమనే భయం ఏర్పడాలి. పాత్రధారులతోపాటు సూత్రధారులను పట్టుకోవాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా ఈ జాడ్యం యువతపై తీవ్ర ప్రభావం చూపి నేరప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.**

దామెర్ల సాయిబాబ

చట్టాలకు సామాన్యులు లోకువ, సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాల నిజమనిపిస్తున్నది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయబలం ఉన్నవారు తప్పు చేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తిచూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలాఉన్నా మానవజాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల నియంత్రణలో అటు పాలకులు కానీ, ఇటు అధికార యంత్రాంగం కానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నదేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బంది ఉంది. నిఘా వ్యవస్థలున్నాయి. ఏకంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతూనే ఉన్నారు. అయినా దేశంలోకి ఒకటి, రెండు కాదు వేలాది టన్నుల మాదకద్రవ్యాలు తరలిరావడం ఆందోళన కలిగిస్తున్నది. అప్పుడప్పుడు మత్తుపదార్థాలు పట్టుబడుతున్నా బాధ్యులపై కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారు. అవేమీ ఆగడం లేదు. సరఫరా అవుతున్న దాంట్లో పట్టుబడుతున్నది అత్యంత స్వల్పమనేది నిఘా వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. నిత్యం దేశంలో కోట్లాది రూపాయల విలువైన ఈ మాదకద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. నిందితులు దొరుకుతూనే ఉన్నారు. జైళ్లకు వెళ్లి వచ్చి తిరిగి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు.తాజాగా ఆఫ్రికా దేశాల నుంచి కొకైన్ తీసుకువచ్చి భారత దేశవ్యాప్తంగా సరఫరా చేస్తున్న అంతర్జాతీయ సిండికేట్ లింకును తెలంగాణ యాంటినార్కోటిక్ బ్యూరో పోలీసులు పట్టుకున్నారు. నైజీరియాలోని డాన్ ఆదేశాల మేరకు ఒక మహిళ తరుచుగా డ్రగ్స్ తీసుకువచ్చి హైదరాబాద్‌లోని పెడ్లర్లకు విక్రయిస్తున్నట్లు బయటపడింది.ఆ మహిళతోపాటు ఒక ఫ్లాట్‌లో ఉంటున్న నలుగురిని అరెస్టు చేసి వారివద్ద నుంచి ముప్పైఐదు లక్షల విలువైన దాదాపు రెండువందల గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వారివద్ద డ్రగ్స్ కొంటున్న పదమూడు మంది వినియోగదారులను కూడా గుర్తించారు. అందులో ప్రముఖ సినీనటి సోదరుడు కూడా ఉన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఇందులో ప్రధాన నిందితురాలు బ్లెస్సింగ్ రైళ్లు, విమానాల్లో ప్రయాణిస్తూ ఇప్పటి వరకు ఇరవైసార్లకుపైగా డ్రగ్స్ హైదరాబాద్‌కు తీసుకువచ్చినట్లు దర్యాప్తులో బయటపడింది. ఆమెతోపాటే పోలీసులకు చిక్కిన మరొకవ్యక్తికి పదమూడు లక్షలకుపైగా కమిషన్ అందినట్లు గుర్తించారు. అంటే ఆ వ్యక్తి గత ఏడు నెలల్లో రెండున్నర కిలోల కొకైన్ సరఫరా చేసినట్లు అంచనా వేస్తున్నారు. ఇక చెన్నై, ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, తదితర నగరాల్లోని విమానాశ్రయాల్లో పట్టుబడుతున్న హెరాయిన్ విలువ వందల కోట్లలో ఉంటుందని అంచనా వేస్తున్నారు. అంతకుముందు కేరళ సమీపంలో అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో నాలుగువేల కోట్లరూపాయలకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఏదో ఒకవ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నది కాదు. నావికాదళం అధికారులు చేస్తున్న తనిఖీల్లో పట్టుబడింది. అలాగే విమానాశ్రయాల్లో పట్టుబడుతున్నది కూడా కస్టమ్స్ అధికారుల తనిఖీల్లో చిక్కుతున్నదే. ఇటీవల ఇద్దరు మహిళలు సూట్‌కేసుల్లో రహస్యంగా వైరుబండిళ్ల మాటున తరలించే ప్రయత్నం చేశారు. కస్టమ్స్ అధికారులు అప్రమత్తంగా ఉండడంతో కనుగొనగలిగారు. మరికొందరు శరీరంలోని రహస్య భాగాల్లో డ్రగ్స్‌ను దాచుకొని తీసుకువస్తున్న వారు కూడా పట్టుబడడం దిగ్భ్రాంతికి గురిచేస్తున్నది. ఆహార సరఫరా ముసుగులో మత్తుపదార్థాల రవాణా, పంపిణీ చేస్తున్న బాగోతం అసొం,పంజాబ్‌లలో ఇటీవల వెలుగుచూసింది.

## ఒక్క మాట

మహారాష్ట్ర, పంజాబ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. ముంబాయి మహానగరం కొకైన్‌కు కేంద్రంగా మారినట్లు మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ కూడా అంగీకరించక తప్పడంలేదు. అధికారుల కళ్లుగప్పి ఎన్ని వందల టన్నుల మాదకద్రవ్యాలు భారత్‌లోకి తరలిస్తున్నారో అంచనాలకే అందవు. ఇంకొక పక్క గంజాయి సాగుదేశంలో అనేకరాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లోకూడా భారీగానే సాగుతున్నట్లు సమాచారం. అప్పుడప్పుడు ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులుచేసి గంజాయి పంటను ధ్వంసం చేస్తున్నా మళ్లీ నెలలవ్యవధిలోనే యధావిధిగా సాగులోకి వస్తున్నాయి. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో సాగుచేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతంలో ఉన్న అమాయక రైతులు కూలీలపై కేసులు పెడుతున్నారు. అటు గంజాయి కానీ, ఇటు అత్యంతకీలకమైన మాదకద్రవ్యాల రవాణా వ్యాపారంలో పట్టుబడుతున్నది కేవలం పాత్రధారులే. వారి వెనుక ఉండే అసలైన సూత్రధారులను పట్టుకోలేకపోతున్నారు. అందుకే పాత్రధారులు పట్టుబడి అరెస్టు అయినా సూత్రధారులు మాత్రం తమ వ్యాపారాలను యధావిధిగా కొనసాగించుకుంటున్నారు. మాదకద్రవ్యాలు అఫ్ఘనిస్థాన్ నుండి భారత్‌కు చేరుకొని వివిధ మార్గాల ద్వారా దేశంలోని అన్ని నగరాలకు సరఫరా అవుతున్నది. ఈ సరఫరా ముఠాలపై నిఘావేసి నియంత్రించాల్సిన నార్కోటిక్స్ కంట్రోల్‌బ్యూరో, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర పోలీసు విభాగాల మధ్య సమన్వయం లేకపోవడం మత్తుపదార్థాల విస్తరణకు కారణమవుతున్నది. సిబ్బంది కొరత కూడా మరొక కారణంగా చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా అంతకంతకు పెరిగి సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తుపదార్థాల వాడకం, వినియోగం ఆందోళన కలిగిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు దాదాపు పదిహేనువందల టన్నుల కుపైగా సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలనుబట్టి తెలుస్తున్నది. లక్షలాది కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నది. ఎన్నోసార్లు పట్టుబడినప్పుడు కొందరి పెద్దల పేర్లుకూడా బయటకు వచ్చాయి.గతంలో ఒకసారి హైదరాబాద్ నగరంలో భారీఎత్తున డ్రగ్స్ పట్టుబడడంతో అప్పటి పోలీసు ఉన్నతాధికారి విలేకరుల సమావేశం పెట్టి ఇందుకు సంబంధించి కొందరిని అరెస్టుచేశామని, మరికొందరి అరెస్టుకు రంగం సిద్ధంచేశామని, దర్యాప్తు జరుగుతున్నది గనుక పేర్లు వెల్లడించలేమని, ఆధారాలు లభిస్తే వివరాలు ప్రకటించి ఎంతటి పెద్దవారినైనా వదిలి పెట్టే ప్రసక్తే లేదని ప్రకటించారు. ఆ తర్వాత ఆ కేసు ఏమైందో, ఆ పెద్దలు ఎవరో ఇప్పటికీ తెలియకుండాపోయింది.లక్షలాది రూపాయల విలువైన కొకైన్ సరఫరా చేస్తూ ఎన్నోసార్లు నైజీరియన్లుపట్టుబడ్డారు. గతంలో కూడా భారత్‌లో ఇలానే మత్తుపదార్థాలు అమ్ము తూ పట్టుబడి జైళ్లకు వెళ్లి తిరిగి వచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. పోలీసులన్నా, చట్టాలన్నా, జైళ్లన్నా ఈ వ్యాపారులకు భయభక్తులు లేవనే విషయం మళ్లీమళ్లీ పట్టు బడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. మొన్నటి టిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా బయటకు వచ్చిన డ్రగ్స్‌కుంభకోణంలో పలు సినీ ప్రముఖులు పేర్లు వెలుగు చూశాయి. వారిని విచారణకు పిలిపించేటప్పుడు పెద్దఎత్తున ప్రచారం చేశారు.కానీ ఆ తర్వాత ఆ కేసు కూడా షరామామూలే. ఇలా పట్టుబడప్పుడు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. కానీ ఆ తర్వాత ఆ కేసులు ఏమవుతున్నాయి? ఎంత మందికి శిక్షలుపడుతున్నాయి?తదితర వివరాలు ఏమీ చెప్పడం లేదు. వాస్తవంగా చూస్తే అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. సమర్థవంతంగా దర్యాప్తు లేకపోవడం, చట్టాల్లో ఉన్న లోపాలను ఆసరా చేసుకొని నిందితులు సులభంగా బయటకు రాగలుగుతున్నారు. గత ఐదేళ్లలో ఎంతమంది పట్టుబడ్డారు? ఎన్ని కేసులు పెట్టారు? ఎందరికి శిక్షలు పడ్డాయని క్షుణ్ణంగా పరిశీలిస్తే ఎన్నో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. మొత్తంమీద ఈ జాడ్యంపెరిగిపోతున్నది. వ్యూహం ప్రకారం ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న పిల్లలను కూడా ఈ వ్యసనంలోకి దింపుతున్నారు. మాదకద్రవ్యాలను నిరోధించ డం మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. వినియోగం, ఉత్పత్తి, నిల్వ, వ్యాపారానికి పాల్పడడం అత్యంత తీవ్రమైన నేరాలుగా కొన్నిదేశాలు పరిగణిస్తున్నాయి. కాంబోడియా, వియత్నాం, థాయిలాండ్, సింగపూర్ లాంటి దేశాలు ఈ నేరాలకు ఏకంగా మరణశిక్షలు విధిస్తున్నాయి.పాలకులు కూడా అలాంటి కఠిన శిక్షలవైపు దృష్టిసారించాలి. ఇందులో భాగస్వామ్యమైతే ఏ పరిస్థితుల్లోనూ చట్టం, శిక్షల నుంచి తప్పించుకోలేమనే భయం ఏర్పడాలి. పాత్రధా రులతోపాటు సూత్రధారులను పట్టుకోవాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా ఈ జాడ్యం యువతపై తీవ్ర ప్రభావం చూపి నేరప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది. ●

# పాఠ్యాంశాల రూపకల్పనలో మార్పులు రావాలి

జోస్యుల వేణుగోపాల్

రాయల బాలశిక్షతో మొదలై రాకెట్ల నిర్మాణ, వినియోగ విషయాలదాకా ఎదుగుతూ వచ్చిన విద్యావ్యవస్థలో ఎంత నేర్చుకున్నా నేర్చుకోవాల్సింది ఇంకాఎంతో మిగిలేఉంది. మనిషి నైపుణ్యాన్ని, నాగరికతను పెంచేది, ఉపాధితో డబ్బు సంపాదించేది, ఉన్నతంగా బతకడం కోసం సంస్కృతి సాంప్రదాయాల కలయికల మిళిమితమైన సాంకేతిక విద్య నేర్పడమనేది ముఖ్యం. ఇలా పరిపూర్ణమైన విద్యను బోధించేలా భాష ఏదైనా కేంద్రస్థాయి నుండి విద్యా సిలబస్ విధానంలోమార్పు తీసుకురావాలి. నేడు మాతృభాషలు, మాండలికాలు కూడా ప్రాంతీయ ముద్రలు పడి చులకనగా చూడబడుతున్నాయి. ఒక భాషను, లేదా ఒకనాటి వ్యక్తులు చరిత్రలను, పురాతన ప్రాశస్త్య విషయాలను సిలబస్‌లో చేర్చిన సందర్భంలో ప్రజల, విద్యార్థుల ఆకాంక్షలు, అభిప్రాయాలు సేకరించకుండా, రాజకీయ లేదా కొన్ని మేధావివర్గాలు తీసుకున్న నిర్ణయాలు కుల, మత, ముద్రలు వేసుకొని తీవ్రమైన బేధాభిప్రాయాలతో విషయం న్యాయస్థానాలకు ఎక్కి,ఏవీ కార్యరూపం దాల్చక విద్యార్థులకు అశనిపాతంగా మారుతున్నాయి.కొన్నిభాషలు మాట్లాడే వాళ్లు మరికొన్ని భాషలు మాట్లాడే వాళ్లకు లోకువ. చరిత్రల్లోని మంచి విషయాల్లో చెడు వెతికేవాళ్లు, చెడునే మంచిలా ఆదర్శంగా తీసుకునేవాళ్ల వల్ల నేటి విద్యావిధానం విధ్వంసానికి గురైంది. తద్వారా విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం కన్‌ఫ్యూజ్ అయింది. ఎక్కువ డబ్బు సంపాదించాలంటే ఎక్కువగా చదువుకోవాల్సిందే. రాష్ట్రాలు లేక దేశాలు దాటాల్సిందే అన్న భావన ఉంది. రాష్ట్రాల భాషలు, భావాలు, అలవాట్ల మధ్య ప్రాంతీయ సంస్కృతుల వ్యత్యాసాలు సహజమైనందువల్ల దేశవ్యాప్తంగా ఒకే రకమైన సిలబస్‌తో కూడిన విద్యావిధానానికి ప్రాధాన్యత లేకపోవడం ఒక కారణం. ఈ సాంస్కృతి, సాంకేతిక, ప్రాంతీయ అసమానతలతో తయారైన సిలబస్ వల్లవిద్యార్థుల్లో దేశంపట్ల దేశ నాయకులపట్ల ఏకీకృత భావన శూన్యమయింది. కేవలం ఉపాధి కోసమే విద్యను బలవంతంగా చదువుకుంటున్నారు.ఒక రకంగా చెప్పాలంటే చదువు కొనుక్కుంటున్నారు. యువత సంపాదన కోసం కాకుండా సమాజం కోసం బతికేలా తయారవ్వాలంటే విద్యావిధానంలో సమూలమైన మార్పు రావాలి. ఇక బాల్యం నుండి ఆర్థిక ఇబ్బందుల వల్ల అత్తెసరు మార్కులతోనైనా డిగ్రీ పట్టాపుచ్చుకున్న ఎందరో పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు దొరకక ఉసురు తీసుకుంటున్నారు. అన్ని జాతులను,అన్నిజీవరాశులను, ప్రకృతిని, మతాలను, కులాలను, సంస్కృతులను, భాషలను ఏకీకృతం చేసి పాఠ్యాంశాలు రూపొందించడం ద్వారా విద్యార్థుల్లో పరిపూర్ణత కలిగి,ఉత్తమమైన భావాలు కలిగిన సమాజం ఏర్పడిఉగ్రవాదాలకు, వితండ వాదాలకు తావులేకుండా ఉంటుంది. వివక్ష లేకుండా అన్ని భాషల,అన్ని సంస్కృతుల గొప్పతనాన్ని బోధిస్తూ ఉన్నతస్థాయి శాస్త్ర, సాంకేతిక, ఇంజినీరింగ్, సాఫ్ట్‌వేర్, అన్ని రకాల ఉత్పాదక రంగాలను గురించి సబ్జెక్ట్‌ల వారీగా విడగొట్టకుండా ఏకీకృత విద్యావిధానంలోని సిలబస్‌ను చదువుకున్న ప్రతి ఒక్కరూ అన్నిప్రాపంచిక విషయాలపైన అవగాహన పెంచుకొని సమాజంలో గౌరవప్రదమైన సంపాదనతోబతకవచ్చు. కలిమిలేముల పట్ల, కష్టసుఖాల పట్ల, సవివరమైన భావనతో ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనే ధైర్యశాలిగా పాఠశాల విద్యలో పునాది పడాలి. ఏ దేశంలోనైనా రాజకీయ వాదనలకు, ఆధిపత్య ధోరణలకు అవకాశమివ్వని విద్య ఆ దేశానికి ఆర్థికపటుత్వాన్ని కలిగిస్తుంది. ●

# సిపిఎస్ రద్దు చేయాలి.. ఒపిఎస్ పునరుద్ధరించాలి!

పాకాల శంకర్‌గౌడ్

భారతదేశంలోని రాజస్థాన్,ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, రాష్ట్రాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్ పునరుద్ధరించాయి. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలను గుర్తించి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రస్తుతం ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేస్తాం అని అభయహస్తం కింద గ్యారెంటీ ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్నా సిపిఎస్ రద్దు కోసం కార్యాచరణ లేకపోవడంతో ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో ఆందోళన నెలకొంది. సిపిఎస్ ఉద్యోగుల సామాజిక, ఆర్థిక భద్రత కోసం సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాల్సిఉంది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఒపిఎస్‌పునరుద్ధరణ దిశగా ప్రభుత్వంచర్యలు తీసుకుంటుందని ఉద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్నారు. సిపిఎస్ ఉద్యోగి ఉద్యోగంలో ఉండగా మరణిస్తే వారికి వచ్చే పెన్షన్ ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్షన్ల కన్నా తక్కువ ఉన్న సందర్భాలు ఉన్నాయి. సామాజిక ఆర్థిక భద్రత లేక వారి కుటుంబాలు వీధిన పడ్డాయి.వారికుటుంబాలకి భద్రత కల్పిస్తూ భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 3.69 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. నూతన ఉద్యోగ నియామకాల వల్ల ఈ సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఉద్యోగ ఉపాధ్యాయుల్లో అటెండర్ నుంచి ఐఎఎస్ అధికారులవరకు దాదాపు రెండు లక్షల మంది ఉద్యోగులు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ పరిధిలో పనిచేస్తున్నారు. 1 జనవరి 2004 తర్వాత నియమితులైన కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ స్కీం(ఎన్పీఎస్)లేదా (సిపిఎస్)ను వర్తింపచేస్తూభారత ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.ఈ పథకంలో 18నుండి 60 సంవత్సరాల వయసు గల భారత పౌరులు ఎవరైనా చేరవచ్చు.చేరిన ప్రతి వ్యక్తికి పాన్‌కార్డు జారీ చేయబడుతుంది. అప్పటివరకు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఓపిఎస్‌ను రద్దు చేసి దాని స్థానే సిపిఎస్‌ని తీసుకువచ్చారు. సిపిఎస్ విధానాన్ని కేంద్రప్రభుత్వం సూచనల మేరకు దేశంలోని మెజారిటీ రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్నాయి. పెన్షన్ల ఆర్థిక భారం ప్రభుత్వాలపై పడకుండా ఉండడానికి ఈ సిపిఎస్‌ని తీసుకువచ్చారు.కాని ఉద్యోగుల సామాజిక, ఆర్థిక భద్రతను విస్మరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం జీవోఎంఎస్ 653 ప్రకారం 1 సెప్టెంబర్ 2004 నుండి సర్వీసులో చేరిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థల ఉద్యోగులు, విశ్వవిద్యాలయాల ఉద్యోగులు, గ్రౌండ్ ఇన్ ఎయిడ్ పొందుతున్న సంస్థల్లోని ఉద్యోగులు, అటానమస్ కార్పొరేషన్ పరిధిలోని ఉద్యోగులందరికీ ఈ పథకాన్ని వర్తింపచేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సిపిఎస్ విధానాన్ని రాష్ట్ర




ప్రభుత్వం అన్వయించుకుంటూ 23ఆగస్టు 2014న జీవోను జారీ చేసింది. దీనితో 1 సెప్టెంబర్ 2004 తర్వాత నియమితులైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అందరూ సిపిఎస్ పరిధిలోకి తీసుకువచ్చినట్లు అయింది. ఉద్యోగ, ఉపాధ్యాయులు సిపిఎస్ పరిధిలో పనిచేయడంవల్ల రిటైర్మెంట్ సమయంలో వచ్చే 50శాతం పెన్షన్, కుటుంబ సభ్యులకు 30 శాతం పెన్షన్, కనీసం 16 లక్షల గ్రాట్యూటీ, కమ్యూటేషన్ వంటి సౌకర్యాలను కోల్పోతున్నారు.నూతన పెన్షన్ విధానాన్ని రూపొందించి అమలు చేస్తున్నప్పటి నుండి దేశవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమాలు చేయడం ప్రారంభించాయి. ఈ ఉద్యమాల తీవ్రత ఏస్థాయిలో ఉందంటే గల్లీలో ప్రారంభమైన ఉద్యమాలు ఢిల్లీ వరకు చేరాయి. సిపిఎస్ ఉద్యోగి తన బేసిక్ పే డిఏలలో కలిపి 10శాతం మ్యాచింగ్ గ్రాంట్‌గా ప్రభుత్వం నుంచి మరో 10శాతం సొమ్మును కలిపి నేషనల్ పెన్షన్ స్కీం ట్రస్ట్‌లో జమ చేస్తారు. ఉద్యోగికి కేటాయించిన పర్మనెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నెంబర్‌లో ఈ సొమ్ము జమవుతుంది. ఉద్యోగి పదవి విరమణ పొందే వరకు జమ అయిన మొత్తంనుంచి 60శాతం డబ్బును మాత్రమే ఉద్యోగికి నగదుగా చెల్లిస్తారు. మిగతా 40 శాతం డబ్బును భారతీయ స్టాక్ మార్కెట్లో పెట్టుబడిగా పెడతారు. దానిపై వచ్చే లాభాన్ని నెలవారి పెన్షన్ కింద రిటైర్డ్ ఉద్యోగికి చెల్లిస్తారు. ఒకవేళ షేర్‌మార్కెట్లో నష్టాలను చవిచూస్తే ఉద్యోగి డబ్బుల నుంచి తీసుకుంటారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల డబ్బులు స్టాక్ మార్కెట్లోపెట్టి లాభనష్టాలపై ఉద్యోగి పెన్షన్ ఇవ్వడం అనేది చాలా విచారకరం. వారి సొమ్ముకు ఆర్థిక భద్రత లేకుండాపోతుంది.సిపిఎస్ విధానం నష్టదాయకంగా ఉందని దాన్ని రద్దుచేసి ఓపిఎస్‌ని అమలు చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలుఏళ్లుగా డిమాండ్ చేస్తున్నాయి. సిపిఎస్‌ని రద్దు చేసుకునే అధికారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకి పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ ఆథారిటీ (పిఎఫ్ ఆర్ డిఏ) చట్టం ప్రకారం వీలు కల్పిస్తుంది. ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా వారి ఉద్యోగుల సామాజిక ఆర్థిక భద్రత కోసం సిపిఎస్‌ని రద్దు చేయాలనుకుంటే చేసుకునే స్వేచ్ఛఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సిపిఎస్ ఉద్యోగుల కోసం జీవో ఎంఎస్ నెంబర్ 58 ప్రకారం ఉద్యోగి మరణిస్తే వారి వారసులకు కుటుంబ పెన్షన్ చెల్లించబడుతుందని ఉత్తర్వులు జారీచేశారు. దీనిలో అప్పటివరకు ఉద్యోగ జీతం నుండి మినహాయించబడిన సిపిఎస్ చందా మొత్తం ప్రభుత్వానికి సరెండర్ చేయాల్సి ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఏళ్లుగా సిపిఎస్ రద్దుకోసం పోరాటం చేస్తున్నాయి. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీమేరకు రాష్ట్రంలోని ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తుంది. పిఆర్సీ బకాయిలను కూడా చెల్లిస్తుంది. ఏళ్లుగా సాధ్యం కానీ ఉపాధ్యాయుల ప్రమోషన్లకు మోక్షం కల్పించింది. 317 జీవో బాధితుల పక్షాన సానుకూల నిర్ణయం తీసుకునే చర్యలు ప్రారంభించి ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వంగా నిలిసింది. అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో అభయహస్తంలో ఇచ్చిన గ్యారంటీప్రకారం సిపిఎస్‌ని రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరిస్తుందని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ●

# దేశంలోకి మాదకద్రవ్యాలను అనుమతించం

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పష్టీకరణ




ఎటిడిరేట్ జి.ఎ.ఇన్.ను కేంద్రమంత్రి ప్రారంభించారు.

**న్యూఢిల్లీ, జులై 19:** దేశంలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ కనీసం ఒక గ్రామ్ మాదకద్రవ్యాన్ని సైతం కేంద్ర ప్రభుత్వం అనుమతించబోదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా గురువారం స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల సరఫరా గొలుసును సమూలంగా ధ్వంసం చేయడానికి యాంటీ నార్కొటిక్ ఏజెన్సీలు కఠినవైఖరి అలంబించాలని ఆయన అన్నారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కేంద్ర, రాష్ట్రాలకు చెందిన మాదకద్రవ్యాల నిరోధక సంస్థల సీనియర్ అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మనస్ హెల్ప్‌లైన్ నంబర్ '1933' తోపాటు ఈ-మెయిల్ ఐడి ఇన్ఫో.ఎన్‌సిబిమనస్ ఎటిడిరేట్ జి.ఎ.ఇన్.ను కేంద్రమంత్రి ప్రారంభించారు. ఈ హెల్ప్‌లైన్ నంబరును ప్రజలు ఉపయోగించుకుని అక్రమ మాదకద్రవ్యాల గురించిన సమాచారాన్ని ఎన్‌సిబి అధికారులకు అందించవచ్చని, అలాగే సదరు ఈ మెయిల్ ఐడి ద్వారా తమకు తెలిసిన సమాచారాన్ని నమోదు చేయవచ్చని ఆయన వివరించారు. అక్రమ మాదక ద్రవ్యాల వ్యాపారం ద్వారా వచ్చే సొమ్ము పాటనతోపాటు అక్రమ మాదకద్రవ్యాల వ్యాపారమంతా మాదకద్రవ్య ఉగ్రవాదంగా తయారై దేశ భద్రతకే పెనుముప్పుగా తయారయిందని కేంద్రమంత్రి అన్నారు. మాదక ద్రవ్యాలను ఉపయోగించే వారిని పట్టుకోవడమే కాకుండా మాదకద్రవ్యాల పూర్తి నెట్‌వర్క్‌ను ఛేదించడమే అన్నిరకాల మాదకద్రవ్యాల నిరోధక సంస్థలు తమ లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. మన దేశంలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాలను ఏ రూపంలోనూ అనుమతించే ప్రసక్తేలేదని, అలాగే అక్రమ మాదకద్రవ్యాల రవాణా కోసం దేశ సరిహద్దులను ఏ రకంగానూ ఉపయోగించుకునేందుకు అవకాశం ఉండకుండా మాదకద్రవ్యాల నిరోధకసంస్థ (ఎన్‌సిబి) అధికారులు అప్రమత్తంగా ఉండాలని కేంద్రమంత్రి అమిత్‌షా అన్నారు. అక్రమ మాదకద్రవ్యాల సరఫరా చైన్‌ను ధ్వంసం చేయడానికి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ కఠినంగా ఉండాలని, అలాగే అక్రమ మాదక ద్రవ్యాలసరఫరాను అడ్డుకునేందుకు భూ, వాయు, జలమార్గాలను తనిఖీ చేయాలన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గత పదేళ్ల కాలంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పటిష్టంగా పోరాటం చేస్తున్నదని, అందుకోసం నిర్మాణాత్మక, సంస్థాగతం, సమాచారపరంగా సంస్కరణలు చేపట్టిందని కేంద్రమంత్రి అమిత్‌షా అన్నారు. మాదకద్రవ్యాల వ్యతిరేక సంస్థలకు, వాటి అధికారయంత్రాంగానికి మాదకద్రవ్యాల నిరోధక సమస్యను తీసుకున్నారో లేదో ప్రాథమికంగా గుర్తించే దుకు త్వరలో కిట్లను ప్రభుత్వం సమకూర్చనున్నదని, తద్వారా ఆయా సంస్థలు సులభంగా కేసులు నమోదు చేసే అవకాశం కలుగుతుందని కేంద్రమంత్రి అన్నారు.

# బిన్‌లాడెన్ సన్నిహిత నేత పాక్‌లో అరెస్ట్



**ఇస్లామాబాద్, జులై 19:** పాకిస్తాన్ కౌంటర్ టెర్రర్ టీమ్ అధికారులు అల్‌ఖైదా నాయకుడిని అరెస్టుచేశారు. ఒసామా బిన్ లాడెన్‌కు అత్యంత విధేయుడిగా కొనసాగిన అమిన్ ఉల్ హఖ్‌ను అరెస్టుచేసినట్లు ప్రకటించారు. 9/11 దాడుల్లో కూడా బిన్ లాడెన్‌కు కీలకంగా పనిచేసి మాస్టర్‌మైండ్‌గా వ్యవహరించినట్లు చెపుతున్నారు. అల్‌ఖైదాకు సంబంధించి అనేక సంవత్సరాల తర్వాత మొట్టమొదటి సారిగా పాక్ సిటిడి విభాగం అరెస్టుచేసిందని తెలుస్తోంది. అయితే పాకిస్తాన్‌లోని అనేక ప్రభుత్వ వ్యవస్థలు, సంస్థలపై దాడులు విధ్వంసాలకు కుట్రలు పన్నినట్లు సిటిడి అధికారులు వెల్లడించారు. అయితే ఎక్కడ, ఎంతమోతాదులో విధ్వంసానికి కుట్రలు చేస్తున్నది వివరాలు అందించలేదు. నిఘా ఏజెన్సీలతో కలిసి సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో అమిన్ ఉల్ హఖ్‌ను అరెస్టుచేసింది. అల్‌ఖైదాలో ఇపుడు సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్నట్లు పాక్ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఆతని పేరు ఐక్యరాజ్యసమితి నిషేధిత ఉగ్రవాదుల జాబితాలో కూడా చేర్చింది. పాక్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ నుంచి మాత్రం ఎలాంటి అధికారిక ధృవీకరణ రాలేదు. బిన్‌లాడెన్‌కు సెక్యూరిటీ కోఆర్డినేటర్‌గా వ్యవహరించినట్లు సిటిడి అధికారులు దర్యాప్తులో తేల్చారు. తాలిబన్ గ్రూపులు, అల్‌ఖైదా బిన్ లాడెన్ వ్యూ హాల్లో కీలకంగా పనిచేసారు. ఆయుధ సరఫరా, అమ్మకాలు వంటివికూడా నిర్వహించినట్లు తేలింది. 2011లో బిన్ లాడెన్‌ను హతమార్చిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌లోని ఉత్తర ప్రాంత నగరం అబొట్టాబాద్‌లో నక్కి ఉన్న బిన్‌లాడెన్‌ను నిష్ణాతులైన సైనిక బృందం ప్రత్యేక విమానాల్లో వచ్చి మరీ దాడులు నిర్వహించి హత్య చేసింది.

# జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి సన్నాహాలు

**25వేల మంది కార్యకర్తలతో నేడు అమిత్‌షా సమావేశం**

**రాంచి, జులై 19:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి రంగం సిద్ధంచేస్తోంది. సుమారు 25వేల మంది బిజెపి కార్యకర్తలతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈశనివారం రోజంతా సమావేశం నిర్వహిస్తున్నారు. రాష్ట్రవర్కింగ్ కమిటీ సమావేశంతోపాటు కార్యకర్తల సమావేశం కూడా ఆదేరోజు పూర్తిచేయాలనినిర్ణయించారు. బిజెపి నేతల వివరాలప్రకారం అమిత్‌షా పర్యటన పార్టీ కార్యకర్తల్లో మరింత నైతిక స్థైర్యం పెంచుతుందని చెపుతున్నారు. బిర్సాముండా ఎయిర్‌పోర్టులో బిఎస్ఎఫ్ విమానంలో అమిత్‌షా అక్కడకు చేరుకుంటారు. ప్రభాత్ తారా మైదాన్‌లో ఏర్పాటుచేసే సమావేశానికి నేరుగా వెళతారు. సీనియర్ బిజెపి నాయకులు, పార్టీ ప్రముఖులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పార్టీకేంద్ర కార్యాలయంలో సమావేశం అవుతారు. లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన తర్వాత మొట్టమొదటిసారి అమిత్‌షా జార్ఖండ్ పర్యటనకు వస్తున్నారు. అలాగే ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ జైలు నుంచి విడుదలయి ప్రభుత్వం ఏర్పాటుచేసిన తర్వాత కూడా అమిత్‌షా తొలిసారి పర్యటనకు వస్తున్నారు. జార్ఖండ్‌లోని ఐదు గిరిజన స్థానాలను లోక్‌సభ ఎన్నికల్లో కోల్పోవడంపై బిజెపి శ్రేణుల్లో నైరాశ్యం నెలకొంది. ఇపుడు అమిత్‌షా పర్యటనతో ఆపార్టీశ్రేణుల్లోకూడా పూర్తి విశ్వాసం నింపుతుందని పార్టీ కేడర్ చెపుతోంది. అలాగే బిజెపి జాతీయ అధ్యక్షుడు కూడా కీలక నాయకులతో సమావేశం అవుతారని చెపుతున్నారు. అలాగే పార్టీ నిర్మాణక్రమం మరింతగా పటిష్టపరిచేందుకు జెపినడ్డాకూడా సమావేశాలు నిర్వహిస్తారని చెపుతున్నారు. జార్ఖండ్‌లోని 81 నియోజకవర్గాల్లో బిజెపి కేడర్‌కు మరింతగా పట్టు పెరుగుతుందని చెపుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 37స్థానాలనుంచి 25 స్థానాలకు పడిపోయింది. జెఎంఎం 30స్థానాలు గెలిచి కాంగ్రెస్ 16 స్థానాలు, ఆర్జేడీ ఒకస్థానంతో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సంఖ్య 11నుంచి ఎనిమిదికి పడిపోయింది. జెఎంఎం మూడు, కాంగ్రెస్ రెండు, ఎజెఎస్‌యు ఒకస్థానం గెలిచాయి. అప్పటి ముఖ్యమంత్రి రఘుబర్‌దాస్‌ను రాష్ట్ర నాయకుడిగా ప్రజలు గుర్తించలేదు. గిరిజన నాయకుడు బాబూలాల్‌మరాండిని రాష్ట్ర బిజెపి ఛీఫ్‌గా నియమించారు. ఇపుడు గిరిజనేతను నియమించడంద్వారా రాష్ట్రంలో గిరిజన ఓటు బ్యాంకును మరింత పటిష్టం చేసుకున్నట్లు తెలుస్తోంది.

# మీ నెక్‌బ్యాండ్ ఏది? ఇదేమైనా ఫ్యాషన్ పెరేడా!

## న్యాయవాదిపై చీఫ్‌జస్టిస్ ఫైర్



**న్యూఢిల్లీ,జులై 19:** కోర్టు హాలులోకి ఒక న్యాయవాది నెక్‌బ్యాండ్ లేకుండా రావడంపై చీఫ్‌జస్టిస్ మండిపడ్డారు. నెక్‌బాండ్లు అనేవి న్యాయవాదుల సాంప్రదాయ ధారణలో కీలకంగా ఉంటాయి. వీటితోపాటు వారు తెల్లప్యాంటు విధిగా నల్లకోటు కూడా ధరించాల్సి ఉంటుంది. ఈ న్యాయవాది ఒక కూల్చివేతకు సంబంధించి పిటిషన్‌పై మాట్లాడాలని ప్రయత్నించారు. ఇది అత్యవసరమని కూడా చెప్పారు. చీఫ్‌జస్టిస్ వైవిచంద్రచూడ్ ఇదే సందర్భంలో ఆతని వస్త్రధారణను ప్రశ్నించారు. ఒక ఇమెయిల్ పంపించండి. మీ నెక్‌బ్యాండ్ ఏది ఎక్కడ? ఇక్కడ ఏదైనా ఫ్యాషన్ పెరేడ్ జరుగుతోందా అని ప్రశ్నించారు. మీరు సరైన వస్త్రధారణలో రాకుంటే మీ పిటిషన్లు విచారించలేమని చీఫ్‌జస్టిస్ సీరియస్‌గా చెప్పడంతో న్యాయవాది ఖంగుతిన్నారు. న్యాయవాదుల వస్త్రధారణకు సంబంధించి బార్‌కౌన్సిల్ డ్రెస్‌కోడ్ విడుదల చేసింది. కోర్టులకు హాజరయ్యే న్యాయవాదులు విధిగా డ్రెస్‌కోడ్ పాటించాలని సూచించారు. బటన్లతో ఉన్న బ్లాక్‌కోట్; బ్లాక్‌షేర్వాని వైట్ బాండ్స్ వంటివివాటితోపాటు అడ్వకేట్ గౌన్లు కూడా విధిగా ధరించాలి. నల్లటి బ్లాక్ ఓపెన్‌బ్రెస్ట్‌కోట్‌తోపాటు తెల్ల షర్టు, వైట్ కాలర్ స్టిఫ్ లేదా సుతిమెత్తని కాలర్‌తో ఉండాలి. విధిగా ఈ దుస్తులు పాటించాలి. సుప్రీంకోర్టు, హైకోర్టు, జిల్లాకోర్టులు, సెషన్స్‌కోర్టులు, సిటీ సివిల్‌కోర్టులు మినహాయించి ఇతర కోర్టుల్లో నెక్‌బాండ్లకు బదులు నల్ల టై వినియోగించవచ్చని సూచిస్తోంది. ఇక మహిళా న్యాయవాదులకు నల్లరంగు పొడుగుచేతుల జాకెట్,పటిష్టమైన తెల్లకాలర్, వైట్ బాండ్లతో ఉండాలి. వారుకూడా అడ్వకేట్ గౌన్లను విధిగా ధరించాలి. పంజాబి దుస్తులు, చురీదార్ కుర్తా, సల్వార్ కుత్తా దుప్పట్టా ఉన్నా లేకున్నా తెలుపు, లేదా నలుపు రంగుల్లో ఉండాలి. లేదా సాంప్రదాయ దుస్తులు ధరించినా నల్లకోటు, నెక్‌బాండ్లు విదిగా ధరించాల్సి ఉంటుంది.

# బ్యాంకుల్లో ప్రభుత్వ వాటా కుదింపుపై ఉభయసభల్లో చర్చకు అజెండా

## 51% తగ్గకుండానే ఆనాడు 12 బ్యాంకుల విలీనం: జైరామ్ రమేష్



**న్యూఢిల్లీ, జులై 19:** ప్రభుత్వరంగ బ్యాంకుల్లో కేంద్రం తన వాటాను తగ్గించుకోవడంపై కాంగ్రెస్ పార్టీ బడ్జెట్‌సమావేశాల్లోప్రభుత్వాన్ని నిలదీయాలని నిర్ణయించింది. 12 ప్రభుత్వరంగ బ్యాంకుల్లో తన వాటాను 51శాతం కంటే తక్కువకు కుదించుకోవడంపై కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది., గడచిన ఏడేళ్లుగా ప్రభుత్వరంగ బ్యాంకింగ్ వ్యవస్థలో విలీనాలు విరివిగా జరిగాయని, ఆనాడు కేంద్ర ప్రభుత్వ వాటాను 51శాతం కంటే తక్కువకాకుండాచూస్తామన్న హామీతోనే అంగీకరించినట్లు పార్టీనేతలు చెపుతున్నారు. 55 ఏళ్ల క్రితం ఆనాడుప్రధానమంత్రి ఇందిరాగాంధీ 14 బ్యాంకులను ప్రభుత్వరంగంలోకి జాతీయకరణ చేసారని భారత ఆర్థికరంగంలో ఇదొక చెప్పుకోదగిన ఘట్టంగా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి జైరామ్‌రమేష్ అన్నారు. బ్యాంకుల జాతీయకరణ వల్లనే వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిరంగాలు ఇతరప్రాధాన్యతా రంగాలు నేడు ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయగలుగుతున్నాయన్నారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సంక్షోభాల్లోకూడా భారత్‌లో ఆర్థికవ్యవస్థ సజావుగా కొనసాగడం ఈఆర్థిక సంస్కరణల ప్రభావమేనన్నారు. గడచిన ఏడేళ్లలో ప్రభుత్వరంగ బ్యాంకింగ్ వ్యవస్థల్లో అనేక విలీనాలు చోటుచేసుకున్నాయి. యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్‌ను పంజాబ్‌నేషనల్ బ్యాంకులో విలీనంచేసారు. సిడికేట్ బ్యాంకును కెనరా బ్యాంక్‌లోను, అలహాబాద్ బ్యాంకును ఇండియన్ బ్యాంకులోను, యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆంధ్రాబ్యాంకు, కార్పొరేషన్ బ్యాంకును విలీనాలుచేసారు. విజయాబ్యాంకు, దేనా బ్యాంకులను బ్యాంక్ ఆఫ్ బరోడా విలీనం చేసింది. ఇవికాకుండా స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్ అండ్ జైపూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, భారతీయ మహిళా బ్యాంకులను భారతీయ స్టేట్ బ్యాంకు విలీనంచేసుకుంది. ఆనాడు ఈ విలీనాలను కేంద్ర ప్రభుత్వ వాటా 51శాతానికి తగ్గదంటేనే విపక్షాలు అంగీకరించాయన్నారు. 12 ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఇపుడు మరింతగా వాటాను కుదించుకునేందుకు కేంద్రం యోచిస్తోందని దీనివల్ల ఆర్థికరంగంలో మరింతగా కష్టకాలం ఎదురవుతుందన్నారు. 1969 జులైలో బ్యాంకుల జాతీయకరణ చరిత్రాత్మక ఘట్టంగా నిలిచిందని, రాజకీయ పార్టీలు ఆనాడు భారతీయ జన్‌సంఘ్ వంటివి తీవ్రంగా వ్యతిరేకించినా ఐదునెలల్లోపే జన్‌సంఘ్ మళ్లీ విదేశీ బ్యాంకులను కూడా జాతీయం చేయాలని డిమాండ్‌చేసిందని జైరామ్ రమేష్ గుర్తుచేసారు.

# నేర విచారణ నుంచి గవర్నర్ల రక్షణకు సుప్రీం కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ, జులై 19:** పశ్చిమబెంగాల్ గవర్నర్‌పై ఇటీవల ఓ మహిళ లైంగిక వేధింపుల ఆరోపణలు చేయడం తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరడంతో అత్యున్నత న్యాయస్థానం తాజాగా కీలక నిర్ణం తీసుకుంది. నేర విచారణ నుంచి గవర్నర్‌కు మినహాయింపు కల్పించే ఆర్టికల్ 361 రాజ్యాంగ నిబంధనను పరిశీలించేందుకు అంగీకరించింది. బెంగాల్ గవర్నర్ సివి ఆనంద్‌బోస్ తనను లైంగిక వేధింపులకు గురిచేశారంటూ అక్కడి రాజ్‌భవన్‌లో తాత్కాలిక సిబ్బంది పని చేస్తున్న ఓ మహిళ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన బాధిత మహిళ గవర్నర్లకు రక్షణ కల్పించే రాజ్యాంగంలోని 361వ అదికరణంపై న్యాయ సమీక్ష చేయాలని అభ్యర్థించారు. నేర విచారణ నుంచి మినహాయింపు ఇచ్చే విషయంలో నిర్దిష్ట మార్గదర్శకాలను రూపొందించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇందుకు అంగీకరించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై తమ స్పందన తెలియజేయాలంటూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అలాగే ఈ అంశంలో తమకు కోర్టు సాయం చేయాలని అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణిని కోరింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 361 కింద రాష్ట్రపతి లేదా గవర్నర్ తన అధికారాలు, విధులను నిర్వర్తించే విషయంలో ఏ కోర్టుకు జవాబుదారీగా ఉండరు. ఉద్యోగం విషయంలో ప్రయోజనాలు చేకూర్చుతానన్న నెపంతో గవర్నర్ ఆనంద్‌బోస్ తనను పలుమార్లు వేధించారని ఈ యేడాది మే నెలలో బాధితురాలు పోలీసులు ఫిర్యాదు చేశారు. ఈ ఆరోపణలను గవర్నర్ కార్యాలయం ఖండించింది. ఎన్నికల వేళ ప్రభుత్వం తనపై ఇలాంటి కుట్రలు పన్నుతోందని గవర్నర్ మండిపడ్డారు.

# కిడ్నీరాకెట్‌ను బట్టబయలు చేసిన ఢిల్లీ క్రైమ్‌పోలీస్

## ఐదు రాష్ట్రాలకు విస్తరించిన మాఫియా

## ఏడుగురిని అరెస్టు చేసి లాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లు స్వాధీనం



**న్యూఢిల్లీ,జులై 19:** ఢిల్లీపోలీస్‌క్రైమ్‌బ్రాంచ్ ఐదు రాష్ట్రాల్లో కొనసాగుతున్న కిడ్నీరాకెట్‌ను ఛేదించారు. బంగ్లాదేశీయులను ఊరిస్తూ వారి కిడ్నీలను కొనుగోలుచేస్తు అవసరమైన వారికి భారీ ధరలకు విక్రయిస్తున్న ముఠాను గుర్తించి అరెస్టు చేసారు. ఈ ముఠాకు చెందిన ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఢిల్లీక్రైమ్ పోలీసులు చెప్పారు. వారిలో ముగ్గురు బంగ్లాదేశీయులు కూడా ఉన్నారు. ఢిల్లీ, ఎన్సీఆర్, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో ఈ మాఫియా పెద్ద ఎత్తున విస్తరించింది. నిందితులనుంచి అనేక సెల్‌ఫోన్లు, లాప్‌టాప్‌లు, సిమ్‌కార్డులు, నగదు అందుకు సంబంధించినపత్రాలు అన్నింటినీ స్వాధీనంచేసుకున్నారు. బంగ్లాదేశ్‌కు చెందిన అంతగా చదువులేని వారిని ఈ ప్రలోభాలకు గురిచేస్తారు. వారినుంచి నాలుగైదు లక్షలకు కిడ్నీలను కొనుగోలుచేస్తారు. కొన్నిసార్లు అయితే వారికి ఉద్యోగాలు కూడా కల్పిస్తామని హామీలిస్తారు. వెంటనే వారిచేత పత్రాలపై సంతకాలుచేయించుకుని వారినుంచి కిడ్నీలను సేకరిస్తారు. వాటిని తిరిగి అవసరమైన బాధితులకు 20 నుంచి 30 లక్షలరూపాయలకు విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ గ్యాంగ్‌లోనే ప్రముఖంగా నోయిడా ఆసుపత్రికి చెందిన ఒక కన్సల్టెంట్ షర్జన్ డా.విజయకుమారి కూడా ఉన్నారు. ఆమె అక్రమ కిడ్నీ సర్జరీలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. బంగ్లాదేశీయులకు చెందిన ఒకగ్రూపు నిర్వహిస్తున్న ఈ అక్రమ లావాదేవీ లసమాచారం అందడంతో ఢిల్లీలోని జోసాలా విహార్‌లో దాడులునిర్వహించారు. రస్సెల్, రాకాన్, సుమన్‌మియాన్; రాతేష్‌పాల్‌లను అరెస్టుచేసి మొత్తం కూపీ లాగారు. ప్రతి కిడ్నీమార్పిడికి డా.కుమారి రెండులక్షల రూపాయలు చొప్పున వసూలుచేసారని చెప్పారు. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స అనేది అత్యంత సంక్లిష్టమైన వైద్యవిధానం కిడ్నీవ్యాధులతో అంతులేని బాధతో సతమతం అవుతున్న వారు ఇక కిడ్నీ మార్పిడి చికిత్సకే ప్రాధాన్యతనిస్తారు. తమ సమీపబంధువులనుంచి కిడ్నీలను విరాళంగా ఇచ్చే విధాన ఒకటూడా ఉంది. బంధువులు కాని వారినుంచి కిడ్నీలు సేకరిస్తే సంబంధిత అధికారిక కమిటీనుంచి ధృవీకరణ పొందాలి. వారిలో ఉన్న బలహీనతలను సొమ్ముచేసుకుంటూ వారికి ఎక్కువ ఎరవేసి మరింత ప్రలోభాలకు గురిచేసి కిడ్నీలు అక్రమంగా సేకరించి వాటిని అత్యధిక ధరలకు విక్రయిస్తున్నట్లు అధికారులు దర్యాప్తులో తేల్చారు.

# బిల్కిస్‌బానో కేసులో దోషుల పిటిషన్ కొట్టేసిన 'సుప్రీం'

**న్యూఢిల్లీ, జులై 19:** బిల్కిస్ బానో కేసులో ఇద్దరు దోషుల పిటిషన్‌ను సుప్రీం కొట్టివేసింది. రెమిషన్ వచ్చే వరకు తమకు బెయిల్ మంజూరుచేయాల్సిందిగా దోషులు సుప్రీంను ఆశ్రయించారు. కాగా అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం ఈ పిటిషన్‌ను నిరాకరించింది. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, సంజయ్ కుమార్‌ల తో కూడిన ధర్మాసనం దీనిని పూర్తిగా తప్పుడు పిటిషన్‌గా పేర్కొంది. కోర్టులోని ఒక బెంచ్ జారీ చేసిన ఆర్డర్‌పై మరొక బెంచ్ ఎలా అప్పీల్ చేస్తారని ప్రశ్నించింది. కాగా దోషులు రాధేశ్యామ్‌భగవాన్‌దాస్ షా, రాజుభాయ్ బాబూలాల్ సోనీ పిటిషన్‌ను ఉపసంహరించుకో వడానికి అనుమతి కోరగా దానికి బెంచ్ అనుమతించింది. షా మధ్యంతర బెయిల్ కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు. 2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో పెద్దఎత్తున చోటుచేసుకున్న మతపరమైన అల్లర్లలో బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురు సభ్యులు హత్యకు గురయ్యారు. 5 నెలల గర్భిణిగా ఉన్న బానోపై దుండగులు సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం 2008లో యావజ్జీవ కారాగార శిక్షవిధించింది. 14 ఏళ్లుగా శిక్ష అనుభవిస్తున్నవారికి 2022లో గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. దీంతో 2002 ఆగస్టు 15న వారంతా జైలు నుంచి అధికారుల వద్ద లొంగిపోవాలని ఆదేశించింది.

## బంగ్లాదేశ్‌లో చెలరేగిన హింస

# 39 మంది మృతి, వేలమందికి గాయాలు!



**ఢాకా, జులై19:** బంగ్లాదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్వాతంత్ర్య సమరయోధుల కోటా రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఈ హింసలో ఇప్పటి వరకు 39 మంది ఆందోళనకారులు మరణించారు. మరో 2,500మందికి పైగా గాయపడ్డారు. ఒక్కరోజు 19 మంది ఆందోళనకారులు మరణించినట్లు అక్కడి అధికారులు తెలిపారు. బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కోసం 1971లో జరిగిన యుద్ధంలో మరణించిన వారి వారసులకు ప్రభుత్వ ఉద్యోగ రిజర్వేషన్‌లలో 30శాతం కోటా కల్పిస్తున్నారు. అయితే ఇప్పటికైనా ఈ పద్ధతిని మార్చి ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు ఇవ్వాలని అక్కడి వర్సిటీల విద్యార్థులు ప్రజలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆందోళనకారులు రెండు బస్సులకు నిప్పుపెట్టారు. ఆందోళనకారులు హింసాత్మకంగా మారడంతో పోలీసులు రబ్బరు బుల్లెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగించారు. కొన్ని చోట్ల అధికార అవామీ లీగ్ విద్యార్థిసంఘం నాయకులు.. ఆందోళనకారులను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఘర్షణలు జరిగాయి. రాంపురా ప్రాంతంలోని టెలివిజన్ భవన్‌లో మీడియా ప్రతినిధులతో సహా చాలా మంది చిక్కుకుపోయారు. పరిస్థితి అదుపు తప్పడంతో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా పరిస్థితి సమీక్షించారు. భద్రతా బలగాలను రంగంలోకి దించారు. దేశవ్యాప్తంగా భద్రత కట్టుదిట్టం చేశారు. విద్యాసంస్థలు, మదర్సాలను మూసివేయాలని, మెట్రో రైల్‌సేవలను నిలిపివేయాలని, తదుపరి ఆదేశాలు వచ్చేవరకు తెరవద్దని అధికారులు ఆదేశించారు. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో బంగ్లాదేశ్‌లో నెలకొన్న కల్లోల పరిస్థితులపై భారత ప్రభుత్వం స్పందించింది. అక్కడున్న భారతీయులంతా సురక్షితమేనని ప్రకటించింది.


# మహారాష్ట్ర ఎన్నికల్లో షిండే సర్కారును సాగనంపుతాం

## కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్



**ముంబై, జులై 19:** మహా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుత అవినీతి సర్కారును ప్రజలు సాగనంపుతారని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ అన్నారు. ఎంవిఎ ప్రభుత్వానికి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు పట్టం కడతారని, అవినీతి కాషాయ సర్కారును మట్టి కరిపించేందుకు తాము దృఢ నిశ్చయంతో పనిచేస్తామని చెప్పారు. తాము కలిసికట్టుగా పోరాడుతూ ప్రజల వాణిని వినిపిస్తామని అన్నారు. పార్టీ పటిష్టత కోసం శుక్రవారం జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నేతలందరూ సుహృద్భావ వాతావరణంలో చర్చించారని తెలిపారు. ఎన్నికల సన్నద్ధత కోసం జరిగిన భేటీలో మహారాష్ట్రలో అవినీతి సర్కార్‌ను పారదోలేందుకు పార్టీ శ్రేణుల్లో ఎన్నడూలేని ఉత్సాహం కనిపించిందని ఆయన అన్నారు. మహారాష్ట్రలో ఎంవిఎ సర్కార్ కొలువు తీరడం ఖాయమని కెసి వేణుగోపాల్ విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసి ప్రజా సమస్యలపై పోరాటం తీవ్రతరం చేస్తామని చెప్పారు. ఏక్‌నాథ్ షిండే సర్కార్ సహజసిద్ధమైన ప్రభుత్వం కాదని, రానున్న ఎన్నికల్లో షిండే సర్కార్‌కు నూకలు చెల్లుతాయని, ఎంవిఎ ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని కెసి వేణుగోపాల్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రపంచవ్యాప్తంగా 8% పెరగనున్న విద్యుత్ డిమాండ్



**న్యూఢిల్లీ, జులై 19:** విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతున్నందున ఈ ఏడాది దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ ఎనిమిదిశాతం పెరగవచ్చని అంతర్జాతీయ విద్యుత్‌ఏజెన్సీ (ఐఇఎ) వెల్లడించింది. తీవ్రస్థాయిలో వడగాడ్పులు, టెక్నాలజీ వినియోగం పెరగడంతో అనూహ్యంగా విద్యుత్ డిమాండ్‌పెరిగిందని సంస్థ వెల్లడించింది. వీటికి తోడు విద్యుత్ వాహన వినియోగంలో పెరుగుదల, హీట్‌పంపుల వినియోగంలోకి మరింతగా రావడం వంటివి విద్యుత్ డిమాండ్‌ను పెంచుతున్నట్లు అంతర్జాతీయ సంస్థ అంచనా వేసింది. అదే సమయంలో పునరుత్పత్తి ఇంధన విభాగం కూడా శరవేగంగా ఉత్పత్తి పెంచుకుంటున్నదని, సోలార్ పివిలతో ఉత్పత్తి కొత్తరికార్డులు నమోదుచేస్తున్నట్లు గుర్తించింది. 2024లో ప్రపంచ వ్యాప్తంగా నాలుగుశాతం విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని అదే క్రమంలో 2023లో 2.5శాతం ఉందని అంతర్జాతీయ ఏజెన్సీ మధ్యంతర నివేదికలో ప్రస్తావించింది. 2007 తర్వాత అత్యంత భారీగా విద్యుత్ డిమాండ్ పెరగడం ఇదే మొదటిసారి అని తెలిపింది. ఈ రెండేళ్లలోను పునరుత్పత్తి విద్యుత్ వనరులు శరవేగంగా పెరిగాయని, 2023లో 30శాతంగా ఉన్న ఈ పునరుత్పత్తి విభాగం 2025 నాటికి 35 శాతానికి పెరుగుతుందని అంచనావేసింది. ఒక్క సౌరవిద్యుత్ విభాగమే 2025 ప్రపంచ డిమాండ్‌ను పరిష్కరించగలదని చెపుతున్నది. దీనివల్ల ప్రపంచ వ్యాప్తంగా కర్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గించే పరిస్థితి వస్తుందని, 2024 కంటే 2025లో మరింతగా తగ్గుతాయని కూడా అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీ వివరించింది. చైనాలో ఇపుడు హైడ్రో విద్యుత్ ఉత్పత్తిపై ఫోకస్ పెంచడంతో డిమాండ్ గణనీయంగా తగ్గుతుందని అలాగే అమెరికాలో కూడా మూడుశాతంగా ఉందని, యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా విద్యుత్ డిమాండ్‌లో కొంత రికవరీ ఉంటుందని అంచనావేసింది. కృత్రిమ మేథ అమలుతో డేటా సెంటర్లలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతున్నట్లు ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ విశ్లేషించింది.

# ట్రైనీ ఐఎఎస్ పూజా ఖేద్కర్‌పై కేసు నమోదు, యుపిఎస్సీ అభ్యర్థిత్వం రద్దు?




**ముంబయి, జులై 19:** వివాదాస్పద ట్రైనీ ఐఎఎస్ పూజా ఖేద్కర్‌కు గట్టి షాక్ తగిలింది. ఆమె వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేసిన యూపిఎస్సీ కఠిన చర్యలకు ఉపక్రమించింది. నకిలీ పత్రాలు సమర్పించి మోసానికి పాల్పడ టంపై కేసు నమోదు చేసింది. అంతేకాకుండా ఆమె యూపిఎస్సీ అభ్యర్థిత్వం రద్దుతో పాటు భవిష్యత్తులో మళ్లీ నియామక పరీక్షలు రాయకుండా డిబార్ చేసేందుకు రంగం సిద్ధం చేసేలా షోకాజ్ నోటీసులు ఇచ్చింది. అధికార దుర్వినియోగం, యూపిఎస్సీకి తప్పుడు అఫిడవిట్ సమర్పించారన్న ఆరోపణలతో పలు వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన పూజా ఖేద్కర్ అనుచిత ప్రవర్తనపై సమగ్ర దర్యాప్తు చేపట్టినట్లు యూపిఎస్సీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. యూపిఎస్సీ పరీక్ష నిబంధనల్ని అతిక్రమించేలా ఆమె నకిలీ పత్రాలతో పరీక్షను క్లియర్ చేసినట్లు గుర్తించామని తెలిపింది. ఆమె తన పేరు, తల్లిదండ్రులపేర్లు, ఫొటోగ్రాఫ్, సంతకం, ఈమెయిల్ ఐడి, మొబైల్ నంబర్,అడ్రస్‌కు సంబంధించిన పత్రాలనీ మార్చడం మోసపూరిత ప్రయత్నాలకు పాల్పడ్డారని యూపిఎస్సీ పేర్కొంది.

# పారిశ్రామిక అభివృద్ధిలో బిసిలకు భాగస్వామ్యం

## - పరిశ్రమల శాఖ కమిషనర్‌ను కలిసిన బిసి సంక్షేమ సంఘం నేతలు



కమిషనర్ శ్రీధర్‌ను కలిసిన ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన, తదితరులు

**అమరావతి, జూలై 19, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర పరిశ్రమల శాఖ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన చెరుకూరి శ్రీధర్‌ను శుక్రవారం రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం తరపున అధ్యక్షుడు కేసన శంకరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కేసన మాట్లాడారు. రాష్ట్రంలోని వెనుక బడిన తరగతులవారి పారిశ్రామిక అభివృద్ధి కోసం నూతనంగా రాబోయే పారిశ్రామిక విధానంలో ప్రత్యేక రాయితీలు ప్రవేశపెట్టాలని కోరారు. వెనుకబడిన వారు కూడా రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేలా చేయా ల్సిందిగా కోరామన్నారు. ఈ రాయితీలు ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి ఏవిధంగా వర్తిస్తున్నాయో, అదేవిధంగా వెనుకబడిన తరగతుల వారికి కూడా ప్రత్యేక సబ్‌ప్లాన్ నుంచి నిధులు మంజూరు అయ్యేలా , పారిశ్రామికవాడల్లోని భూమి ధరల్లో కూడా 50శాతం రాయితీ వర్తించే విధంగా అమలు జరిగేలా చూడాల్సిందిగా కోరినట్లు తెలిపారు. దీనికి పరిశ్రమల శాఖ కమిషనర్ సాను కూలంగా స్పందిస్తూ బలహీనవర్గాలైన బిసిలకు భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# ఫేక్ ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి



## - వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యను టిడిపికి ఆపాదించటం సిగ్గుచేటు
## - మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

**అమరావతి, జూలై 19, ప్రభాతవార్త ప్రతినిధి:** ఫేక్ ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి అని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యను టిడిపికి ఆపాదించటం సిగ్గుచేటని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించినా జగన్ మాత్రం తన బుద్ధి మార్చుకోలేదన్నారు. సొంత బాబాయిని చంపి నారాసుర రక్తచరిత్ర అంటూ టిడిపిపై తప్పుడు ప్రచారం చేసిన నేర చరిత్ర జగన్‌ది అని అన్నారు. వినుకొండలో జరిగిన హత్యకు ముఖ్యకారకుడు జగనే అని అన్నారు. వైసిపి హయాంలో హతుడు రషీదన నిందితుడు జిలాని మధ్య జరిగిన గొడవలపై నాడు చర్యలు తీసుకుని ఉంటే నేడు ఈ హత్య జరిగేదా? అని నిలదీశారు. నాడు జగన్ చేసిన పాపానికి మూల్యం ఒక వ్యకినత నిండు ప్రాణం. అన్నారు. వైసిపి హయాంలో జగన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారన్నారు. నాడు ప్రతిపక్ష నేతల్ని బయట తిరగనీయకుండా అడ్డుకున్న పిరికిపంద జగన్ అని అన్నారు. గతంలో రాష్ట్రంలో ఏ సంఘటన జరిగినా బాధిత కుటుంబాలను ప్రతిపక్ష నేతలు పరామర్శించకుండా పోలీసులను అడ్డుపెట్టుకుని జగన్ నియంతృత్వంగా వ్యవహరించారని అన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వ పాలనలో జగన్ స్వేచ్ఛగా తన పర్యటనలు తాను చేసుకుంటున్నారని అన్నారు.

టిడిపి, వైసిపి పాలనకు మధ్య తేడాను ప్రజలు గమనించాలన్నారు.

జగన్ ఇకనైనా శవరాజకీయాలు మానుకోవాలని, లేదంటే ప్రజలే జగన్‌ను శాశ్వతంగా రాజకీయల నుంచి మాన్పిస్తారని అన్నారు.

# అర్జున తపస్సుకు తరలి వచ్చిన జనం - భక్తి పారవశ్యంతో పూజలు

**శ్రీకాళహస్తి, జూలై 19 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా నిర్వహించబడుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్జునతపస్సు కన్నులపండువగా నిర్వహించారు. పట్టణంలో 12 రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో అర్జున తపస్సు నుంచి జనం కార్యక్రమాలుగా మారాయి. శుక్రవారం ఉదయం నుంచి ఆలయం వద్ద ఆదివారం అగ్నిగుండం ప్రవేశించే భక్తులు కంకణాలు ధరిస్తున్నారు. దాంతో పట్టణంలో ఎటు చూసినా పసుపు మయంగా మారింది. జయరామారావు కోనేరు వద్ద అప్పడే పసుపు బట్టలు ధరించి స్నానమాచరిస్తున్న భక్తుల సందడి చోటు చేసుకుంది. అయితే కోనేరులో నీరు లేకపోవటంతో దేవస్థానం ప్రత్యామ్నాయంగా ట్యాంకర్లకు కోళాయిలు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆలయం మైదానంలో నిర్వహించిన అర్జున తపస్సు ఉత్సవానికి తండోపతండాలుగా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్త జనం తరలివచ్చారు. అంతేకాక పట్టణానికి చెందిన వారుకూడా తరలి రావటంతో తిరునాళ్ళ సందడి చోటు చేసుకుంది. అర్జున తపస్సు సందర్భంగా చల్లే నిమ్మకాయల కోసం భక్తులు ప్రతి ఏడాది తిప్పల పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం కూడా నిమ్మకాయల కోసం తిప్పలు పడ్డారు. తోసులాడుకున్నారు. ఉదయం ఆలయం నుంచి అర్చకులు వైష్ణవ కోనేరు నుంచి కలశాన్ని తీసుకొచ్చారు. ముందు పోతురాజు వెళుతుంటే పంబ వాయిద్యాలు, మేళ తాళాలతో ఈ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అర్జునుడు పట్టణంలో ఊరేగింపు జరిపారు. భారత పఠనంలో శుక్రవారం అర్జున తపస్సు ప్రధానాంశంగా వచ్చింది. ఈ అంశాన్ని భారతాన్ని సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో ఏర్పాట్లు చేశారు. ధర్మరాజుల ఆలయ ఆవరణలో అర్జున తపస్సు కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు అర్జునుని విగ్రహాన్ని చక్కగా అలంకరించి అర్జున తపస్సు వద్దకు తీసుకు వచ్చారు. శివార్జునుల పోరాటాన్ని చక్కగా రంగస్థల కళాకారులు ప్రదర్శించారు. అర్జునుని పూర్వజన్మ వృత్తాంతాన్ని భక్తులకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శించారు. శివార్జునుల పోరాటాన్ని ప్రదర్శించిన తరువాత అర్జునుడు తపస్సు కోసం తాటిమానుపై ఎక్కటం అక్కడ శివయ్య కోసం తపస్సు చేయటం జరిగింది. అక్కడ అర్జునుడు తపస్సు చేసిన నిమ్మకాయల్ని భక్తుల మీదకు విసరటం జరిగింది. వీటి కోసం భక్తులు తిప్పలు పడ్డారు. కొందరు గొడుగుల్ని పట్టారు. విభూదితో కలిపిన నిమ్మకాయల్ని తింటే సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కల్గుతుందన్న నమ్మకం.

# రైల్వే సూపర్‌వైజర్ ఒత్తిళ్లతో ట్రాక్‌మెన్ ఆత్మహత్య?

## - డిఆర్‌ఎం కార్యాలయం ఎదుట కార్మికుల ఆందోళన - కార్మిక సమస్యల పరిష్కారానికి చర్యలు



రైల్వే ట్రాక్ మెన్ ఆత్మహత్యపై ఆందోళన చేస్తున్న వారినుద్దేశించి మాట్లాడుతున్న డిఆర్‌ఎం విజయకుమార్

**గుంతకల్లు రైల్వే, జులై 19 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రంలోని ఇంజినీరింగ్ విభాగానికి చెందిన రైలు మార్గాల నిర్వహణ(బ్రాడ్ గేజ్) యస్‌యస్‌ఇ కార్యాలయంలో ట్రాక్ మెన్‌గా పని చేస్తున్న వారి ఓం నారాయణ (28) ఎస్‌ఎస్‌ఇ ఒత్తిళ్లతో మానసిక క్షోభకుగురై ఆత్మహత్యకు పాల్పడినట్లు కార్మికులు ఆరోపిస్తున్నారు. బీహార్‌లోని సమస్తిపూర్‌కు చెందిన హరి ఓం నారాయణ 2019 ఆగస్టు 17న గుంతకల్లులోని పిడబ్ల్యూఐ కార్యాలయంలో ట్రాక్‌మెన్‌గా విధుల్లో చేరాడు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అతనికి డిపో ఇన్‌చార్జ్ పెడుతున్న పనపి ఒత్తిడితో మానసికంగా తీవ్ర ఆందోళన చెందేవాడని కార్మికులు ఆరోపిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతు సిక్ లీవ్‌లో ఉన్న నారాయణ ఈ నెల 15న గుంతకల్లు-మల్లప్ప గేట్ మధ్య కిలోమీటర్ నెంబర్ 361/05 వద్ద రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న జిఆర్‌పి పోలీసులు మృతుడికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతో గుర్తు తెలియని శవంగా కేసు నమోదు చేసి పంచనామా అనంతరం మృతదేహాన్ని ఖననం చేశారు. ఇదిలా ఉండగా, సిక్ లీవ్‌పై వెళ్లి ట్రాక్ మెన్, రైల్వే ఆసుపత్రికి గానీ, విధులకు గానీ హాజరు కాకపోవడం, ఎవరితోనూ అందుబాటులో లేకపోవడంతో ఆందోళన చెందిన సహచరులు హరి ఓం నారాయణ ఆచూకీ కోసం అన్వేషిస్తుండగా, ఈ నెల 15న గుంతకల్లు-మల్లప్పగేట్ రైలు మార్గంలో రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన గుర్తు తెలియని మృతదేహం విషయం తెలుసుకున్న సహచరులు వారివద్ద ఉన్న ఫోటోలను జిఆర్‌పి పోలీసులకు చూపించడం, తాము ఖననం చేసిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఇతనిదేనని వారు తెలపడంతో కార్మికుల్లో ఒక్క సారిగా ఆగ్రహం కట్టలు తెంచుకుంది. దీంతో శుక్రవారం కార్మికులు స్థానిక పిడబ్ల్యూఐ, డిఆర్‌ఎం కార్యాలయం వద్ద నిరసనలు, ఆందోళనలకు దిగారు. ఈ సందర్భంగా డిఆర్‌ఎం విజయ్‌కుమార్, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులతో చర్చలు జరిపారు. క ఆర్మిక సంఘాల ప్రతినిధులు కార్మికులు మ ఆట్లాడుతూ.. సిక్ లీవ్‌పై ఉన్న ట్రాక్‌మెన్ ఆత్మహత్యకు పాల్పడి అయిదు రోజులు అయినా, అతను

ఏమయ్యాడనే విషయం సంబంధిత అధికారులకు సమాచారం లేకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణ ఆత్మహత్యకు కారకులైన బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు.

# రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక

**అనంతపురం, జులై 19 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక అనంతపురం నగరంలోని ఆర్‌ఎఫ్ రోడ్డులోగల శ్రీ లక్ష్మివేంకటేశ్వర దేవస్థానం వేదికగా ఈ నెల 21న ఆదివారం ఉదయం 8 గంటలకు నుంచి నిర్వహించడం జరుగుతుందని అనంతపురం జిల్లా బ్రాహ్మణ సంఘ సమైక్య జిల్లా అధ్యక్షులు ఏఎల్‌ఎన్ శాస్త్రి ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఉదయం 7:30 గంటలకు నమోదు కార్యక్రమం, 9 గంటలకు జ్యోతిప్రజ్వలన, 10 గంటల నుంచి వధువరుల పరిచయ వేదిక ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అదే విధంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం 12:30 గంటలకు భోజన సౌకర్యం కలదన్నారు. ఈ అవకాశాన్ని బ్రాహ్మణ కుటుంబ సభ్యులు ఉపయోగించుకోవాలని కోరారు.

# కేతిరెడ్డి పెద్దారెడ్డిని జిల్లా నుండి బహిష్కరించాలి

## - పెద్దారెడ్డి వల్ల నాకు ప్రాణహాని,
## తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి



**అనంతపురం, జులై 19 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కుతోంది. టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం తన ప్రత్యర్థి అయిన వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై చేసిన ప్రకటన సంచలనంగా మారింది. తనకు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వల్ల ప్రాణహాని ఉందని, పెద్దారెడ్డిని, ఆయన కుమారులను జిల్లా నుంచి బహిష్కరించాలని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి చేసిన ప్రకటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే పంచ ఊడదీసి కొడతానని కూడా ఆయన ఆక్రోశం వ్యక్తం చేశారు. తన ట్రావెల్స్‌పై తనపై పెట్టిన అక్రమ కేసులకు సంబంధించి ఇటీవల కాలంలో డిటిసికి, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా స్పందిన లేదని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాడిపత్రిలో శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ముగిసిన తర్వాత జేసి ప్రభాకర్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఈ నెల 24వ తేదిన అనంతపురం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి వైఎస్ ఆర్‌సిపి ప్రభుత్వంలో రవాణా శాఖ మంత్రిగా ఉన్న పేర్ని నాని, ఐపిఎస్ అధికారి సీతారామాం జి నేయులు, డిటిసిలపై ఫిర్యాదు చేస్తానన్నారు. పోలింగ్ రోజు అల్లర్లలో మేము ఇచ్చిన ఫిర్యాదుపై కేసులు నమోదు చేయలేదని న్యాయం జరిగే వరకు తాను వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి వెళ్లనన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ మురళీకృష్ణ తమను ఇబ్బందులు పెట్టిన కేసులపై విచారణ జరపాలన్నారు.

# రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు: టిడి జనార్ధన్



శుక్రవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు సమావేశంలో టిడి జనార్ధన్ తదితరులు

**అమరావతి, జూలై 19, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ కార్యాలయంలో శుక్రవారం రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్ధన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎపి స్టేట్ ఎక్స్ సర్వీస్‌మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మోటూరి శంకరరావు, జనరల్ సెక్రటరీ వై. రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. వీరితోపాటు సంఘ జిల్లా ఇన్‌చార్జిలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు సుమారు 450 మంది పాల్గొన్నారు. 2004 హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్‌లో ఎక్స్‌సర్వీస్ మెన్ ఉద్యోగుల సమావేశం మొదటి సారి నిర్వహించినట్టు నాడు చంద్రబాబునాయుడు మాకు ప్రజల కోసం పనిచేయాలని సూచించారని అన్నారు. అప్పటి నుంచి టిడిపిపై మాకు అభినంద పెరిగిందని రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు అన్నారు. నేడు కూటమి గెలుపునకు తమ వంతు కృషిచేసినట్టు పేర్కొన్నారు. కావున తమ సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. కేంద్రీయ సైనిక బోర్డులో ఎపి నుంచి ఒక్క రిప్రజెంటేషన్ కానీ, జెసివో కానీ లేరని వెంటనే ఈ సమస్యను సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులకు టిడిపిలో ప్రత్యేక సెల్ ఉండేదని, రాష్ట్ర విభజన తర్వాత నేడు ఆ అవకాశం లేదన్నారు. దీంతో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తావులేకుండా పోయిందన్నారు. దివంగత సిఎం ఎన్టీఆర్ హయాంలో ఎక్స్ సర్వీస్‌మెన్ ఉద్యోగుల కోసం 2శాతం రిజర్వేషన్ కోటాను ఏర్పాటు చేస్తే.. ఆ రిజర్వేషన్ నేడు ఎకనకడా అమలు కావటం లేదన్నారు.

ఆ రిజర్వేషన్‌ను తిరిగి కొనసాగించాలని కోరారు. 191 జీవో ప్రకారం బ్యాక్‌లాగ్ పోస్టులను ఎక్స్‌ఆర్మీ ఉద్యోగులకు కేటాయించాలని కానీ, ఆ జీవో కూడా అమలు కావటం లేదన్నారు.



# కానిస్టేబుల్‌పై దాడి కేసులో నిందితుడు అరెస్టు

**గూడూరు, జులై 19 ప్రభాతవార్త :** కానిస్టేబుల్ పై జరిగిన దాడి కేసులో నిందితున్ని అరెస్టు చేసిన సంఘటన చోటు చేసుకుంది. శుక్రవారం గూడూరు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గూడూరు రూరల్ ఎపోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న స్వామి దాస్ తన విధుల నిమిత్తం గూడూరు సాదుపేటలోని టీ దుకాణానికి తన సహచర కానిస్టేబుల్‌తో కలిసి టీ తాగేందుకు వెళ్లాడు వెనుక భాగం నుండి పశ్చిమ బెంగాల్‌కి చెందిన లల్తు కలిండి అనే యువకుడు కర్రతో దాడి చేయడం జరిగింది. అక్కడ ఉన్న స్థానికులు వెంటనే స్పందించి పట్టుకున్నారు. అనంతరం అతని పై కేసు నమోదు చేసామన్నారు. పోలీస్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ పట్టణ సిఐ పాపా రావు, ఎస్ఐ శ్రీహరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు ఛీకొట్టినా జగన్‌కు సిగ్గురాలేదా?

## - వ్యక్తిగత కక్షలతో రౌడీహత్యను రాజకీయంచేయటానికే జగన్ వినుకొండ పర్యటన
## - జగన్ ఎన్ని డ్రామాలాడినా ప్రజలు నమ్మబోరు :మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్య



**అమరావతి, జూలై 19, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటనక్కల కంటే హీనంగా, రాబంధుల కంటే రాక్షసంగా జగన్‌రెడ్డి తయారయ్యారని రాష్ట్రగనులు, భూగర్భ, ఎక్సైజ్‌శాఖల మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. శుక్రవారం రాత్రి మంత్రి స్పందిస్తూ శవం ఎక్కడ దొరుకుతుందా , ఎపుడు రాజకీయం చేసేద్దామా? అనే ఆలోచనే తప్ప జగన్‌కు, ఆయన పార్టీ ఏరోజూ ప్రజా సమస్యల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వ్యక్తిగత కక్షలతో జరిగిన రౌడీ హత్యను కూడా రాజకీయం చేయాలనుకోవటం సిగ్గుచేటని అన్నారు. గత ఐదేళ్ల పల్నాడులోఎలాంటి భయానక పరిస్థితులు సృష్టించారో ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. అందుకే పల్నాడుప్రాంతంలో జగన్‌రెడ్డి పార్టీని ప్రజలు ఛీతనకరించుకున్నారని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కూడా రాజకీయ రాక్షసతనం చాటుకుంటూనే ఉన్నారని అన్నారు. రాష్ట్రంలోని వ్యవస్థల్ని చక్కబెట్టే ప్రయత్నంలో ఉన్న ప్రభుత్వంపై అభాండాలు వేయటం తప్ప జగన్‌రెడ్డికి మరోపని లేకుండా పోయిందన్నారు. పాతకక్షలతో జరిగిన హత్యను రాజకీయం చేస్తూ, పల్నాడులో అల్లర్లు సృష్టించే యత్నంలో భాగంగానే వినుకొండకు జగన్‌రెడ్డి వెళ్లారన్నారు. ఐదేళ్ల కనీసం ప్రజల్లోకి రాని వ్యక్తి ఈరోజు శవం కన్పించగాన, వాలిపోవటం జగన్ పైశాచికత్వానికి నిదర్శమని మంత్రి పేర్కొన్నారు. ఇదే పల్నాడులో మా బిసి బిడ్డ తోట చంద్రయ్యను వైసిపి నేతలు నడిరోడ్డుపై పీకకోసి చంపారని, కంచర్ల జల్లయ్యను రాళ్లతో కొట్టి చంపేశారన్నారు. వందలాది మందిని హతమార్చారన్నారు. చివరికి ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, బొండా ఉమా, హైకోర్టు లాయర్ పారా కిశోర్‌పై హత్యాయత్నం చేశారని మంత్రి గుర్తుచేశారు. అపుడు కనీసం స్పందించని జగన్ రెడ్డి.. ఇపుడు రాజకీయం కోసం రావటానికి సిగ్గుపడాలన్నారు. తండ్రి శవాన్ని పట్టుకుని పార్టీ పెట్టారని, బాబాయి శవాన్ని అడ్డంపెట్టుకుని అప్పట్లో సిఎం అయ్యారన్నారు.

కోడికత్తి డ్రామా లాడారని, ఇపుడు పాత కక్షలతో జరిగిన రైడీ హత్యను మా ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేయటం సిగ్గుచేటని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. జగన్‌రెడ్డి ఎన్ని డ్రామాలాడినా. ఎన్ని కుట్రలు చేసినా.. ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరన్నారు. కాదని గుర్తుంచుకోవాలని మంత్రి పేర్కొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన శాకంబరి ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, జూలై 19, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ శాకంబరి మాతగా శుక్రవారం దర్శనమిచ్చి భక్తులను అనుగ్రహించింది. పలు రకాల కూరగాయలు, పండ్లు, పూలతో దుర్గమ్మ ఆలయాన్ని చూడముచ్చటగా ముస్తాబు చేశారు. ఆలయ ప్రాంగణంతో పాటు ఉపాలయాల్లో కూడా శాకంబరిగా దుర్గమ్మవారు దర్శనమిచ్చారు. ఈ



రాష్ట్ర గవర్నర్ సతీమణి సమీరా నజీర్ కు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఓ

సందర్భంగా ఉపాలయాల్లోని దేవతా మూర్తులతో



పాటు గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత, శ్రీవిఘ్నేశ్వర స్వామివార్ల ఆలయం, ఘాట్‌రోడ్డులోని శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయంతో పాటు ఆలయమంతా పెద్దఎత్తున కూరగాయల దండలు, పూలదండలు, పండ్లతో కూడిన దండలను అలంకరించారు. ముందుగా వేదపండితులు విఘ్నేశ్వర పూజ, కలశస్థాపన, అంకురార్పణ తదితర క్రతువులను నిర్వహించగా ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు. పూజాదికాలు తరువాత తీర్థ, ప్రసాదాల వితరణ జరిగింది. సాయంత్రం 4 గంటలకు కలశస్థాపన, అగ్ని ప్రతిష్టాపన, మండపారాధన హారతి, మంత్రపుష్పము జరిగాయి. ఆదివారం 23వ తేదీ పౌర్ణమి వరకు ఉత్సవాలు నిర్వహిస్తారు. 20వ తేదీ శనివారం ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణం, మహావిద్యా పారాయణము, హోమములు, సాయంత్రం 5 గంటలకు మూలమంత్ర హవనములు, మండపపూజ, హారతి, మంత్ర పుష్పము, ప్రసాద వితరణ వుంటా యన్నారు. 21వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు సప్తశతీపారాయణము, మహావిద్యా పారాయణము, మరియు హోమము, శాంతి పౌష్టిక హోమములు, మండపపూజ, అనంతరం 9.30 గంటలకు మహాపూర్ణాహుతి, కలశోద్వాశన, మార్జనము, ప్రసాద వితరణము, ఉత్సవ సమాప్తి జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా శాకంబరి ఉత్సవాలు నిర్వహించబోయే మూడు రోజుల పాటు భక్తులకు కదంబం ప్రసాదం అందజేస్తామని ఇఓ తెలిపారు. శుక్రవారం నాడు ఇఓ స్వయంగా భక్తులకు కదంబ ప్రసాదాన్ని పంపిణీ చేశారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే శాకంబరి ఉత్సవ కార్యక్రమాలను భక్తులు పరోక్ష సేవ ద్వారా ఇంటివద్దనుండే ఆన్‌లైన్లో బుక్ చేసుకుని సేవలు, పూజలు, తమ గోత్ర నామాలతో కోరిన రోజున జరిపించుకుని, వెబ్‌సైట్ ద్వారా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. కనకదుర్గమ్మ. ఓఆర్‌జి యూట్యూబ్ చానల్‌లో వీక్షించవచ్చని ఇఓ తెలిపారు. లోకాలన్ని తీవ్రమైన క్షామంతో కొట్టుమిట్టాడుతూ వర్షాలు పడక, ఆహారం దొరకని కష్టకాలంలో ఏమి చేయాలో తెలియని అయోమయ స్థితిలో దుర్గమ్మను అమ్మా! మమ్ములను కరువు బారినుండి కాపాడమని వేడుకున్న భక్తజనాన్ని అనుగ్రహించడానికి దుర్గమ్మవారు తక్షణం ఆహారం అందించే దివ్యానుగ్రహంతో శాకంబరి మాతగా అవతరించిందని త్రిభాషా సహస్రావధాని, ప్రణవ పీఠాధీశులు, బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ వారు ప్రవచనామృతాన్ని భక్తులకు అందించారు. దయాస్వరూపిణి అయిన అమ్మ వారు సత్యం, ధర్మం, న్యాయకార్యాలు చేసేవారిని తక్షణం అనుగ్రహించి ఎల్లవేళలా కాపాడుతుంటారని, వారికెప్పుడు కష్టమొచ్చినా అమ్మా! అని పిలిస్తే పలికే దుర్గమ్మవారి వైభవాన్ని వివరిస్తూ ప్రకృతి స్వరూపిణి అయిన దుర్గమ్మ లోకాలను కాపాడ్డానికి అవతారాలు ఎత్తి దుష్టసంహారం చేసారు.

# తీవ్రంగా గాయపడిన దేశం కార్యకర్తలకు చల్లా పరామర్శ

**పుంగనూరు,జూలై 19 ప్రభాతవార్త:** గురువారం జరిగిన హింసాత్మక ఘటనల్లో వైకాపా మద్దతుదారులు చేసిన రాళ్ళదాడిలో తీవ్రంగా గాయపడిన వారిని దేశం ఇన్‌చార్జి చల్లారామ చంద్రారెడ్డి శుక్రవారం పరామర్శించారు. శుక్రవారం ఉదయం ఆయన రూయలో చికిత్సలోఉన్న అష్రఫ్‌ను పరామర్శించారు. వైకాపా మద్దతు దారులు వేసి రాయి సూటిగా అష్రఫ్ చెవికి తగలడంతో అతని చెవి దారుణంగా దెబ్బ తినింది. అష్రఫ్‌ను పరామర్శించిన చల్లా రామచంద్రారెడ్డి వైద్యాధికారులతో అతని పరిస్థితిని సమీక్షించారు.

అతనితో పాటూ దెబ్బలు తిని, పుంగనూరులో చికిత్సలో ఉన్నవారిని చల్లా

# హెడ్ కానిస్టేబుల్ తల పగలగొట్టిన బెంగాల్ వాసి

## - అక్కడికక్కడే కుప్ప కూలిన కానిస్టేబుల్

**గూడూరు, జులై 19 ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని సాధుపేట సెంటర్‌లో గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న దాసు మరో కానిస్టేబుల్ టీ తాగేందుకు బైకు దిగి నడిచి దుకాణం లోపలికి వస్తుండగా వెనక వైపు నుండి హఠాత్తుగా వచ్చిన లల్తూ కలిండి అనే పశ్చిమ బెంగాల్‌కు చెందిన 24 ఉన్మాది హెడ్ కానిస్టేబుల్ దాసును కర్రతో తలవెనక వైపు కొట్టడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఇది చూసి వెంటనే స్పందించిన పక్కనే ఉన్న కానిస్టేబుల్ స్థానికులు నిందితుడిని పట్టుకొని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టగా నిందితుడు లల్తూ కలిండి పోలీస్ యూనిఫాం చూస్తే సైకోలా మారిపోతాడని తెలిసి పోలీసులు అవాకయ్యారు. కానిస్టేబుల్ పై జరిగిన దాడి ఘటన మొత్తం అక్కడ ఉన్న సిసి కెమెరా రికార్డులో నమోదైంది. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి మూడు బృందాలుగా వెళ్లి నిందితుడిని పట్టుకుని 307 సెక్షన్‌తో కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండుకు తరలించారు.

# గిరిజన మహిళతో విజయసాయి విషయం డైవర్ట్ చేయటానికి జగన్ అష్టకష్టాలు

**- వ్యక్తిగత హత్యలను టిడిపికి అంటగడుతున్నారు - రాజకీయ రాక్షసత్వానికి కేరాఫ్ జగన్‌రెడ్డే**
**- మీడియా సమావేశంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**



శుక్రవారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**అమరావతి, జూలై 19, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి తన ఉనికిని కాపాడుకోవటానికి శవరాజకీయాలకు తెరలేపారని, బాధితుల పరామర్శకు వెళ్లి రాబంధుల్లా ప్రవర్తిస్తున్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. వ్యక్తుల మధ్య జరిగిన హత్యను టిడిపికి రుద్దుతున్నారని అన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో పల్లా మీడియాతో మాట్లాడారు. హత్యా రాజకీయాలకు గకేరాఫ్ జగన్‌రెడ్డి అని, వైఎస్సార్సీ పాలనలోనే ముస్లింపై హత్యలు ఎక్కువగా జరిగాయని తెలిపారు. మోకాలికి బోడిగుండుకు ముడిపెట్టినట్టుగా జగన్‌రెడ్డి మాటలు ఉన్నాయని అన్నారు. జగన్‌రెడ్డి మరోసారి శవరాజకీయాలు అంటే ఏంటో చూపించారని అన్నారు. గత 40 ఏళ్లలో ఏ రోజు కూడా టిడిపి హత్యారాజకీయాలు చేయలేదన్నారు. జగన్‌రెడ్డి బాధిత కుటుంబం వద్దకు వెళ్లింది పరామర్శకు కాదని రాజకీయం చేయటానికి అని అన్నారు. గవర్నర్ ప్రసంగం ఆపుతామని, ఢిల్లీలో ధర్నాలు చేస్తామనటం దేనికి సంకేతం? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి వైఎస్సార్సీ నేతలు అబద్ధాలు, అసత్యాలతో విషం చిమ్ముతున్నారని అన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను తెలుగుదేశం పార్టీకి ముడిపెట్టటం దారణమన్నారు. వ్యక్తిగత కక్షలతో హత్య జరిగితే రాష్ట్రపతి పాలన కోరటం సిగ్గుచేటన్నారు. గిరిజన మహిళతో విజయసాయిరెడ్డి విషయాన్ని డైవర్ట్ చేయటానికి జగన్‌రెడ్డి ఈ హత్యారాజకీయాలకు తెరతీశారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత టిటిడిలో సగం వాటాను తెలంగాణకు ఇచ్చారని, సుమారు 15 మంది కమ్మవారికి మంత్రి పదవులు ఇచ్చారని చెప్పటం.. ఇంగ్లీషు మీడియం తీసి తెలుగు మీడియం పెట్టారని చెప్పటం, ఏదోక రకంగా టిడిపిపై అసత్యాలు అబద్ధాలతో ఫేక్ ప్రచారమే లక్ష్యంగా వైఎస్సార్సీ నేతలు పెట్టుకున్నారని అన్నారు. జగన్‌రెడ్డి ఒక ఫేక్ పర్సన్ అని అన్నారు. ఆయన రాజకీయ రాక్షసత్వానికి ఒక కేరాఫ్ అడ్రస్ అని అన్నారు. రషీద్ హత్యకు జిలాని కారణమని, వారి మధ్య ఏడాదిగా గొడవలు ఉన్నాయన్నారు. ఏడాది క్రితం ఆరోజు ఉన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వద్ద వాళ్ల పంచాయతీ జరిగిందని అన్నారు. ఆ పంచాయతీ తెగకపోవటంతో ఆ కోపంలోనే ఈ హత్య జరిగిందన్నారు. దీన్ని నేడు జగన్‌రెడ్డి హత్యారాజకీయాలకు తెరతీశారన్నారు. ముస్లిం సోదరులకు టిడిపి ఎపుడూ అండగానే ఉందన్నారు. వైఎస్సార్సీ పాలనలోనే ముస్లిం సోదారులపై హత్యలు జరిగాయన్నారు. నంద్యాలలో అబ్దుల్ సలాం అనే వ్యక్తి కుటుంబ సమేతంగా ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. టిడిపి ఎపుడూ ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. జగన్‌రెరడ్డి తన ఉనికిని కాపాడుకోవటానికి శవరాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఎపుడూ కూడా టిడిపి హత్యారాజకీయాలకు దూరంగా ఉంటుందన్నారు. టిడిపి పార్టీ అలాంటి వారిని ఉపేక్షించదని తెలిపారు. హత్యారాజకీయాల్లో ఉంటే వారిపై కఠినంగా ఉంటామన్నారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి ఒక నిర్మాణాత్మకమైన పాత్ర పోషించాలని అన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని ఆయనకు ప్రజలు సిఎం పదవి ఇచ్చారని, ఆయనతోనే రాష్ట్ర పురోభివృద్ధి సాధ్యమన్నారు. హత్యతో సంబంధం ఉన్నవారు అందరూ జగన్‌రెడ్డితోఫొటోలు దిగారని, రాజకీయ నేతలతో ఫొటోలు దిగినంత మాత్రాన వారు కూడా దోషులు కారని అన్నారు. 36 రోజులకే 'తల్లికి వందనం' అమలు చేయాలని మాట్లాడటం దారుణమన్నారు. మేం చెప్పినట్టే ఒక్కొక్కటి అమలు చేస్తున్నామని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. తల్లికి వందనం కూడా అమలు చేస్తామన్నారు. చంద్రబాబు అధికారం లోకి వచ్చిన వెంటనే ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఒక్కసారే రూ.1000 పెంచి పింఛన్లు అందజ చేయటం జరిగిందన్నారు. ఇకనైనా జగన్‌రెడ్డి అసత్యాలను మానుకుని నిర్ణయాత్మకమైన రాజకీయం చేస్తే మేలు అని అన్నారు.

# జోరువానలోనూ 'ప్రజాదర్బార్'కు వినతుల వెల్లువ

**-వారం వారం సమీక్ష-శాఖలవారీగా విభజించి పరిష్కారానికి కృషి**
**-అధికారులు, సిబ్బందికి మంత్రి నారా లోకేష్ ఆదేశాలు**


శుక్రవారం ప్రజల వినతులు స్వీకరిస్తున్న మంత్రి నారా లోకేష్

**అమరావతి, జూలై 19, ప్రభాతవార్త ప్రతినిధి:** సమస్యల పరిష్కార వేదిక 'ప్రజాదర్బార్'కు వస్తున్న వినతులపై వారం వారం సమీక్షించ నున్నట్టు రాష్ట్ర, విద్య, ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఉండవల్లిలోని నివాసంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమానికి మంగళగిరితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివస్తున్నారు. తాము పడుతున్న కష్టాలు, సమస్యలపై మంత్రి లోకేష్‌ను నేరుగా కలిసి అర్జీలు అందజేస్తున్నారు. ఆయా విన్నపాలను శాఖలవారీగా విభజించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్టు తెలిపారు. ప్రజల అర్జీలు ఎంతమేరకు పరిష్కారం అయ్యాయి, వాటి స్టేటస్‌ను ఎప్పటికపుడు తెలియ జేయాలని అధికారులు,. సిబ్బందికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రజల విన్నపాలపై వారం వారం సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు. కాగా శుక్రవారం ఉదయం జోరువానలోనూ 19వ రోజు ప్రజాదర్బార్‌కు ప్రజలు అనూహ్యంగా తరలివచ్చి వినతులు అందజేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న 27 వేల మంది కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు మంత్రి లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కార్మికులకు టెండర్లతో పనిలేకుండా మస్టర్ రోల్ ద్వారా కొనసాగించాలనే హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని కోరారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని విన్నవించారు. అంగన్‌వాడీ పాఠశాలలకు శాశ్వత భవనం నిర్మించండి: అద్దెభవనంలో ఉన్న తాడేపల్లి కృష్ణనగర్ అంగన్‌వాడీ పాఠశాలకు స్థలం కేటాయించటంతోపాటు శాశ్వత భవనం నిర్మించాలని డి. లీల మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. పక్షవాతంతో మంచానికి పరిమితమైన తనకు పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలని నవులూరుకు చెందిన బేతపూడి కోటేశ్వరరావుకోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తనకు పిల్లల చదువులు భారంగా మారాయని ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని ఉండవల్లికి చెందిన టి.మైనర్‌బాబు కోరారు. సివిల్ ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని ఆత్మకూరుకుచెందిన సిహెచ్.కళ్యాణ్ బాబు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ వారికి భరోసానిచ్చారు.

# రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు

**- మాజీ సిఎం వైఎస్ జగన్ -ఎక్స్‌వేదికగా ఆరోపణ**



**విజయవాడ,జూలై 19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతుందని ఎక్స్(ట్విటరు) సామాజిక మాధ్యమం వేదికగా ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మరోసారి ఆరోపించారు.కొత్త ప్రభుత్వం వచ్చి నెలన్నర రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ అంటే హత్యలు,అత్యాచారాలు,రాజకీయ కక్షలతో చేస్తున్న దాడులు,విధ్వంసాలకు చిరునామాగా మారిపోయిందని ఆరోపించారు.వినుకొండలో వైకాంగ్రెస్‌పార్టీ కార్యకర్త రషీద్ హత్య ఘటన దీనికి పరాకాష్టగా పేర్కొన్నారు.నడిరోడ్డుపై జరిగిన దారుణకాండ ప్రభుత్వానికి సిగ్గుచేటు,ముఖ్యమంత్రి సహా బాధ్యతతో వ్యవహరించాల్సిన వ్యక్తులు రాజకీయ దురుద్దేశాలతో వెనుకుండి ఇలాంటి దారుణాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.ఎవరి స్థాయిలో వాళ్ళు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, పోలీసు సహా యంత్రాంగాలన్నింటిని నిర్వీర్యం చేసారన్నారు.దీంతో నే ం గా ళ్ళు , వా ం త ్ క ్ ు లు చెలరేగిపోతున్నారు.అధికారం శాశ్వతం కాదని,హింసాత్మక విధానాలనను వీడాలని చంద్రబాబును గట్టిగా హెచ్చరిస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది.శాంతి భద్రతలు అన్నవి కన్పించడంలేదు,లా అండ్ ఆర్డర్ సరిగా లేదన్నారు.ప్రజల మాన,ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది.వైఎస్సార్సీపీని అణగొక్కాలన్న కోణంలో ఈ దారుణాలకు పాల్పడుతున్నారు.వినుకొండలో హత్యకు గురైన తమ కార్యకర్త రషీద్ కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తుంటే అడ్డుకునే ప్రయత్నం ప్రభుత్వం చేసింది.ఐనప్పటికి తామె లెక్కించమన్నారు.చట్టప్రకారమే తాము వినుకొండకు వెళ్తామన్నారు.వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధైర్యపడవద్దని,వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు,ఇక మాజీ సీఎం జగన్ వినుకొండ వెళ్ళారు.రెండు రోజుల కితం దారుణ హత్యకు గురైన వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్త షేక్ రషీద్ కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆయన శుక్రవారంఉదయం తాడేపల్లిలోని తన నివాస గృహం నుంచి వినుకొండ బయలు దేరారు.

అయితే ఆయనకు కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో ఏసీ పనిచేయకపోవడంతో ఆయన మార్గమధ్యంలోనే ఆ వెహికిల్ దిగి,మరో వాహనంలో వెళ్ళారు.

## చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో పూర్తి వివరాలంటూ కుప్పం పోలీసులకు హైకోర్టు ఆదేశం

**విజయవాడ.జూలై 19,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగార్జున యాదవ్‌పై నమోదు చేసిన కేసులో పూర్తి వివరాలు సమర్పించాలని కుప్పం పోలీసులను హైకోర్టు ఆదేశించింది. కేసు తదుపరి విచారణను ఈ నెల 25 కు వాయిదా వేసింది.అప్పటి వరకు ఈ కేసులో ఎటువంటి తొందరపాటు చర్యలుండవన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి గురువారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. ఓ టీవీ చర్చా కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కె.వరుణ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నాగార్జున యాదవ్‌పై కుప్పం పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిని కొట్టివేయాలని నిందితుడు హైకోర్టులో వ్యాజ్యం వేశారు. పిటిషనర్ తరపు న్యాయవాది దుష్యంత్‌రెడ్డి వాదనలు వినిపించారు. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లన్నీ ఏడేళ్లలోపు జైలు శిక్షకు వీలున్నవేన్నారు. 41ఏ నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలి తప్ప అరెస్టు చేయడానికి వీల్లేదన్నారు. పోలీసుల తరపు న్యాయవాది సాయిసూర్యతేజ వాదనలు వినిపిస్తూ పూర్తి వివరాలు సమర్పించడానికి ఈ నెల 25 వరకు సమయం కావాలన్నారు.

## యాజమాన్య కోటా కింద పొందే ఎంటెక్ కోర్సుల ఫీజులను నిర్ణయించిన ప్రభుత్వం

**విజయవాడ,జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాల్లో యాజమాన్య కోటా కింద పొందే ఎంటెక్ కోర్సుల ఫీజులను 2024-25 సంవత్సరాలకుగాను నిర్ణయించింది.ఈ ఫీజులను రూ.50వేల నుంచి రూ.90వేల వరకు గరిష్టంగా ఉండే విధంగా నిర్ణయం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.తాజా విద్యాసంవత్సరానికే ఈ ఫీజులు వర్తిస్తాయి,రాష్ట్రంలోని మొత్తం 178 కళాశాలలకు తాజాగా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు వర్తిస్తాయి.ప్రభుత్వ కళాశాలల్లో ఫీజు రీఎంబర్స్‌మెంట్ అమలవుతుంది.ప్రైవేటు కళాశాలల్లో చేరేవారికి ఎలాంటి ఫీజులు తిరిగి వెనక్కి చెల్లించే విధానం ఉండదు.బీటెక్‌కు కనీస ఫీజును రూ.40వేల నుంచి రూ.43వేలకు ప్రభుత్వం ఇప్పటికే పెంచింది.,కనిష్టంగా ఫీజును రూ.43వేల నుంచి గరిష్టంగా రూ.1.05లక్షలుగా నిర్ణయించింది.అయితే ఇంజినీరింగ్ కోర్సుల ఫీజులను పెంచడాన్ని విద్యార్థి సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి.

## రొట్టెల పండగకు రూ.5కోట్ల నిధులు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరు జిల్లాలోని బారాషహీద్ దర్గాలో మూడోరోజు రొట్టెల పండగ నిర్వహిస్తున్నారు. భారీగా ఈ పండుగకు ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలివస్తున్నారు. మతాలకతీతంగా ఎంతో నమ్మకంతో ఈ పండుగలో ప్రజలు పాల్గొంటారు.రొట్టెల పండుగ ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అక్కడికి వచ్చిన భక్తులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రొట్టెల పండగకు ఘనంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వేడుకల నిర్వహణకు రూ.5 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నాడు.ఈ పండుగ రాష్ట్రంలోని ప్రజల సంఫీుభావతకు నిదర్శనమన్నారు.ఇది అందరి పండుగగా తరతరాలుగా జరుగుతుందన్నారు.అందరం ఒక్కటేననే భావన ప్రజల్లో విశ్వాసాన్ని నింపేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని చంద్రబాబు తెలిపారు.

రొట్టెల పండుగ ఘనంగా నిర్వహించడానికి అన్ని విధాలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.పండుగకు తరలి వచ్చే విశ్వాసుల కోసం భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు.

## భారీ వర్షాలకు నీట మునిగిన వరిచేలు, నీటిలో నారుమళ్లు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 19, (ప్రభాతవార్త) :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు 600 ఎకరాల్లో వరి పంట నీట మునిగిందని మండల వ్యవసాయాధికారి సీహెచ్‌డి విజయ్ కుమార్ తెలిపారు. పుల్లేటికుర్రు, గంగలకుర్రు, పసుపల్లి, ఇరుసుమండ, మొసలపల్లి, కె.పెదపూడి, వ్యాఘేశ్వరం, ముక్కామల, చిరతపూడి, ఇసుకపూడి తదితర గ్రామాల్లో నీట మునిగిన వరిచేలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ విజయ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో 6 ఎకరాల్లో వరి నారుమడి వర్షపు నీటిలో మునిగిపోయిందన్నారు.

మండలంలో 2,990 ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నారని, ఇప్పటి వరకు 1,850 ఎకరాల్లో వరినాట్లు వేశారన్నారు.

వరిచేలల్లో ఉన్న వర్షపు నీటిని బయటకు తరలించేలా రైతులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏఓ వెంట వీఏఏలు, వీహెచ్ఏలు ఉన్నారు.

# స్టాఫ్ నర్సింగ్ కౌన్సెలింగ్‌లో గందరగోళం

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త :** సాధారణ బదిలీల్లో భాగంగా వైద్యారోగ్య శాఖ చేపట్టిన స్టాఫ్ నర్సింగ్ కౌన్సిలింగ్‌లో గందరగోళం తలెత్తింది. దరఖాస్తులో తాము పేర్కొన్న ఆప్షన్ ప్రకారం అధికారులు బదిలీలు చేపట్టడం లేదని నర్సులు భారీ ఎత్తున ఆందోళనకు దిగారు. దీంతో ఉస్మానియా మెడికల్ కళాశాలలో నిర్వహించిన నర్సింగ్ కౌన్సిలింగ్ ఆగిపోయింది. బదిలీలకు సంబంధించిన ఇచ్చిన మార్గదర్శకాలను అధికారులు పాటించడం లేదనీ, ఆప్షన్స్ ఇచ్చినప్పటికీ వేకెన్సీ ఉన్న హాస్పిటల్స్‌కు బదిలీ చేయడం లేదని నర్సులు ఆందోళన చేశారు. లాంగ్ స్టాండింగ్ పేరుతో ప్రస్తుతం ఉన్న వాళ్లను బదిలీ చేయడంతో పాటు ఆప్షన్ ఇచ్చిన వాళ్లను సైతం అక్కడికి బదిలీ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మరి ఖాళీగా ఉన్న పోస్టులను ఎలా నింపుతారని అధికారులను నిలదీశారు. తాము ఆప్షన్ ఇచ్చిన చోట కాకుండా అధికారులు ఇష్టం వచ్చిన చోట బదిలీ చేసి వెళ్లిపోవాలని బలవంత పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పౌజ్ కేసులు, ఉద్యోగుల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని బదిలీలు చేపట్టాల్సి ఉండగా, అధికారులు ఇవేమీ పట్టించుకోవడం లేదన్నారు. కాగా, నర్సుల ఆందోళనతో ఉస్మానియా మెడికల్ కళాశాలలో కౌన్సిలింగ్ నిలిచిపోయింది. దీంతో స్టాఫ్ నర్సులు డీపీహెచ్ కార్యాలయానికి భారీ ర్యాలీగా బయల్దేరారు.

# బిజెపి గెలుపు దేశానికి గర్వకారణం

**ప్రధాని నరేంద్ర మోడీ పాలనపై ప్రజలకు విశ్వాసం**
**రాష్ట్రంలో మళ్లీ మోసపూరిత పాలనే!**
**పౌర సన్మానంలో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**


ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న నేతలు

**తాండూరు, జులై 19, ప్రభాతవార్త :** బిజెపి గెలుపు దేశానికి గర్వకారణమని.. ప్రధాని నరేంద్రమోడీ పాలనపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన తప్పులనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని కొండా విమర్శించారు. శుక్రవారం తాండూరులో ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి పౌర సన్మానం కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గజమాల, పూల మాలలు, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఎంపి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపు దేశానికి గర్వ కారణ మన్నారు. తెలంగాణలో 8 పార్లమెంట్ స్థానాల్లో బిజెపి గెలుపు నాయకులు, కార్యకర్తల కృషితోనే సాధ్యమైందని అన్నారు. తాండూరులో అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి 4వేల మెజార్టీ వస్తే.. పార్ల మెంట్ ఎన్నికల్లో 80వేల ఓట్లు రావడం చరిత్రాత్మకమన్నారు. తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంతమంది స్వార్థ రాజకీయాలకు పాల్పడినా ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో బీజేపీ అధికారం చేపట్టిందని, దేశప్రజలకు నరేంద్రమోడీ పాలనపై విశ్వాసం చూపించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ మోస పూరిత పాలన పురుడు పోసుకుందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న తప్పును కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేస్తుందని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఖజానా లేకుండానే ప్రజలను, రైతులను మభ్య పెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఒకేసారి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మాట మార్చిందని అన్నారు. 40లక్షల మంది రైతులకు రుణమాఫీ కావల్సి ఉండగా కేవలం 10లక్షల మందికే అమలు చేస్తున్నదని ఆరోపించారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్‌కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి కృష్ణా ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బందిపై దాడిచేస్తే చట్టరీత్యా చర్యలు

**టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖీ**


గాయపడ్డ విద్యుత్ సిబ్బందిని పరామర్శిస్తున్న సిఎండి ముషారఫ్ ఫరూఖీ

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో ఉన్న విద్యుత్ అధికారులు, సిబ్బందిపై దాడి చేయడం, విధులు నిర్వర్తించకుండా అడ్డగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(టిజిఎస్‌పిడిసిఎల్) సిఎండీ ముషారఫ్ ఫరూఖీ హెచ్చరించారు. ఈమేరకు బంజారా హిల్స్ సర్కిల్ పరిధిలోని మోతీనగర్‌లో జరిగిన సంఘ టనలో గాయపడిన సిబ్బంది గణేష్, శ్రీకాంత్, భాస్కర్‌లను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వైద్యపరంగా అవసరమైన సహాయాన్ని అందించాలని సర్కిల్ ఎస్ఈ చంద్రశేఖర్, డీఈ గ్రీన్‌ల్యాండ్స్ సుధీర్‌లను ఆదేశించారు. ఎర్రగడ్డ సెక్షన్ పరిధిలోని మోతినగర్‌లో టి.రాములు అనే విద్యుత్ వినియోగ దారుడికి బిల్లు గత ఫిబ్రవరి నుంచి బిల్లు చెల్లించకపోవడంతో రూ.6858 పెండింగ్‌లో ఉంది. ప్రతినెలా బిల్లు చెల్లించాలని విద్యుత్ సిబ్బంది అడుగుతున్నా దాటవేత సమాధానాలు ఇస్తూ పెండింగ్ బిల్లులు చెల్లించలేదు. సుమారుగా ఐదునెలలు చెల్లించకపోవడంతో గురువారం విద్యుత్ సిబ్బందికి ఆఇంటికి చేరుకుని ఎంసిబిని నిలిపివేశారు. దీంతో ఆవేశానికి గురైన నివాసితుడు మురళీధర్ అనే వ్యక్తి అక్కడ ఉన్న విద్యుత్ సిబ్బందిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈఘటనపై బాధిత ఉద్యోగులు పోలీసులకు ఫిర్యాదు చేయగా దాడిచేసి వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

# ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ ఆలోచన దుర్మార్గం

**పార్లమెంట్‌లో బిల్లుపెడితే దేశవ్యాప్త ఉద్యమం, ఆలిండియా బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు**

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** ప్రభుత్వరంగ బ్యాంకులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీ కరించేందుకు కుట్రలు పన్న డం దుర్మార్గమని ఆలిండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐబిఇఏ)జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు విమర్శించారు. బ్యాంకు ఉద్యోగులు, దేశప్రజలు వ్యతిరే కిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ప్రైవేటీకరణ బిల్లును పార్ల మెంట్‌లో ప్రవేశపెడితే దేశవ్యాప్తంగా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. బ్యాంకుల జాతీయాకరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఏపీ, తెలంగాణ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య (ఎపిటిబిఇఎఫ్) ఆధ్వర్యంలో సచివాయలం యూనియన్ బ్యాంకుశాఖ నుంచి నెక్లెస్‌రోడ్ ఇందిరాగాంధీ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. బి.ఎస్.రాంబాబు మాట్లాడుతూ గతంలో 26 ప్రభుత్వరంగ బ్యాంకులు ఉండగా ప్రస్తుతం అవి 12కు తగ్గడం విచారకరమన్నారు. దేశ ప్రజల మధ్య ఉన్న ఆర్థిక అసమానతలను తొలగించ డంలో ప్రభుత్వరంగ బ్యాంకులు గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. దేశ ప్రగతి, అభివృద్ధి కోసం, ప్రజలకు ఉపయోగపడేవిధంగా అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ జాతీయకరణ చేశారని గుర్తుచేశారు. ఎపిటిబిఇఎఫ్ అధ్యక్షులు టి.రవీంద్రనాథ్ మాటా ్లడుతూ బ్యాంకుల జాతీయకరణ చేసినరోజు దేశ ఆర్థిక చరిత్రలో ముఖ్యమైన రోజని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపిటిబిఇఎఫ్ సంయుక్త ప్రధాన కార్యదర్శి పి.వి కృష్ణారావు, ఉప ప్రధానకార్యదర్శి సమద్ ఖాన్, బ్యాంక్స్ రిటైరీస్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అర్థ గణాంక శాఖ బదలీలపై ఆందోళన

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగుల బదిలీలు జరుగుతున్నా తమకు మాత్రం న్యాయం జరగడం లేదని అర్థ గణాంక శాఖ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బదిలీలకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఏ ఉద్యోగి అయినా నాలుగేళ్లకు మించి ఒకే చోట పనిచేయరాదన్న నిబంధన ఉంది. అయితే ఈ నిబంధనను తుంగలో తొక్కి బదిలీల్లో తమకు అన్యాయం చేస్తున్నారన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే యువతకు భవిష్యత్తు

**ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్**
**ఇఎస్ఐ కళాశాల మెడికోలకు డ్రగ్స్‌పై అవగాహన**

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త :** డ్రగ్స్‌ను ఒకసారి వినియోగిస్తే దానికి బానిసలుగా మారతారనీ, దానికి దూరంగా ఉంటేనే యువతకు భవిష్యత్తు ఉంటుందని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్ అన్నారు. డ్రగ్స్‌కు బానిసలుగా మారితే శరీరం, మెదడు, కుటుంబ పరువుతో పాటు సమాజంలో గుర్తింపు లేకుండా పోతుందని పేర్కొన్నారు. శుక్రవారం సనత్‌నగర్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రి మెడికల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు డ్రగ్స్‌కు దూరంగా ఉండాల్సిన అవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. యువత గంజాయి ఇతర డ్రగ్స్‌కు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము నిర్వహిస్తున్న దాడుల్లో ఎక్కువగా ఇంజనీరింగ్, మెడికల్, యూనివర్సిటీ విద్యార్థులు కనిపించారని చెప్పారు.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన చట్టాల వల్ల డ్రగ్స్ విక్రేతలు, రవాణాదారులు, నిల్వ చేసిన వారు సైతం శిక్షార్హులుగా మారతారని తెలిపారు. నార్కోటిక్స్ కిందకు వచ్చిన డ్రగ్స్‌ను వినియోగిస్తే సెక్షన్ 37 కింద కేసు పెడితే నాన్‌బెయిల్ కేసుగా నమోదవుతుందన్నారు.

తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్‌ను కంట్రోల్ చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదనీ, డ్రగ్స్ తీసుకున్నా, కలిగి ఉన్నా ఏడాది శిక్షతో పాటు రూ.20 వేలు జరిమానా విధిస్తారని చెప్పారు. అలాగే, సెక్షన్ 28 ప్రకారం డ్రగ్స్ కలిగి ఉన్న ప్రాంత యజమాని కూడా నేరస్తుడుగా పరిగణించబడతాడని వివరించారు. డ్రగ్స్ నియంత్రణ కోసం ఆగస్టు 31 డెడ్‌లైన్‌గా విధించుకున్నామనీ,

దీంతో ప్రత్యేకంగా దాడులు నిర్వహిస్తున్నామని చెప్పారు. మీ స్నేహితులలో ఎవరైనా డ్రగ్స్ దాచిపెట్టినా, రవాణా చేసినా ఎక్సైజ్ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఈ సదస్సులో ఈఎస్ఐ మెడికల్ కళాశాల డీన్ కుమార్ చౌహాన్, సుధీర్ శర్మ, ఈఎస్ సౌజన్య, ఎస్సై పటేల్ బానోత్ పాల్గొన్నారు.

# డిసెంబర్‌లో 'కన్నప్ప' విడుదల



డైనమిక్ హీరో విష్ణు మంచు 'కన్నప్ప' ప్రాజెక్ట్ మీద దేశ వ్యాప్తంగా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇటీవలె విడుదల చేసిన టీజర్‌తో కన్నప్ప క్రేజ్ మరింతగా పెరిగింది. కన్నప్ప ఓ విజువల్ వండర్‌లా ఉండబోతోంది. అందరికీ అర్థమైంది. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్ గురించి అందరూ మాట్లాడుకునేలా ఉండబోతోందని తెలుస్తోంది. ఇక కన్నప్ప ఎప్పుడెప్పుడు వస్తుందా? అని ప్రేక్షకులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా కన్నప్ప విడుదల గురించి విష్ణు మంచు మరోసారి క్లారిటీ ఇచ్చారు. కన్నప్ప చిత్రాన్ని ఈ ఏడాది డిసెంబర్‌లో విడుదల చేస్తామని ఇదివరకే ప్రకటించారు. తాజాగా మరోసారి ఈ విషయాన్ని విష్ణుమంచు నొక్కి చెప్పారు. ఈ మేరకు ఆయన వేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. కన్నప్ప ఈ ఏడాది డిసెంబర్‌లోనే వస్తుందని చెప్పేశారు. ప్రస్తుతం విష్ణుమంచు ట్వీట్ నెట్టింట్లో తెగ ట్రెండ్ అవుతోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఈ చిత్రాన్ని పద్మశ్రీ డా. మోహన్‌బాబు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ముఖేష్‌కుమార్ దర్శకత్వం వహిస్తు న్నారు. స్టీఫెన్ దేవస్సీ సంగీతాన్ని అందిస్తున్నారు. విజువల్ ట్రీట్ ఇచ్చేలా, ఇండియన్ స్క్రీన్ మీద మునుపెన్నడూ చూడనటువంటి గ్రాండియర్‌తో కన్నప్ప చిత్రం రానుంది.

మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్, ప్రభాస్, మోహన్‌బాబు, బ్రహ్మానందం, ప్రీతి ముకుందన్, కాజల్ అగర్వాల్ వంటి భారీ తారాగణంతో తెరకెక్కిన ఈ చిత్రం నుంచి ఇంక కంటిన్యూగా అప్డేట్లు రానున్నాయి. రీసెంట్‌గా విడుదల చేసిన శరత్‌కుమార్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంలో ఆయన నాథనాథుడిగా కనిపించ నున్నారు.

# రామ్‌చరణ్‌కు ఇండియన్ ఆర్ట్ అండ్ కల్చర్ బ్రాండ్ అంబాసిడర్ అవార్డ్

ది ఇండియన్ ఫిల్మ్ ఫెస్టి వల్ ఆఫ్ మెల్‌బోర్న్ (ఐఎఫ్ఎఫ్ఎం) 15 ఎడిషన్‌కు గెస్ట్ ఆఫ్ హానర్ అవార్డును గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ అందుకోనున్నారు. మెల్‌బోర్న్‌లో జరగనున్న ఈ ఇండియన్ సినీ అవార్డులకు రామ్‌చరణ్ తన స్టార్ పవర్‌ను జోడించటం అనేది ఆసక్తికరంగా మారింది. భారతీయ చలన చిత్ర పరిశ్రమలో భారీ విజయాలను దక్కించుకుని రామ్‌చరణ్ ప్రేక్షకుల మనసుల్లో సుస్థిరమైన స్థానాన్ని దక్కించుకున్నారు. ఐఎఫ్ఎఫ్ఎమ్ అనేది ఆస్ట్రేలియాలోని విక్టోరియన్ రాష్ట్ర ప్రభుత్వం యేటా నిర్వహించే అధికారిక చలన చిత్రోత్సవం. ఈ వేడుకలు 15-25 ఆగస్టు 2024 వరకు జరగనున్నాయి. రామ్‌చరణ్ నటించిన ఆర్ఆర్ఆర్ చిత్రం బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులను సృష్టించటమే కాదు, అందులో 'నాటు నాటు..' పాటకు ఆస్కార్ అవార్డును సొంతం చేసుకుంది. ఇది ఇండియన్ సినిమాకు ఎంతో గర్వకారణంగా నిలిచింది. ఇది రామ్‌చరణ్‌కు విజయాన్ని అందించటంతో పాటు భారతీయ సినిమాపై తిరుగులేని ప్రభావాన్ని చూపించింది. అలాగే రామ్‌చరణ్‌కు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు దక్కింది. ఇండియన్ సినిమాల్లో లెజెండ్రీ నటులైన చిరంజీవి తనయుడిగా రామ్‌చరణ్ ఇప్పుడు తనదైన ముద్ర వేశారు. ఆయన ఇండియన్ సినిమాకు చేసిన కృషి అసాధారణమైనది. అలాంటి నటుడు ఐఎఫ్ఎఫ్ఎమ్‌లో పాల్గొనటం అనేది ఆయనకు మరింత గుర్తింపు తెచ్చి పెట్టడమే కాదు, ఇండియన్ సినిమాకు చేసిన సపోర్ట్‌కు మరో మెట్టుకు ఎక్కించేలా ఉంది.

మెల్‌బోర్న్‌కు సాదరంగా స్వాగతించటానికి ఉత్సాహంగా ఎదురు చూస్తున్నాం. అలాగే ఆయన విజయాలను ఇక్కడ మరింత ఘనంగా జరుపుకోబోతున్నాం' అన్నారు.

ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్ 15వ ఎడిషన్‌లో రామ్‌చరణ్ పాల్గొనబోతుండటం అందరి లోనూ ఆసక్తిని పెంచుతోంది. అలాగే అందరికీ మరచి పోలేని అనుభూతి కలిగిస్తుందని కమిటీ తెలియజేసింది. ఈ 15వ ఎడిషను చాలా వైభవంగా ఓ మైలురాయిలా నిలిచిపోయేటట్లు సెలబ్రేట్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. సదరన్ హెమీస్పియర్‌లో జరిగే అతి పెద్ద ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ఐఎఫ్ఎఫ్ఎమ్ ఒకటి.

రీసెంట్‌గా 'గేమ్ చేంజర్' సినిమా షూటింగ్ రామ్‌చరణ్ పూర్తి చేశారు. శంకర్ తెరకెక్కిస్తోన్న ఈ సినిమా కియారా అద్వానీ కథానాయిక. త్వరలోనే ఆర్‌సి 16ను ప్రారంభించనున్నారు. ఇందులోజాన్వీకపూర్ హీరోయిన్. అలాగే ఆర్‌సి 17సుకుమార్ దర్శకత్వంలోతెరకెక్కనుంది.



ఈ ఐఎఫ్ఎఫ్ఎమ్ వేడుకల్లో గౌరవ అతిథిగా ఉండటంతో పాటు.. ఇండియన్ సినిమాకు ఆయన చేసిన సేవకుగానూ ఇండియన్ ఆర్ట్ అండ్ కల్చర్ అంబాసిడర్‌గా అందుకోనున్నారు. ఈ ఫెస్టివల్‌లో చరణ్ పాల్గొనటం అనేది ఆయన గౌరవాన్ని మరింతగా పెంపొందిస్తోంది. తద్వారా చలన చిత్ర పరిశ్రమలో తన అద్భుతమైన ప్రయాణాన్ని ఇది తెలియజేస్తుంది. ఈ సందర్భంగా రామ్‌చరణ్ స్పందిస్తూ.. 'మన భారతీయ చిత్రాల్లో వైవిధ్యాన్ని, గొప్పదనాన్ని ఇలాంటి ఓ అంతర్జాతీయ వేదికగా ఘనంగా నిర్వహిస్తుండటం ఆనందంగా ఉంది. అలాంటి ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్‌లో భాగం కావటం అనేది నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. ఈ వేదికపై మన చిత్ర పరిశ్రమ తరఫున నేను ప్రాతినిథ్యం వహించటం ఆనందంగా వుంది. అలాగే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులు, సినీ ప్రముఖులతో కనెక్ట్ కావటం అనేది మరింత ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ట్రిపులార్ సినిమా ప్రపంచ వ్యాప్యంగా ఎలాంటి విజయాన్ని దక్కించుకుందో అందరికీ తెలుసు. ఆ సినిమాను ఆదరించిన తీరు గురించి ఎంత చెప్పినా తక్కువే. మెల్‌బోర్న్‌లో ఆ సినిమాకు సంబంధించిన క్షణాలను ప్రేక్షకులతో పంచుకోవటం నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్ని కలిగిస్తోంది. మెల్‌బోర్న్‌లో మన జాతీయ జెండాను ఎగురవేసే అద్భుతమైన అవకాశం కోసం నేను ఎదురుచూస్తున్నాను' అన్నారు.

ఐఎఫ్ఎఫ్ఎమ్ డైరెక్టర్ బౌమిక్ లాంగ్ మాట్లాడుతూ 'ఐఎఫ్ఎఫ్ఎమ్ 15 ఎడిషన్ సినీ వేడుకల్ల రామ్‌చరణ్ పాల్గొనబోతుండటం అందరిలో ఆసక్తిని పెంచటంతో పాటు మాకెంతో గౌరవంగా ఉంది. ఆర్ఆర్ఆర్ సినిమాలో నటుడిగా ఆయన క్రియేట్ చేసిన బెంచ్ మార్క్ ఇండియన్ సినిమాలో ప్రభావంతమైన నటుల్లో ఒకరిగా నిలబెట్టింది. ఆయన్ని

# 'మట్కా' లెన్తీ ఆర్ఎఫ్‌సి షెడ్యూల్ పూర్తి

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న తన పాన్ ఇండియా మూవీ మట్కా కోసం తన బెస్ట్‌ను అందిస్తున్నారు. కరుణకుమార్ దర్వకత్వంలో వైర ఎంటర్టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న మట్కా వరుణ్‌తేజ్‌కి మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ. మట్కా ఆర్ఎఫ్‌సిలో కీలకమైన, లెన్తీ షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. వింటేజ్ వైజాగ్‌లోని ఎసెన్స్‌ని ప్రతిబింబించేలా వింటేజ్ మ్యాసీవ్ సెట్‌లలో షూటింగ్ జరిగింది. చాలా కీలకమైన సన్నివేశాలు, హై - ఆక్టేన్ యాక్షన్ సీన్స్, రెట్రో థీమ్స్ సాంగ్స్ షూటింగ్ జరిగింది. మేకర్స్ విడుదల చేసిన పోస్టర్ నోరా ఫతేహీను రెట్రో అవతార్‌లో, కలర్‌ఫుల్ పబ్ సెట్‌లో ఎలిగెంట్ పోజులో ప్రజెంట్ చేస్తోంది. నోరా అద్భుతమైన డ్యాన్సర్, మట్కాలోని రెట్రో సాంగ్స్ ఆమెలోని అల్టిమేట్ డ్యాన్స్‌ని చూపు తాయి. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన ఈ సాంగ్ అదిరిపోయే సెట్‌లో నెంబర్ ఆఫ్ డ్యాన్సర్‌తో చాలా గ్రాండ్‌గా షూట్ చేశారు. ప్రస్తుతం ఈ సినిమా కొత్త షెడ్యూల్ వైజాగ్‌లో శరవేగంగా జరుగుతోందని మేకర్స్ అనౌన్స్ చేశారు. 1958 నుంచి 1982 వరకు 24 సంవత్సరాల పాటు సాగే కథలో వరుణ్‌తేజ్ డిఫరెంట్ మేకోవర్‌లలో కనిపించనున్నారు. ఈ మూవీలో చాలా ఛాలెంజింగ్ క్యారెక్టర్‌ని పోషిస్తున్నారు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్నారు. టాప్ క్లాస్ నిర్మాణ విలువలు, వింటేజ్ వైజాగ్ రిక్రియేషన్ హైలైట్‌లుగా ఉంటూ వరుణ్‌తేజ్ కెరీర్‌లో 'మట్కా' ఒక మైల్‌స్టోన్ మూవీ కాబోతోంది.



నటీనటులు: వరుణ్‌తేజ్, నోరాఫతేహి, మీనాక్షిచౌదరి, నవీన్‌చంద్ర, అజయ్‌ఘోష్, కన్నడకిషోర్, రవీంద్రవిజయ్, పిరవి శంకర్ తదితరులు.

సాంకేతిక సిబ్బంది:

కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణకుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీతాళ్లూరి, బ్యానర్లు: వైర ఎంటర్టైన్మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్టైన్మెంట్స్, సంగీతం: జివి ప్రకాష్‌కుమార్, డీవోపీ: ఎ కిషోర్‌కుమార్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, సీఈఓ: ఈవీవీ సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్కేజానా, ప్రశాంత్ మండవ, సాగర్, కాస్ట్యూమ్స్ : కిలారి లక్ష్మి, పీఆర్వో: వంశీ - శేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా తదితరులు.

# 'శ్వాగ్' నుంచి ఫస్ట్ సింగిల్

శ్రీవిష్ణు, హసిత్ గోలీ కాంబినేషన్‌లో వచ్చిన ఫస్ట్‌మూవీ 'రాజరాజ చోర'తో బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చారు. సైడ్- స్ప్లిట్టింగ్ ఎంటర్టైనర్ 'శ్వాగ్' కోసం వారు రెండోసారి చేతులు కలిపారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ సాగర్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించారు. మేకర్స్ ఫస్ట్ సింగిల్ సింగరో సింగను విడుదల చేయడం ద్వారా మ్యూజిక్‌ని ప్రారంభించారు. సోషల్ మీడియా సెన్సేషన్ అయిన సింగరేణి అకా సింగగా శ్రీవిష్ణు పాత్రను పరిచయం చేశారు. వివేక్ సాగర్ ఎక్స్‌ట్రార్డినరీ కంపోజిషన్, నిక్లేష్ సుంకోజీ ఆకట్టుకునే లిరిక్స్, బాబా సెహగల్, వైకోమ్ విజయలక్ష్మి ఎనర్జిటిక్ వోకల్స్ పాట ఇన్స్టంట్‌గా నచ్చేలా చేస్తుంది. ఈ పాటలో శ్రీ విష్ణు డిఫరెంట్ ఎక్స్‌ప్రెషన్స్ ఎంటర్‌టైనింగ్‌గా వున్నాయి. ఇందులో విజువల్స్ అలరిస్తున్నాయి. హీరో పాత్రను పరిచయం చేయడంలో దర్శకుడు హసిత్ గోలీ క్రియేటివ్ ఐడియాని ఈ పాట అద్భుతంగా చూపిస్తుంది. వింజమర వంశలో క్వీన్ రుక్మిణిదేవి హీరోయిన్‌గా రీతూ వర్మ నటిస్తున్నారు. వేదరామన్ శంకరన్ డీవోపీ కాగా, విప్లవ్ నైషధం ఎడిటర్. జిఎంశేఖర్ ఆర్ట్ డిపార్ట్‌మెంట్ నిర్వహిస్తుండగా, నందు మాస్టర్ స్టంట్స్‌ను పర్యవేక్షిస్తు న్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత. శ్వాగ్ మూవీ థియేటర్లలో విడుదలకు సిద్ధమవు తోంది. నటీనటులు: శ్రీవిష్ణు, రీతూవర్మ, మీరాజాస్మిన్ దక్షనాగర్కర్, శరణ్యప్రదీప్, సునీల్, రవిబాబు, గెటప్‌శ్రీను, గోపరాజురమణ.



సాంకేతిక సిబ్బంది:

నిర్మాత: టి.జి. విశ్వప్రసాద్, రచన అండ్ దర్శకత్వం: హసిత్‌గోలి, సహనిర్మాత: వివేక్ కూచిబొట్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్: కృతిప్రసాద్, సినిమాటోగ్రాఫర్: వేదరామన్ శంకరన్, సంగీతం: వివేక్‌సాగర్, ఎడిటర్: విప్లవ్ నైషధం, ఆర్ట్‌డైరెక్టర్: జిఎమ్ శేఖర్, స్టైలిస్ట్: రజనీ, కొరియోగ్రఫీ: శిరీష్‌కుమార్, స్టంట్స్: నందుమాస్టర్, పబ్లిసిటీ డిజైన్స్: భరణిధరన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అనునాగ వీర, లిరిక్స్: భువన చంద్ర, రామజోగ్యశాస్త్రి, జొన్నవిత్తుల, నిఖిలేష్ సుంకోజీ, స్వరూప్ గోలి, సౌండ్ డిజైన్: వరుణ్ వేణుగోపాల్, కో - డైరెక్టర్: వెంకీ సురేందర్(సూర్య), విఎఫ్ఎక్స్ అండ్ డిఐ: దక్కన్ డ్రీమ్స్, కలరిస్ట్: కిరణ్, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: వి మోహన్ జగదీష్(జగన్), కార్టూన్ అనిమే: థండర్ స్టూడియోస్, డైరెక్షన్ టీం: ప్రణీత్, భరద్వాజ్, ప్రేమ్, శత్యామ్, కరీముల్లా, స్వరూప్ తదితరులు.

# కల్కి 2898 ఎడి ఆల్-టైమ్ రికార్డ్

ప్రభాస్, అమితాబ్ బచ్చన్, నాగ్ అశ్విన్ సైన్స్ ఫిక్షన్ మాగ్నం ఓపస్ కల్కి 2898 ఎడి రికార్డులు బద్దలుకొడుతోంది. ఈ సినిమా ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద అదర గొడుతోంది. తాజాగా కల్కి 2898 ఎడి టిక్కెట్టు పోర్టల్ బుక్ మై షో సేల్స్‌లో ఆల్ - టైమ్ రికార్డ్ సృష్టిం చింది. 12.15 మిలియన్ టిక్కెట్ సేల్స్‌తో పోర్టల్ హయ్యస్ట్ సేల్స్ మూవీగా ఇప్పుడు కల్కి నిలిచింది. 12.01 మిలియన్ల టిక్కెట్ సేల్స్‌తో జవాన్ గతంలో బెస్ట్‌గా ఉంది. సైన్స్ ఫిక్షన్ మాగ్నం ఓపస్ కల్కి కేవలం 20 రోజుల్లోనే ఈ రికార్డును బద్దలు కొట్టిం ది. గవర్నమెంట్ హాలీడే కావ డంతో ఈ సినిమా మంచి వసూళ్లను రాబట్టింది. నాల్గవ వీకెండ్‌లో అద్భుతంగా పికప్ అవు తోంది. వీక్ డేస్‌లో కూడా సినిమా చాలా స్టడీగా ఉంది. వైజయంతీ మూవీస్ ప్రొడక్షన్ వెంచర్ కల్కిజోరు తగ్గడం లేదు. రిపీట్ వాల్యూతో సినిమా లాంగ్‌రన్ ఉం టుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తు న్నారు. రానున్న రోజుల్లో కల్కి మరికొన్ని రికార్డులను బద్దలు కొట్ట నుంది.



# 'ది గోట్' సెకండ్ సింగిల్ రిలీజ్

దళపతి విజయ్, వెంకట్ ప్రభుల మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ ది గోట్9 ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్) ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ చార్ట్ బస్టర్ నోట్‌లో స్టార్ట్ అయ్యాయి. ఫస్ట్ సింగిల్ విజిలేస్కో సాంగ్ సెన్సేషనల్ హిట్ అయ్యింది. తాజాగా మేకర్స్ సెకండ్ సింగిల్ నిన్ను కన్న కనులే రిలీజ్ చేశారు. యువన్ శంకర్ రాజా ఈ పాటని బ్యూటీఫుల్ మెలోడీగా కంపోజ్ చేశారు. ఫ్యామిలీ బాండింగ్‌ని చాలా వండర్‌ఫుల్‌గా ప్రజెంట్ చేస్తూ రామజోగ్య శాస్త్రిలిరిక్స్ అందించగా యువన్ శంకర్ రాజా, ఎస్పీ చరణ్, చిత్ర తమ వోకల్స్‌తో మెస్మరైజ్ చేశారు. ఈ సూపర్ మెలోడీ హిట్ ఇన్స్టంట్ హిట్‌గా నిలితచింది. విజయ్ ద్విపాత్రాభినయం చేస్తూ ఈ చిత్రంలో ప్రశాంత్, ప్రభుదేవా, మోహన్, జయరామ్,స్నేహ, లైలా, అజ్మల్ అమీర్, మీనాక్షి చౌదరి, వైభవ్, యోగిబాబు, ప్రేమి అమరెన్, యుగేంద్రన్ వాసుదేవన్, అకిలన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై లిమిటెడ్‌పై కల్పాతి ఎస్ అఘోరమ్,కల్పాతి ఎస్ గణేష్, కల్పాతి ఎస్ సురేష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సిద్ధార్థనుని సినిమాటోగ్రఫీ అందించారు.

పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ పాన్ ఇండియా మూవీ తెలుగు వెర్షన్‌ను గ్రాండ్‌గా విడుదల చేయనుంది.



# 26న 'ఆపరేషన్ రావణ్' సినిమా

రక్షిత్ అట్లూరి హీరోగా రాధికా శరత్‌కుమార్ ముఖ్యపాత్రలో నటిస్తున్న కొత్త సినిమా 'ఆపరేషన్ రావణ్'. ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు వెంకట సత్య తెలుగు, తమిళ భాషల్లో రూపొందిస్తు న్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'ఆపరేషన్ రావణ్' సినిమా వారం రోజుల ముందుగా ఈ నెల 26వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబో తోంది. ఇటీవల రిలీజ్ చేసిన 'ఆపరేషన్ రావణ్' ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. సస్పెన్స్ థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ ప్రేక్షకుల్ని ఆకట్టు కుంది. 'ఆపరేషన్ రావణ్' సినిమాలో రాధికా శరత్‌కుమార్, చరణ్‌రాజ్, తమిళ నటుడు విద్యాసాగర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా విజయంపై మూవీ టీమ్ కాన్ఫి డెంట్‌గా ఉన్నారు. నటీనటులు: రక్షిత్ అట్లూరి, సంగీర్తన విపిన్, రాధికాశరత్‌కుమార్, చరణ్‌రాజ్, కాంచి, రాకెట్‌రాఘవ, రఘుకుంచె, కెప పాల్ రాము, విద్యాసాగర్, టీవీ5 మూర్తి, కార్తీక్ తదితరులు.

సాంకేతిక బృందం: సంగీతం: శరవణ వాసుదేవన్, డైలాగ్స్: లక్ష్మీలోహిత్‌పూజారి, ఎడిటర్: సత్య గిద్దుటూరి, ఆర్ట్: నాని.టి, ఫైట్స్: స్టంట్ జాషువా, కొరియోగ్రఫీ: నాని చమిడిశెట్టి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శ్రీపాల్ చొళ్లేటి, పిఆర్ఓ: జీఎస్‌కే మీడియా (సురేష్ - శ్రీనివాస్), నిర్మాత: ధ్యాన్ అట్లూరి, రచన- దర్శకత్వం: వెంకట సత్య తదితరులు.



## మాళవిక మోహనన్ న్యూ లుక్



# పిల్లల తలరాతను మార్చేది గురువే !



బదిలీపై వెళ్లిన ఆ టీచరమ్మకి అసలు అక్కడ స్కూలే లేదని తెలిసింది. నిర్వాసితులైన వారికి నీడే కష్టం..మరిబడి గురించిన ఆలోచన ఎక్కడుంటుంది? కొత్తూరి శ్రీలత మాత్రం అక్కడున్న విద్యార్థుల భవితవ్యం గురించే ఆలోచించి ఏం చేశారో తెలుసా? తల్లిదండ్రుల తర్వాత పిల్లల తలరాతను మార్చే మంత్ర దండం గురువే. అక్షరాలా అది నిజమని నిరూపించారు. ఆదిలాబాద్‌లోని కుమురం భీం ప్రాథమిక టీచర్ కొత్తూరి శ్రీలత. 2018 బదిలీల్లో భాగంగా కుమురం భీం కాలనీ పాఠశాలకి పోస్టింగ్‌పై వెళ్లారామె. అక్కడ అసలు బడే లేదని తెలిసి ఆశ్చర్యపోయారు. ఆక్రమణల తొలగింపులో భాగంగా అధికారులు ఆ కాలనీని ఖాళీ చేయించటంతో అక్కడున్న పాఠశాల కాస్తా మూతపడింది. విద్యాశాఖ రికార్డుల్లో మాత్రం అదే పేరుతో పాఠశాల ఉంది. దాంతో శ్రీలత తాను ఇంతకు ముందు పనిచేసిన సాంగడి బడికే డిప్యూటేషన్‌పై తిరిగి వెళ్లిపోయారు. ఈలోగా ఖాళీ చేయించిన కుమురం భీం కాలనీ నిర్వాసితులకు మరోచోట ప్రభుత్వం పట్టాలు జారీ చేసింది. కానీ బడి ప్రస్తావన మాత్రం రాలేదు. శ్రీలత మాత్రం అక్కడున్న నిర్వాసిత పిల్లల గురించే ఆలోచించి.. తన భర్త అశోక్‌తో కలిసి సర్వే చేశారు. 40 మంది చదువు అందని విద్యార్థులని గుర్తించారు. తన ఏడాది డిప్యూటేషన్ రద్దు చేయించుకొని తిరిగి కుమురం భీం కాలనీకి వచ్చారు. ఓ ఇంటిని అద్దెకు తీసుకొని తనే నెలకి మూడున్నర వేల రూపాయల అద్దెచెల్లిస్తూ అక్కడ ఆగిపోయిన చదువుకు ప్రాణం పోశారు. విద్యార్థుల ఆటపాటలతో ఆ బడికి పండగ వాతావరణం తెచ్చారు. కొవిడ్ సమయంలోనూ ఏ ఆటంకం రాకుండా చూసుకున్నారు. దాంతో బడిలో పిల్లలే కాదు వాళ్ల తల్లిదండ్రులూ ఈ టీచరమ్మని ప్రేమించడం మొదలుపెట్టారు. ప్రస్తుతం ఆ బడిలో విద్యార్థుల సంఖ్య 83 మందికి పెరిగింది. పిల్లలందరికీ మధ్యాహ్న భోజన పథకం అమలవుతోంది. ఏకోపాధ్యాయురాలినని భావించకుండా విద్యార్థులను సొంతబిడ్డలా భావిస్తూ పాఠాలు చెబుతున్న విషయం నాలుగేళ్ల కిందటనే అప్పటి కలెక్టర్ దివ్యదేవరాజన్ దృష్టికి వెళ్లింది. దాంతో శ్రీలతని ఉత్తమ ఉపాధ్యాయురాలిగా గుర్తించి వెన్నుతట్టారు. బడి కోసం నాలుగు గుంటల స్థలాన్ని కేటాయించారు. అదింకా మంజూరు కాకపోవడంతో ఇప్పటికీ శ్రీలతే అద్దె చెల్లిస్తూన పాఠశాలను కొనసాగిస్తున్నారు. ఈ విషయం తెలిసి, ప్రస్తుత కలెక్టర్ పక్కాభవనం కోసం రూ.20 లక్షలు మంజూరు. ఉద్యోగం ఎవరైనా చేస్తారు. కానీ కొందరే బాధ్యతగా నా అనుకుని చేస్తారు. అలాంటి వాళ్లలో ఈ శ్రీలత ఒకరు. □

# అనాథల సంక్షేమం కోసం పాటుపడుతూ..

**కన్నవాళ్లెవరో తేలీదు.. అనాథలా పెరిగింది. అష్టకష్టాలూ పడి చదువుకుంది.. కానీ ఉద్యోగార్థం రాసిన అర్హత పరీక్షలో మహిళా రిజర్వేషన్ వర్తించదన్నారు. అయితే అమృతా కర్వందే అందరిలా ఊరుకోలేదు.. మహారాష్ట్ర ప్రభుత్వంతో పోరాడింది. ఎట్టకేలకు అనుకున్నది సాధించింది.. అదిలానో తెలుసుకుందాం.**



నాకు ఊహ వచ్చేటప్పటికే గోవాలోని 'మాతృఛాయ' అనాథాశ్రమంలో ఉన్నాను. రిజిస్టర్ 'అమృత కర్వందే' అని నా పేరు రాసి మరీ నా తండ్రి అక్కడ వదిలేశాడట. అలా అందరూ ఉండీ అనాథగా పెరిగాను. పుణె సేవాసదన్, అహ్మద్‌నగర్ అంటూ ప్రాంతాలు మారుతూనే ఉన్నాను. పద్దెనిమిదేళ్లు వస్తే ఏ అనాథాశ్రమల్లో ఉండనివ్వరు. దాంతో నాకు పెళ్లి సంబంధాలు చూశారు. పెళ్లి చేసుకుంటే.. మళ్లీ నేను మరొకరిమీద ఆధారపడాలి. అలా ఉండకూడదంటే నాకంటూ ఓ గుర్తింపు ఉండాలి. అందుకే బాగా చదివి స్థిరపడాలి అనుకున్నా. తప్పనిసరి పరిస్థితుల్లో హోమ్ నుంచి బయటకు వచ్చేశాను. రావడమైతే వచ్చాను కానీ పై చదువుకి డబ్బుల్లేవు. రైల్వే ప్లాట్‌ఫామ్ మీదే ఉంటూ.. చిన్నచిన్న దుకాణాల్లో పనిచేసేదాన్ని. వంటమనిషిగానూ పనిచేశా. అలా దాచుకున్న డబ్బుతో నైట్ కాలేజీలో చేరి ఎలాగో డిగ్రీ చేశా. పుణెలో ఎంఎ ఎకనామిక్స్ చేయాలని 'సావిత్రీబాయ్ ఫులే' యూనివర్సిటీ ప్రవేశపరీక్ష రాశా. కుల ధ్రువపత్రం లేదన్న కారణంతో రిజర్వేషన్ వర్తించదన్నారు. ఓపెన్ క్యాటగిరీలో రూ.16 వేలు చెల్లించాలన్నారు. అంత డబ్బు లేక వేరే కాలేజీలో చేరాలనుకున్నా. ఆ ప్రిన్సిపల్‌కు నా సమస్య చెబితే చేర్చుకున్నారు. అలా మాస్టర్స్ చేశా. దీంతోపాటు మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కీ ప్రిపేర్ అయ్యా. పరీక్ష రాస్తే 100కి 39 మార్కులొచ్చాయి. మహిళలకు కటాఫ్ 35 మార్కులు కాబట్టి, సాధించగలననుకున్నా. తీరా లిస్ట్‌లో నా పేరు లేదు. కారణం అడిగితే అధికారులెవరూ స్పందించలేదు. చివరికెలాగో ఓ అధికారిని సంప్రదిస్తే అనాథను కావడంవల్ల రిజర్వేషన్ రాదనీ జనరల్ క్యాటగిరీ ప్రకారం కటాఫ్ 46 మార్కులు రావాలనీ చెప్పారు. అలా అర్హత సాధించలేకపోయా. అనాథ అనే కారణంతో మహిళలకొచ్చే రిజర్వేషన్‌లోకి నేను రాననే ఆలోచన నన్ను నిలవనివ్వలేదు. నాలాంటి మరెందరో కోటి కలలతో చదువుకుంటున్నారు. వారికీ ఇలా జరగకుండా నావంతుగా ఏదైనా చేయాలనిపించింది. నా ప్రయత్నంగా అధికారులు, మంత్రులను కలవడానికి ఎంతో ప్రయత్నించా. వీలు కాలేదు. చివరకు అప్పటి మహారాష్ట్ర ఉప ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు వినతి పత్రిమివ్వ గలిగాను సమస్య వివరించి నాలాంటి వారందరికీ న్యాయం జరిగేలా చూడమని అభ్యర్థించాను. దాన్ని పరిశీలించింది ప్రభుత్వం. అనాథలకు విద్య, ఉద్యోగాల్లో ఒక శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తున్నట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం 2018లో ప్రకటించింది. దీనివల్ల నాలాంటి ఎందరికో ప్రయోజనం చేకూరుతుంది.అనాథల సంక్షేమానికి పాటుపడటమే లక్ష్యంగా ఎన్జీవోలతో కలిసి పనిచేస్తున్నా. అలాగే పేద పిల్లలకు పుస్తకాలు, దుస్తులు వంటివాటితోపాటు ఉచిత విద్యాబోధననీ అందిస్తున్నా. ఇందుకుగానూ 'శారద దుర్గ స్త్రీ శక్తి సహా' పలు పురస్కారాలనూ అందుకున్నా. కలెక్టరు అయ్యి పేదల సంక్షేమం కోసం పాటుపడటం నా లక్ష్యం. □




# అందమైన ఆర్గాంజా ఫ్యాషన్



పట్టు పరికిణీలో ఆడపడుచులు బుట్ట బొమ్మలా ఉన్నా.. లెహంగాలు తెచ్చే అందమే వేరు. అందులోనూ రంగు రంగుల పూల డిజైన్లతో, తక్కువ బరువుతో ఉండే ఆర్గాంజా లెహంగాలు భలే లుక్ ఇస్తాయి. అందుకే ఆ తరం, ఈ తరం అనే తేడా లేకుండా కాలేజీ అమ్మాయిల నుంచి నడివయసు వాళ్లవరకూ వీటిని వేసుకుని మురిసిపోతున్నారు. ఎంబ్రాయిడరీ, క్రిస్టల్, మిర్రర్, క్రష్డ్, శాటిన్.. అంటూ రకరకాల లెహంగాలు అతివల మనసు దోచేస్తున్నాయిప్పుడు. అల్లంత దూరాన ఉన్నా కూడా.. ఆకాశంలో తారల్లా మెరిసిపోతున్నారు. ఒకప్పుడు పెళ్లిళ్లు, వేడుకలంటేబ్రైడ్, బోల్డ్ రంగులే. కానీ, ప్రస్తుతం మ్యూటెడ్, పేస్టల్ షేడ్స్ ఇష్టపడే వారి సంఖ్య పెరుగుతోంది. అందుకే ఈ పూల ఆర్గాంజా లెహంగా ఒక్కటన్నా ఉండాల్సిందే అనుకుంటున్నారంతా. ఇక ఫ్యాషన్ ప్రియుల సంగతి చెప్పనక్కర్లేదు. వాళ్ల వార్డ్‌రోబ్‌లో అయితే, ఆర్గాంజా లెహంగా తప్పక ఉండాల్సిందే. అందుకే హల్దీ, మెహందీ, సంగీత్‌లకు మోడ్రన్‌గా కనిపించాలనుకుంటే ఫ్లోరల్ డిజైన్‌లను ఎంచుకుంటున్నారు ముద్దుగుమ్మలు. ఏ రిసెప్షన్, స్నేహితురాలి పెళ్లికో అయితే, కొంచెం గ్రాండ్‌గా బ్లౌజ్‌కూ, స్కర్ట్ బోర్డర్‌కూ జరీ, సీక్విన్స్ ఎంబ్రాయిడరీ లాంటివి చేయించి.. పెళ్లి కళ అంతా మాదే అనేస్తున్నారు. పైగా సందర్భమేదైనా ఫ్యాషనబుల్‌గా, హుందాగా ఉండడంతోపాటు సౌకర్యంగానూ ఉంటాయివి. వీటి మీదకు మరీ హెవీ జ్యూయెలరీ అవసరం కూడా ఉండదు. కాబట్టి, మెడలో ఓ చిన్న చోకర్ వేసుకుని జుట్టు వదిలేస్తే చాలు. సింపుల్ లుక్‌లో మెరిసిపోతారంతే. పైగా వేసవి, వర్షాకాలాల్లో ఎలాంటి చిరాకు లేకుండా హాయిగా, తేలిగ్గా ఉండి గాల్లో తేలుతున్న ఫీలింగ్‌నీ కలిగిస్తాయి మీరూ ప్రయత్నిస్తారా మరి!









## చెలి చిట్కా

బూడిద గుమ్మడి కాయగాని లేదా కొబ్బరికాయగాని పసుపురాసి బొట్టు పెట్టి వీధిగుమ్మం ముందు వేలాడగట్టిన ఆ ఇంటి వారికి నరఘోష దృష్టి దోషం తగలదు.

# ఇడ్లీ ఏటీఎమ్ !



వేడివేడి ఇడ్లీలు తిన్నప్పుడు ఉండే మజానే వేరు. ఇంట్లో చేసుకుంటే తప్ప బయట వేడివేడిగా తినడం కొద్దిగా కష్టమే. అందులోనూ ఏ రానరతిపూటో తినాలనుకుంటే మరీ కష్టం. ఆ ఇబ్బంది లేకుండా ఇక నుంచి అర్ధరాత్రి కూడా వేడివేడి పొగలు కక్కే ఇడ్లీలను తినొచ్చు. అదెలా అంటారా? ఇడ్లీ ఏటీఎమ్‌కెళ్లి బటన్ నొక్కితే చాలు. మీరెన్ని కోరుకుంటే అన్ని అప్పటికప్పుడు వండిన రుచికరమైన వేడి ఇడ్లీలు.. చట్నీతో కలిసి అందుతాయి. బాగుంది కదా! ఈ ఏర్పాటు బెంగళూరుకు చెందిన ఫ్రెష్‌హాట్ రోబోటిక్స్ అనే స్టార్టప్ సంస్థ ఈ ఇడ్లీ ఎటిఎమ్‌ని లేదా ఇడ్లీ బాట్‌ని. ప్రారంభించింది. 2016లో శరణ్‌హితమత్ అనే ఆయన ఆరోగ్యం బాగోలేని తన కూతురుకి తినిపించడం కోసం ఇడ్లీలు కొందామని ఊరంతా తిరిగినా ఎక్కడా దొరకలేదట. మరోసారి స్నేహితుడు సరేష్ చంద్రశేఖర్‌తో కలిసి బయటకు వెళ్లినప్పుడు చల్లారి పోయి గట్టిగా రాళ్లలా మారిన ఇడ్లీలు పలకరించాయట. దీనికి అప్పటికప్పుడు తయారు చేసే మెషీన్ ఇడ్లీలే మార్గమని చెప్పి ఇద్దరూ కలిసి ఈ ఇడ్లీ బాట్‌ని తయారుచేశారు. మెనూలో ఆర్డర్ ఇస్తే ఒక నిమిషంలో ఇడ్లీలని ఇచ్చేస్తుంది. ఒకేసారి 72 ఇడ్లీలను పన్నెండు నిమిషాల్లో తయారుచేయగలదు. త్వరలో దోసబాట్, రైస్ బాట్ కూడా చేయాలనుకుంటున్నారు వీళ్లు. □

## ఆరోగ్య భాగ్యం

# అధిక ఆకలి



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**ఆకలి ఎక్కువగా ఉండడం, కంట్రోల్ లేకుండా ఎక్కువగా తినడం,** ఎంతతిన్నా కడుపు నిండనట్లుండడాన్ని పాలీఫేజియా, హైపర్ ఫాజియా, బులేమియా అని అంటారు.

**రకాలు:** ఇది కంటిన్యూగా నెలలు, సంవత్సరాలుంటే పర్సిస్టెంట్ హైపర్‌ఫాజియా అంటారు. కొందరిలో ఆగి ఆగి వస్తుంది. దీన్నే ఇంటర్‌మిటెంట్ హైపర్ ఫాజియా అంటారు. అతిగా జాగింగ్ చేసిన, పనిచేసినా, జిమ్ చేసినా, ఆపరేషన్ తర్వాత, గర్భిణీల్లో, అనారోగ్యం నుండి కోలుకుంటున్నప్పుడు ఆకలి ఎక్కువగా ఉండాన్ని హైపర్ పాగియా (పాలీఫాగియా) అంటారు. అలాగే కొందరిలో నిద్ర పట్టకపోయినప్పుడు బిజీగా ఉన్నప్పుడు రాత్రిళ్ళు తీరిక దొరికేసరికి ఆకలి ఎక్కువగా ఉండి తెల్లవారేవరకు నిద్ర రాకుండా ఉండడానికి తింటుంటారు. దీన్నే నైట్ డైనింగ్ సింద్రోమ్ అని అంటారు.

**కారణాలు:..** జెనిటిక్ వ్యాధులు, జన్యుపరమైన రుగ్మతలు కడుపులో టేప్‌వార్మ్స్ ఉన్న, గ్రెలీన్ హార్మోన్ ఎక్కువైనా, డయాబెటిస్, రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గినా లేదా పెరిగినా, హైపర్ థైరాయిడ్‌జిమ్, గ్రేవ్స్ డిసీజ్, ఆందోళన, డిప్రెషన్ అధిక వత్తిడి వల్ల కార్టిసాల్ హార్మోన్ ఎక్కువైన ఆకలి పెరుగుతుంది. బహిష్టుకి ముందు, పాలిచ్చేటప్పుడు, పిసిఓడి, గర్భం ఉన్నప్పుడు, కార్టికోస్టిరాయిడ్స్, ఇన్సులిన్, ఓరల్ పిల్స్, ఆంటి డిప్రెషన్, ఆంటి సైకోటిక్ మందులు వాడేటప్పుడు ఆకలి ఎక్కువవుతుంది. పాంక్రియాజ్, మెదడులో కంతులున్నప్పుడు తక్కువ కేలరీలున్నా ఆహారం తీసుకోవడం, వల్ల ఎక్కువగా కార్బోహైడ్రేట్స్ తీసుకోవడం వల్ల కూడా ఆకలి ఎక్కువవుతుంది.

**లక్షణాలు :** విరేచనాలు, అధిక బరువు లేదా బరువు తగ్గడం, వాంతులు, వికారం, గుండెలో మంట, చిరాకు, పొట్ట ఉబ్బరం, దాహం ఎక్కువ. అధిక మూత్ర విసర్జన, అధిక చెమటలు, నర్వస్‌నెస్, తలనొప్పి, మణుకు, కళ్ళు తిరగడం, నిద్రలేమి ఏకాగ్రత లేకపోవడం, మూడ్ ఛేంజ్స్. సరిగా పనిచేయలేక పోవడం తరచు జబ్బు పడడం, నీరసం వంటి లక్షణాలు కన్పిస్తాయి.

**రిస్క్ :,.** ఆడవారిలో జెనిటిక్ వ్యాధులున్నా, ఫ్యామిలీ హిస్టరీ ఉన్న, ఆల్కహాల్ త్రాగే వారిలో, డైటింగ్ చేసేవారిలో, దీర్ఘ కాలిక వ్యాధులున్న వారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్:** నెగటివ్ థాట్స్ రావడం, గుండా జబ్బులు, పంటి, చిగుళ్ళ వ్యాధులు, బహిష్టులు ఇరెగ్యులర్‌గా రావడం, జీర్ణాశయ సమస్యలు, బైపోలార్, డిప్రెషన్ వ్యాధులు, మంధ్యత్వం, ఆత్మహత్య చేసుకోవాలనుకోవడం, హాని కల్గించుకోవడం, ఆల్కహాల్, డ్రగ్స్ వాడడం, స్థూలకాయం, కృశించిపోవడం వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**జాగ్రత్తలు : హోమియో చికిత్స :** ఏ కారణం వల్ల అధిక ఆకలి వచ్చిందో గమనించి చికిత్స చేయాలి. షుగర్, థైరాయిడ్ వ్యాధుల్ని కంట్రోల్‌లో ఉంచాలి. తగిన విశ్రాంతి అవసరం. ఆహారంలో ప్రోటీన్స్ క్రొవ్వు పదార్థాలు తక్కువగా ఉన్న, నీరు సరిగా త్రాగక పోయినా, పీచు పదార్థాలు లేకపోయినా, ఎక్కువగా పండిపదార్థాలు తీసుకోకుండా లైఫ్ స్టయిల్ అలవాట్లని మార్చుకోవాలి ఆల్కహాల్, మందుల వాడకాన్ని మానివేయాలి. బ్రౌన్‌రైస్, క్యారట్, కీర, టమోటా, బీట్‌రూట్ వెజటబుల్ సలాడ్స్, కూరగాయల జ్యూస్‌ల్ని త్రాగాలి. భోజనానికి ముందు నీళ్ళు త్రాగడం, తేలికపాటి వ్యాయామలు చేయడం, మంచిది. ఉదయం అల్పాహారం మానివేయరాదు. ప్రాసెస్డ్ ఫుడ్, జంక్ ఫుడ్ తినరాదు. స్నాక్స్‌గా శనక్కాయ గింజలు, వాల్‌నట్స్, డ్రై ఫ్రూట్స్, బాదం, జీడిపప్పు, కొబ్బరి, మొలకెత్తిన గింజలు, అవిసె గింజలు, పాలు, పెరుగు, మజ్జిగ, ఓట్స్, తృణ ధాన్యాలు కొద్ది కొద్దిగా తీసుకోవాలి. సోడా, టీ, కూల్‌డ్రింక్స్, ఐస్‌క్రీమ్స్, చాక్‌లెట్స్ కాండీలు, స్వీట్స్ తినరాదు. ఫైబర్ ఉన్న ఆపిల్, కివి, ఆరెంజ్, పియర్, పుచ్చకాయ, ద్రాక్ష తీసుకోవాలి. బచ్చలి, మెంతి, తోటకూర, గోంగూర వంటి ఆకుకూరలు తరచుగా తీసుకోవాలి. స్ట్రెస్ తగ్గించుకోవడానికి సంగీతాన్ని వినడం, బుక్స్ చదవడం, యోగా, నడక, ఎక్సర్‌సైజ్‌లు చేయాలి. ఆహారాన్ని స్పీడ్‌గా తినకుండా మెల్లగా నమిలి తినాలి. అన్ని పోషకాలు సులభంగా జీర్ణమయ్యే విధంగా చూసుకోవాలి. అవసరమైతే కౌన్సిలింగ్ తీసుకోవాలి. □

# వయసు తగ్గిస్తుంది..



**తేలిగ్గా జీర్ణమై, గొప్ప పోషకాలను అందించేవాటిలో పిస్తా ముందుంటుంది.** ఇందులో ఎ, బి3,బి5, బి6, సి, ఇ-విటమిన్లు, ప్రొటీన్లు, ఫ్యాట్, పీచు, చక్కెర, పొటాషియం, మెగ్నీసియం, మాంగనీస్, కాపర్ భాస్వరం, ఫొలేట్, ఐరన్, జింక్, కాల్షియంలు ఉన్నాయి. వీటిని తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణప్రక్రియ సాఫీగా ఉంటుంది. కంటిచూపు మెరుగవు తుంది. కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది. ఊబకాయం రాదు. పిస్తాపప్పులు వృద్ధాప్యంలో వచ్చే అనేక సమస్యలను నివారిస్తాయి. రక్తపోటును క్రమబద్ధం చేస్తాయి. న్యూరోడీజెనరేటివ్ సమస్యను, కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధిస్తాయి. కంటి ఆరోగ్యానికి మేలు చేసే కెరొటినాయిడ్స్ వీటిలో విసానతరంగా ఉన్నాయి. అలాగే ఈ పప్పుల్లో యాంటీఆక్సిడెంట్, యాంటీవైరల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ డయాబెటిక్ గుణాలు ఉన్నాయి. పిస్తాలోని ఎమినో యాసిడ్స్ రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచితే..కె-విటమిన్ వయసును కనిపించనివ్వదు. వేయించి, ఉప్పు చల్లిన పిస్తా పప్పులు ఎక్కువ రుచిగా ఉండే మాట నిజమే కానీ పచ్చివి మరింత శ్రేష్ఠం. ఐస్‌క్రీమ్, పుడ్డింగ్, స్వీట్లు, కుకీస్. వంటి వాటికి పిస్తాపప్పులు అదనపు రుచిని తెస్తాయి. పిస్తా తినడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాదు, రోజంతా ఉత్సాహంగా ఉండేట్లు చేస్తుంది. ఇవి మేలు చేసేవే అయినపనపటికీ వాతంతో బాధపడే వారు, మూత్రపిండాల సమస్య ఉన్నవారు చాలా తక్కువ తినాలి. నట్ ఎలర్జీ ఉన్నవాళ్లు వీటికి పూర్తిగా దూరంగా ఉండాలి. □

# విగ్రహాల విశిష్టత



**శిల, లోహ విగ్రహాలకు** భిన్నంగా పూరీ దేవాలయంలో దేవతామూర్తులు కర్రతో రూపుదిద్దుకోవటం విశేషం. దారువుతో (కొయ్య) తయారైనందువల్ల ఇక్కడి మూలమూర్తిని దారుబ్రహ్మం అంటారు. అలాగే ఒకే దారువు సుదర్శనమూర్తితో కలిపి నాలుగు విగ్రహాలుగా అయ్యిందని పురాణోక్తి. ఈ విగ్రహాల శిల్పరీతి అపురూపం. ఇక్కడి దేవతలు వదన ప్రధాన దేవతలు. అంటే భావ ప్రకటనకు స్థానమైన ముఖాలే ప్రధానంగా ఉన్న విగ్రహాలు. ఈ ప్రతిమల్లో జ్ఞానేంద్రియాలే ప్రముఖంగా కనిపించటం విశేసం. వీటిని తొలుత చతుర్ముఖ బ్రహ్మ ప్రతిష్ఠించాడన్నది పురాణ వచనం. ఆయన విధించిన నియమాల ప్రకారం-పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే ప్రతి అధిక ఆషాఢంలో పూజారులకు కలలో కనిపించే విశేష దారువులు సేకరించి కొత్త విగ్రహాలను మలుస్తారు. పాత ప్రతిమల స్థానంలో కొత్త విగ్రహాలను ప్రతిష్ఠించటం ఆనవాయితీ. ప్రధానమూర్తి నయనాలు గుండ్రంగా, రెప్పలు లేకుండా ఉంటాయి. పరమాత్ముడు రెప్ప వేయకుండా అనుక్షణం కాపాడుతాడు అనటానికిది సాక్ష్యం. పూరీ జగన్నాథుడికి చక్ర నయనుడు అని కూడా పేరు. నల్లని జగన్నాథుడు తెల్లని బలభద్రుడు, పసుపుపచ్చని సుభద్రమ్మలతో పాటు స్తంభాకృతిలో ఉన్న మరో దారువుపై చక్రాయుధ దైవమైన సుదర్శనస్వామి ఈ ఆలయంలో దర్శనమిస్తాడు. □

ఆధ్యాత్మికం

# ఈ పండులో పోషకాలు మెండు!



**డ్రాగన్ ఫ్రూట్.. ఈ మధ్య ఎక్కడ చూసినా ఈ విదేశీ పండు చర్చే. ఇప్పుడు మన దగ్గరా వీటిని విస్తారంగా పండిస్తుండటంతో అందరికీ అందుబాటులోకి వచ్చేసింది. మరి ఇంతకీ ఇది చేసే మేలెంటో తెలుసుకుందాం..**

- ఇందులో పీచు, మాంస కృతులు, ఇనుము, జింక్, మెగ్నీసియం, ఫాస్పరస్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. నిస్సత్తువ నుంచి బయటపడాలంటే ఈ పండు ముక్కలు కాసిన్ని తింటే చాలు. అలానే రక్తహీనతను అధిగమించాలన్నా ఐరన్ అధికంగా ఉండే వీటిని తీసుకోవచ్చు.
- డ్రాగన్ పండులో ఉండే పిటయా అనే పోషకం రోగనిరోధకతను పెంచుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి హాని చేసే ఫ్రీరాడికల్స్‌ని నాశనం చేసి క్యాన్సర్ ముప్పుని అడ్డుకుంటాయట. ఇక, ఇందులోని ప్లేవనాయిడ్లు, ఫినోలిక్ యాసిడ్, ఆస్కార్బిక్ యాసిడ్, ఫైబర్ వంటివి చక్కెర స్థాయుల్ని అదుపు చేస్తాయి. ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ని మెరుగుపరుస్తాయి.
- ఇక దీని గింజల్లో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు మేలు చేసే కొలెస్ట్రాల్‌ని పెంచితే, మెగ్నీసియం గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నీరు, పీచు సమృద్ధిగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండటమే కాదు.. బరువూ అదుపులో ఉంటుంది. □

# టీమిండియా కెప్టెన్‌గా సూర్య



## శ్రీలంక పర్యటనకు జట్టు ఖరారు

## ఈ సిరీస్‌కు ఐదుగురు ప్లేయర్లు ఔట్

## జింబాబ్వేలో మెరిసినా హ్యాండిచ్చిన సెలక్టర్లు

**న్యూ ఢిల్లీ:** త్వరలో శ్రీలంకతో జరగబోయే పరిమిత ఓవర్ల సిరీస్‌ల కోసం భారత జట్టును ప్రకటించింది. వన్డే జట్టుకు రోహిత్ శర్మ సారధ్యం వహించనుండగా, టీ 20, వన్డే రెండు జట్లకు శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా ఎంపియ్యాడు. టీ20 జట్టు కెప్టెన్సీని ఆశించిన హార్ధిక్ పాండ్యాకు మొండి చెయ్యి ఎదురైంది. వన్డే జట్టుకు హర్షిత్ రాణా కొత్తగా ఎంపికయ్యాడు. కెఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ వన్డేల్లోకి రీ ఎంట్రీ ఇచ్చారు. కోహ్లీ కూడా వన్డే జట్టులో ఉన్నాడు. రిషబ్ పంత్, రియాన్ పరాగ్, శుభ్‌మన్‌గిల్, మహ్మద్‌సిరాజ్, వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబే, అర్షదీప్ సింగ్, అక్షర్ పటేల్, ఖలీల్ అహ్మత్ రెండు జట్లకు ఎంపికయ్యారు. హార్దిక్‌కు మాత్రం వన్డే జట్టులో చోటు దక్క లేదు. ఇక ఇటీవల జరిగిన జింబాబ్వే పర్యటనలో అద్భుత ప్రదర్శన చేసి టీమిండియా విజయానికి కారకులైన ఆటగాళ్లకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) సెలక్టర్లు హ్యాండిచ్చారు. శ్రీలంక పర్యటనకు సిద్ధమవుతున్న నేపథ్యంలో టీమిండియా ప్లేయర్లను సెలక్టర్లు ఎంపిక చేశారు. ఈ సిరీస్‌తో చాలా మంది ప్రపంచ కప్ గెలిచిన ఆటగాళ్లు తిరిగి జట్టులోకి వచ్చారు. అయితే జింబాబ్వే సిరీస్‌లో అదరగొట్టి రాణించిన ఐదుగురు ప్లేయర్లను మాత్రం పక్కనపెట్టడం ఇప్పుడు వివాదాస్పదమవుతోంది. ఈ నెలాఖరులో భారత్ జట్టు శ్రీలంకలో పర్యటించనుంది. మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు భారత జట్టును ప్రకటించగా, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అయితే మెరికల్లాంటి ప్లేయర్లను పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. జింబాబ్వే సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లో ఎడమ చేతి వాటం ఓపెనర్ అభిషేక్ శర్మ సెంచరీ సాధించాడు.

కేవలం 46 బంతుల్లోనే సెంచరీ కొట్టాడు. దీంతో పాటు, బౌలింగ్‌లోనూ చెప్పుకోదగ్గ ప్రదర్శన కనపరిచాడు. ఇటూంటి ప్రదర్శన చేసినా అభిషేక్ శ్రీలంక టూర్‌లో లేదు. ఇక లంక పర్యటన కోసం భారత్ టీ 20 జట్టు నుండి యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ తొలగించబడ్డాడు. ఇటీవల ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ కోసం జింబాబ్వేలో పర్యటించిన భారత్ జట్టులో రుతురాజ్ సభ్యుడిగా ఉన్నాడు. ఈ సిరీస్‌లో అతడు 4 మ్యాచ్‌ల్లో 133 పరుగులు చేసి బాగానే ఆకట్టుకున్నా లంక పర్యటనకు మాత్రం ఛాన్స్ దక్కలేదు. ఫాస్ట్ బౌలర్ ఆవేశ్ ఖాన్ జింబాబ్వేలో మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడేందుకు అనుమతించినప్పటికీ 6 వికెట్లు పడగొట్టగలిగాడు. దీనితర్వాత కూడా ఆవేశ్ జట్టులో భాగం కాలేదు.

ఇక ముఖేశ్ కుమార్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో 8 వికెట్లు పడగొట్టాడు. సిరీస్‌లోని చివరి మ్యాచ్‌లో 4 వికెట్లు కూడా తీశాడు.

ఇది అతని కెరీర్‌లో అత్యు త్తమ ప్రదర్శన కూడా కావడం విశేషం. అయినా లంక పర్యటలో టీమిండియాలో చోటు దక్క లేదు. జింబాబ్వే పర్యటనలో టీ 20 ప్రపంచ కప్ హీరోల్లో ఒకడైన కులదీప్ యాదవ్‌కు విశ్రాంతి లభించింది. అందువల్ల అతను శ్రీలంకతో జరిగిన జట్టులో తిరిగి వస్తాడని అందరూ భావించారు కానీ కుల్దీప్ జట్టులో భాగం కాలేదు. వన్డేల్లో అవకాశం వచ్చినా టీ 20కి దూరమయ్యాడు.



## మెగా వేలంలో ఆ ఐదుగురిపైనే గురి

### ఆటగాళ్ల కొనుగోలుకు ఒక్కో ఫ్రాంచైజీకి రూ. 120 కోట్లు!

**న్యూ ఢిల్లీ:** ఆ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) రంగం సిద్ధం చేస్తోంది. ఈ సీజనుకు ముందుగా మెగా వేలం జరగనుండటంతో ఫ్రాంచైజీల రిటైన్ లిస్టులో బోర్డు మరి కొద్ది రోజుల్లో తుది నిర్ణయం తీసుకోనుంది. తదుపరి వాటిపై ఒక ప్రకటన విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అయితే ఇండియన్ ప్రీమియర్ లీగ్-2022 మెగా వేలం మాదిరిగానే 3+1 (ఆంటిఎం)కే భారత్ క్రికెట్ బోర్డు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఒక వేళ ఈ ప్రతిపాదన కన్ఫర్మ్ అయితే ఫ్రాంచైజీలు అన్నీ కూడా ఐదు సీజ్లనకు సరిపడా బలమైన టీమ్స్‌ను రూపొందించాల్సిన పని పడుతుంది. అలాగే రిటైన్ చేసుకునే జాబితాలో కూడా పలు కీలక మార్పులు చేసుకోవాల్సిన పరిస్థితి తప్పనిసరి కానుంది. ఈ క్రమంలోనే సన్ రైజర్స్ హైదరాబాద్ తమ జట్టులో రిటైన్ చేసుకునే జాబితాను ఇప్పటికే సిద్ధం చేసుకున్నట్లు సమాచారం అందింది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మతో పాటుగా, షాబాజ్ అహ్మద్‌లను రిటైన్ చేసుకుంటుందనే వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఇక రైట్ టూ మ్యాచ్ కార్డు కింద హైదరాబాద్ ఆల్ రౌండర్ నితీస్ రెడ్డిని తమ సన్ రైజర్స్ టీమ్‌లోకి తీసుకునేందుకు ఆ ఫ్రాంచైజీ నిర్వహకులు కావ్యా మారన్ దాదాపు ఒక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇదే జరిగితే దాదాపు సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజ్ స్టార్ ప్లేయర్స్ అందరూ మెగా వేలంలోకి రానున్నారు. ఇక్కడ ఆరెంజ్ ఆర్మీ ఏ మాత్రం దిగులు పడాల్సిన పనిలేదని దీనిపై స్పష్టత కూడా ఇచ్చినట్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్యాట్ కమిన్స్, క్లాసన్, మార్క్‌రమ్, ఫిలిప్స్, జాన్సన్, వాషింగ్టన్ సుందర్, నటరాజన్, హసరంగా, భువనేశ్వర్ కుమార్ లాంటి ఆటగాళ్లను మళ్లీ వేలంలో తక్కువ ధరకు కొనుగోలు చేసేందుకు సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇదే సందర్భంలో కెఎల్ రాహుల్, రోహిత్ శర్మ లాంటి దిగ్గజ ఆటగాళ్లు మెగా వేలంలో వస్తారనే ప్రచారం జరుగుతుండటంతో కావ్య మారన్ వారిపై ఎక్కువ సొమ్ము వెచ్చించేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోపక్క అనేక ఫ్రాంచైజీలు తదుపరి మూడు సీజన్లకు రిటైన్ చేయాల్సిన ఆటగాళ్ల సంఖ్యను పెంచాలని భారత్ క్రికెట్ బోర్డును కోరాయి. పాతనిబంధనల ప్రకారం గరిష్టంగా నలుగురు ప్లేయర్లను ఉంచుకునేం దుకు ఫ్రాంచైజీలకు అనుమతి ఇచ్చింది. ఇందులో ముగ్గురు భారతీయులు, ఇద్దరు విదేశీ ఆటగాళ్ల కంటే ఎక్కువ ఉండకూడదు. అయితే దీన్ని పెంచాలని పలు ఫ్రాంచైజీలు విజ్ఞప్తులు చేస్తున్నాయి. ఇక అన్ని ఫ్రాంచైజీల సిఒఒలు ఆటగాళ్ల జీతం పరిమితిని పెంచాలని కోరాయి. ఇది ఐపీఎల్ 2023 నుండి 2024 వరకూ 5 శాతం పెరిగింది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు కనీసం 10 శాతం పెరుగుదలను చేసే అవకాశాలను బిసిసిఐ పరిశీలిస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిబంధనల మేరకు ఒక ఫ్రాంచైజీ 25 మంది ఆటగాళ్లను (గరిష్టంగా 8 ఓవర్సీస్) కొనుగోలు చేయవచ్చు. అంటే ఈ ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలకు 110 నుండి 120 కోట్ల రూపాయల వరకూ అవసరం ఉంటుందని అంచనా.

## ఒలింపిక్స్‌లో భారత్‌కు 35 పతకాలు!

**న్యూ ఢిల్లీ:** పారిస్ వేదికగా 2024 ఒలింపిక్స్ ఈవెంట్ అట్టహాసంగా ప్రారంభమవుతోంది. ఇందులో వివిధ దేశాలకు చెందిన ప్లేయర్లు పతకాల వేట కోసం బరిలోకి దిగుతున్నారు. అయితే ఈ సారి భారత్ అథ్లెట్లు ఎక్కువ పతకాలు సాధిస్తారన్న అంచనాలు భారీగానే ఉన్నాయి. వాస్తవానికి భారతదేశం ఒలింపిక్స్‌లో స్వాతంత్ర్యానికి ముందు 1900 సంవత్సరం నుండే పాల్గొంటోంది. అప్పటి నుండి 25 సమ్మర్ ఒలింపిక్స్‌లో మొత్తం 35 పతకాలను గెలుచుకుంది. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మరిన్ని పతకాలను కొల్లగొట్టే లక్ష్యంతో భారత్ అథ్లెట్లు బరిలోకి దిగుతున్నారు. మొత్తం పతకాల సంఖ్యలో భారత్ సాధించిన సంఖ్య అంతగా ఆకర్షణీయంగా లేకపోయినప్పటికీ ఆల్ టైమ్ టేబుల్లో మాత్రం 57వ స్థానంలో ఉంది. అలాగే భారత్ ఎప్పుడూ వింటర్ ఒలింపిక్స్ పతకాలు గెలవలేదు. ఇక 1896, 1904, 1908, 1912 సమ్మర్ ఒలింపిక్స్‌లో భారత్ పాల్గొన లేదు. ఇక ఇప్పటి వరకూ ఒలింపిక్స్‌లో భారత్ ప్రస్థానాన్ని చూస్తే బ్రిటీస్ పాలనలో ఉండగానే 1900లో భారత్ ఒలింపిక్ అరంగేట్రం చేసింది.

## టెస్టుల్లో ఇంగ్లండ్ విధ్వంసం

### వెస్టిండీస్‌పై ప్రపంచ రికార్డ్



**న్యూ ఢిల్లీ:** టెస్టుల్లో ఇంగ్లండ్ దూకుడును ఏ మాత్రం తగ్గకుండా అత్యున్నత ప్రదర్శనతో అదరగొడుతోంది. ప్రత్యర్థి ఎవరైనా, గడ్డ ఎక్కడైనా బజ్ బాల్ ఆట తీరుతో ఫ్యాన్స్‌ను టెన్షన్లకు గురి చేస్తోంది. ప్రస్తుతం వెస్టిండీస్‌పై సొంత గడ్డపై జరుగుతున్న టెస్టుల్లోనూ ఇంగ్లండ్ ఓ రేంజ్‌లో రెచ్చిపోతోంది. టెస్టులో టీ 20 బ్యాటింగ్ చూపిస్తూ సరికొత్త తీరుకు నాంది పలుకుతోంది. ట్రెంట్ బ్రిడ్జ్ వేదికగా వెస్టిండీస్‌తో ప్రారంభమైన రెండో టెస్టులో కేవలం 26 బంతుల్లోనే 50 పరుగులను పూర్తి చేసుకుంది. ఓపెనరల్ బెన్ డకెట్ చెలరేగడంతో ఇంగ్లండ్ టెస్ట్ క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లోనే 50 పరుగుల మార్క్‌ను అందుకున్న జట్టుగా ప్రపంచ రికార్డు సృష్టించింది. ఇంగ్లండ్ కేవలం 42 ఓవర్లలోనే 50 పరుగులను బాదేసింది. ఇప్పటి వరకూ ఈ రికార్డ్ ఇంగ్లండ్ పేరిట ఉండటం విశేషం. 1994లో దక్షిణాఫ్రికాపై ఇంగ్లండ్ 4.3 ఓవర్లలో 50 పరుగులు చేసింది. తాజాగా వెస్టిండీస్‌పై చెలరేగడంతో తమ రికార్డ్‌ను తామే బద్దలు కొట్టుకుంది. తొలి ఓవర్లో ఇంగ్లండ్ నాలుగు పరుగులు చేసి క్రాలి వికెట్‌ను కోల్పోయింది. అయితే జయదేశ్ సీల్స్ వేసిన రెండో ఓవర్‌లో డకెట్ నాలుగు ఫోర్లు కొట్టడంతో 19 పరుగులు వచ్చాయి. మూడో ఓవర్లో 12 పరుగులు, నాలుగో ఓవర్లో 9 పరుగులు వచ్చాయి. ఇక ఐదో ఓవర్ తొలి రెండు బంతులకు 6 పరుగులు రావడంతో ఇంగ్లండ్ 4.2 ఓవర్లలో 50 పరుగులు పూర్తి చేసి వరల్డ్ రికార్డ్ నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో ఓపెనర్ డకెట్ 32 బంతుల్లో హాఫ్ సెంచరీ చేయడం విశేషం డకెట్ జోరుతో ఇంగ్లండ్ ప్రస్తుం 24 ఓవర్లు ముగిసే సరికి 2 వికెట్లు నష్టానికి 126 పరుగులు చేసింది. క్రీజ్‌లో పోప్ 45 పరుగులు, రూట్ 7 పరులుగులతో ఉన్నారు. 71 పరుగులు చేసి డకెట్ ఔటయ్యాడు.

## ఫిఫా ర్యాంకింగ్స్‌లో భారత్‌కు షాక్

**న్యూ ఢిల్లీ:** అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడా సమాఖ్య (ఫిఫా) ర్యాకింగ్స్‌లో భారత్ జట్టుకు షాక్ తగిలింది. మూడు స్థానాలు దిగజారి 124వ ర్యాంక్ దక్కించుకుంది. ఇక ఆసియా టీమ్‌ల జాబితాలో బ్లూ టైగర్స్ 2వ ర్యాంక్‌తో సరిపెట్టుకుంది. తాజాగా ఫిఫా ర్యాకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ ర్యాకింగ్స్‌లో అర్జెంటీనా అగ్ర స్థానంలో సొంతం చేసుకుంది. వరుసగా రెండో ఏడాది కోపా అమెరికా కప్ కొట్టడం మెస్సీ సేనను నంబర్ 1 చేసింది. ఫ్రాన్స్ రెండో స్థానంలో నిలవగా, యూరో ఛాంపియన్‌షిప్ గెలుపొందిన స్పెయిన్ మూడో స్థానానికి దూసుకొచ్చింది. ఇక నిరుడు స్వదేశంలో వరుస ట్రోఫీలు గెలిచిన భారత్ ఫుట్ బాల్ జట్టు ఆ తర్వాత తేలిపోయింది. సునీల్ ఛెత్రీ కెప్టెన్‌గా, ఇగర్ స్టిమాక్ హెడ్ కోచ్‌గా ఉన్నప్పుడు టీమిండియా ప్రపంచ వ్యాప్తంగా 100 లోపు, ఆసియాలో 15 లోపు ర్యాంక్‌లో ఉండేది.

# విండోస్ సేవల్లో అంతరాయం..

**ముంబై, జులై 19:** మైక్రోసాఫ్ట్ విండోస్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. ప్రపంచవ్యాప్తంగా పలువురు యూజర్లకు బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్ దర్శనమిస్తోంది. ల్యాప్‌టాప్/పిసి స్క్రీన్‌లపై ఈ ఎర్రర్ కనిపించి వెంటనే సిస్టమ్ షట్‌డౌన్ గానీ, రీస్టార్ట్ అవుతోంది. దీంతో యూజర్లు ఎక్స్ వేదికగా ఈ సమస్యను తెలియచేస్తూ పోస్టులు పెడుతున్నారు. భారత్ సహా అమెరికా, ఆస్ట్రేలియాలోనూ ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వ, బ్యాంకులు తదితర సేవలకు అంతరాయం ఏర్పడుతోంది. మైక్రోసాఫ్ట్ విండోస్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగా ప్రపంచవ్యాప్తంగా విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడుతోంది. విమాన సేవలు ఆలస్యం, క్యాన్సిలేషన్లకు గురవుతున్నాయి. అమెరికా ఫ్రంటీయర్ ఎయిర్‌లైన్స్ సంస్థ కొన్ని విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. భారత్ లోనూ ఇండిగో, ఆకాశ, స్పైస్‌జెట్, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సేవలపై దీని ప్రభావం పడింది. మైక్రోసాఫ్ట్‌లో తలెత్తిన సాంకేతిక కారణాల అంతరాయం వల్ల బుకింగ్, చెక్-ఇన్ సేవల్లో అంతరాయం ఏర్పడొచ్చని ఆయా విమానయాన సంస్థలు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశాయి. విండోస్‌లో తలెత్తిన సాంకేతిక అంతరాయంపై మైక్రోసాఫ్ట్ స్పందించింది. మైక్రోసాఫ్ట్ 365 యాప్స్, సర్వీసుల్లో తలెత్తిన సమస్యను పరిష్కరిస్తున్నామని పోస్ట్ చేసింది. మా ప్రయత్నాల్లో పురోగతి కనిపిస్తోందని తెలిపింది. మైక్రోసాఫ్ట్ విండోస్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగా అనేకసేవల్లో అంతరాయం ఏర్పడుతోంది. విమాన సర్వీసుల దగ్గరి నుంచి బ్యాంకింగ్ వరకు అనేకరంగాల్లో సమస్యలు తలెత్తుతున్నాయి. సమస్య వెంటనే పరి ష్కారం కాకపోతే పెద్దఎత్తున గందరగోళం తలెత్తే సూచనలు కనిపిస్తున్నాయి. భారత్‌లో అనేక దేశీయ విమానయాన సంస్థల్లో చెకిన్, బుకింగ్ సహా విమాన సర్వీసుల వివరాల్లో అంతరాయంఏర్పడింది. ఆస్ట్రేలియాలో వార్తా సంస్థల ప్రసారాల్లోనూ ఇబ్బందులు తలెత్తాయి. బ్రిటిష్ న్యూస్ ఛానెల్ స్కైన్యూస్ కూడా వార్తలను ఎయిర్ చేయడంలో అవాంతరాలు ఎదుర్కొంది. ఆస్ట్రేలియాలోని వూల్‌వర్త్స్ అనే సూపర్‌మార్కెట్ సేవల్లోనూ అంతరాయం తలెత్తింది. పాయింట్ ఆఫ్ సేల్స్‌లో కస్టమర్ల బ్యాంకు కార్డులు కూడా పనిచేయడం లేదు. కొన్ని దేశాల్లో ఆన్‌లైన్‌తో అనుసంధానమై ఉన్న పోలీసుల వ్యవస్థలు సైతం క్రాష్ అయ్యాయి. లండన్ స్టాక్ ఎక్ఛేంజ్‌లో కూడా సమస్యలు తలెత్తాయి. అక్కడి మెట్రో సర్వీసులు కూడా నిలిచిపోయినట్లు సమాచారం. అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ కార్యకలాపాలు సైతం దెబ్బతిన్నాయి. అమెరికాలో 911 అత్యవసర సర్వీసుల్లోనూ ఇబ్బందులు ఏర్పడ్డాయి.



## రూల్స్ మార్చిన హెచ్‌సిఎల్ టెక్..

**ముంబై, జులై 19:** భారత ఐటి రంగంలో మార్పులు మెరుపు వేగంతో కొనసాగుతున్నాయి. వాస్తవానికి ఇన్నాళ్లుగా అనేక ఫ్లెక్సిబిలిటీలను అందుకున్న టెక్కీలకు కష్టకాలం మొదలైంది. గతంలో కఠినమైన రూల్స్ పెట్టే సంస్థగా టిసిఎస్ పేర్కొందినప్పటికీ, తాజా చర్యలతో హెచ్‌డిఎల్ టెక్నాలజీస్ కూడా తానేమీ తక్కువ కాదని చెప్పకనే చెబుతోంది. దీంతో టెక్కీలు ఆందోళనలో ఉన్నారు. దేశంలోని మూడవ అతిపెద్ద సాఫ్ట్‌వేర్ సేవల సంస్థ హెచ్‌సిఎల్ టెక్ కొత్త పాలసీని విడుదల చేసింది. దీని ప్రకారం ఉద్యోగుల సెలవులను ఆఫీసులో వారి హాజరుతో అనుసంధానం చేయనున్నట్లు తెలిసింది. దీనిపై తమకు సమాచారం ఉందంటూ మనీకంట్రోల్ పేర్కొంది. కరోనా తర్వాత దాదాపుగా దేశంలోని అన్ని ఐటి కంపెనీలు తమ ఉద్యోగులను తిరిగి క్యాంపస్‌కు తీసుకురావడానికి ప్రయత్నాలను ముమ్మరం చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో హైబ్రిడ్ విధానాన్ని అమల్లోకి తెచ్చి వారంలో మూడు రోజులు తప్పకుండా ఆఫీసుల నుంచి పనిచేయాలని సూచించాయి. ఆ తర్వాత టిసిఎస్‌వంటి సంస్థలు వారంలో 5 రోజులు తప్పక ఆఫీసులకు రావాల్సిందేనని ఉద్యోగులను ఆదేశించిన విషయం విదితమే. ఈ క్రమంలో హెచ్‌సిఎల్ టెక్ తన ఉద్యోగులను వారానికి మూడు రోజులు, నెలలో 12 రోజులు ఆఫీసులకు రావాలని సూచించింది. అయితే ఇకపై దీనిని పాటించని ఉద్యోగులపై చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడైంది. దీని ప్రకారం ఉద్యోగి కార్యాలయానికి హాజరుకాని ప్రతి రోజు వారి సెలవులను కత్తిరించబడతాయని విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ అభివృద్ధి సంస్థ హైబ్రిడ్ వర్క్ మోడల్‌కి మారిన ఐదు నెలల తర్వాత వస్తోంది. కంపెనీ తీసుకున్న పాలసీ ప్రకారం ఉద్యోగి హాజరును వారి సెలవులకు అనుసంధానించినట్లు హెచ్ఆర్ ఈ వారం నుంచి మెయిల్ ద్వారా బృందాలకు తెలియచేస్తున్నట్లు వెల్లడైంది. ఇక్కడ విషయం ఏమిటంటే ఉద్యోగి ఆఫీసులకు రాకుండా పనిచేసినప్పటికీ వారు సెలవులో ఉన్నట్లుగా పరిగణించబడతున్నందున చాలా మంది ఆందోళన చెందుతున్నారు. ఒకవేళ లీవ్ బ్యాలెన్స్ పూర్తయితే అవి వేతనంతో కోతలకు దారితీస్తాయని వారు చెబుతున్నారు. మూడేళ్లలోపు కంపెనీలో పనిచేస్తున్న హెచ్‌సిఎల్ టెక్ ఉద్యోగులు 18 వార్షిక సెలవులతో పాటు ఒక పర్సనల్ లీవ్ పొందేందుకు అర్హులు.



## 20వ అంతస్తు నుంచి దూకిన బిజినెస్ టైకూన్

**వాషింగ్టన్, జులై 19:** అమెరికా వ్యాపారవేత్త జేమ్స్ మైఖేల్ క్లైన్ ఎత్తైన భవనం నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. 2000లో ఫాండాంగో మూవీ టికెటింగ్ వ్యాపారాన్ని ప్రారంభించిన ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ 64యేళ్ల జేమ్స్ మైఖేల్ క్లైన్ మంగళవారం ఉదయం మాన్‌హాటన్‌లోని కింబర్లీ హోటల్ 20వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక వార్తా నివేదిక పేర్కొంది. న్యూయార్క్ పోలీస్ డిపార్ట్‌మెంట్ ప్రకటన ప్రకారం, పోలీసు అధికారులు ఉదయం 10:19 గంటలకు హోటల్‌కు చేరుకుని ఎత్తు నుంచి పడిపోయిన వ్యక్తిని గుర్తించి దర్యాప్తు చేపట్టారు. ఆయన గదిలో సూసైడ్ నోట్ లభించినట్లు తెలుస్తోంది. మైఖేల్ క్లైన్‌కు భార్యపమేలా బిక్లైన్, ఆరుగురుపిల్లలు ఉన్నారు. ప్రస్తుతం ఎన్‌బిసి యూనివర్సల్, వార్నర్ బ్రదర్స్ యాజమాన్యంలో ఉన్న ఫాండాంగోను 2011లో వీడిన తర్వాత, క్లైన్ తన అక్రెటివ్ కంపెనీ ద్వారా అక్యుమెన్, ఇన్సూరియన్, అకోలేడ్‌లను స్థాపించారు. హెడ్జ్ ఫండ్ బ్రిడ్జ్‌వాటర్ అసోసియేట్స్‌తో సహాఅనేక టెక్ కంపెనీలు, వెంచర్ కేపిటల్ వ్యాపారాలను క్లైన్ నిర్వహించారు. జక్స్‌టాపోస్‌కి ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా ఉన్నారు. జంతు సంరక్షణ న్యాయవాది అయిన ఆయన నేషనల్ ఫిష్ అండ్ వైల్డ్ లైఫ్ ఫౌండేషన్ చైర్మన్‌గా కూడా పనిచేశారు.



## రూ.8 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

# వాణిజ్యం

**ముంబై, జులై 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలకు బ్రేక్ వేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు నష్టపోయాయి. వచ్చే వారం కేంద్ర బడ్జెట్ ప్రకటన నేపథ్యంలో ముఖ్యంగా మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. దీంతో ఒక సెషన్‌లో ఏకంగా రూ.8 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం రూ.454.4 లక్షల కోట్ల నుంచి రూ.446.4 లక్షల కోట్లకు తగ్గింది. సెన్సెక్స్ ఉదయం 81,585.06 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత నష్టాల్లోకి జారుకుంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. చివరికి సెన్సెక్స్ 738.81 పాయింట్లు క్షీణించి 80,604.65 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 269.95 పాయింట్ల నష్టంతో 24,530.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.66గా ఉంది. ఇన్ఫోసిస్, ఐటిసి, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేర్లు మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 85 డాలర్ల వద్ద ట్రేడయింది. బంగారం ఔన్స్ ధర కాస్త క్షీణించి 2,414.30 డాలర్ల వద్ద కొనసాగింది. మైక్రోసాఫ్ట్‌లో తలెత్తిన అంతరా యం ప్రభావం తమపై లేదని బిఎస్ఇ, ఎన్ఎస్ఇలు ప్రకటించాయి. తమ సేవలు యథావిధిగా కొనసాగినట్లు వేర్వేరు ప్రకటనల్లో వెల్లడించాయి. మైక్రోసాఫ్ట్ తలెత్తిన సాంకేతిక అంతరాయం కారణంగా ప్రపంచవ్యాప్తంగా విమాన సర్వీసులు, బ్యాంకింగ్ సేవలతో పాటు లండన్ స్టాక్ ఎక్ఛేంజీలూ ప్రభావితమైన నేపథ్యంలో ఈ మేరకు ప్రకటన విడుదలచేశాయి.



## పేటిఎం నష్టాలు రూ.840 కోట్లు..

**ముంబై, జులై 19:** పేటిఎం బ్రాండ్‌తో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఫిన్‌టెక్ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ నష్టాలు మరింత పెరిగాయి. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ఈ కంపెనీ రూ.838.9కోట్ల ఏకీకృత నష్టాన్ని నివేదించింది. క్రితంయేడాది ఇదే మూడునెలల కాలంలో రూ.357 కోట్ల నష్టాన్ని నివేదించింది. మరోవైపు ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికపు ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ.2,464 కోట్ల నుంచి 33.5 శాతం తగ్గి రూ.1,639 కోట్లకు చేరింది. 'ఎంప్లాయీస్ స్టాక్ ఆప్షన్ ఓనర్‌షిప్ ప్లాన్' నుంచి రూ.545 కోట్లను పక్కన పెడితే తమ ఆదాయం, ఎబిటా అంచనా లకు అనుగుణంగానే ఉందని కంపెనీ తెలిపింది. రెండో త్రైమాసికంలో ఇది మరింత మెరుగవుతుందని పేర్కొంది. వ్యయాల సర్దుబాటు, కార్యకలాపాలు మెరుగవడం అందుకు దోహదం చేస్తుందని తెలిపింది. ఉద్యోగులపై చేసే వ్యయంలో యేటా రూ.400-500 కోట్లు పొదుపు చేయాలని కంపెనీ లక్ష్యంగా నిర్దేశించుకుంది. త్రైమాసిక ప్రాతిపదికన ఈ వ్యయంలో తొమ్మిది శాతం తగ్గుదల నమోదైనట్లు కంపెనీ పేర్కొంది. ఆర్థిక సేవల విభాగం నుంచి వచ్చే ఆదాయం రూ.280 కోట్లని కంపెనీ తెలిపింది. మార్కెటింగ్ సేవల నుంచి రూ.321 కోట్లు అందినట్లు వెల్లడించింది. క్రితం త్రైమాసికంతో పోలిస్తే ఇవి తగ్గినట్లు పేర్కొంది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో కొన్ని సేవల్లో అంతరాయం ఏర్పడినట్లు గుర్తుచేసింది. దీంతో చెల్లింపుల ద్వారా వచ్చే ఆదాయం రూ.900 కోట్లుగా నమోదైనట్లు చెప్పింది. ఆంక్షల తర్వాత దెబ్బతిన్న కొత్త వారి చేరిక క్రమంగా గాడినపడుతున్నట్లు వెల్లడిం చింది. పాతవ్యాపారుల వద్ద ఉన్న డివైజ్‌లను కొత్తవారికి అనుసంధాని స్తున్నట్లు తెలిపింది. ఫలితంగా డివైజ్ సబ్‌స్క్రిప్షన్ ఆదాయం పెరుగుతుం దని ఆశాభావం వ్యక్తం చేసింది. నెలవారీ లావాదేవీల యూజర్ల సంఖ్య 7.8 కోట్ల వద్దస్థిరంగా ఉన్నట్లు తెలి పింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో వ్యాపారరుణాలు రూ.2,508 కోట్లకు చేరినట్లు కంపెనీ తెలిపింది. వీటిలో 50శాతం పాత కస్టమర్లు తీసుకున్నవేనని పేర్కొంది. సగటు రుణం మొత్తం వార్షిక ప్రాతిపదికన రూ.1.9 లక్షల నుంచి రూ.2.25 లక్షలకు పెరిగినట్లు వెల్లడించింది.



## యూజర్స్ ధోరణిపై ఆర్‌బిఐ, సెబి ఆందోళన..

**న్యూఢిల్లీ, జులై 19:** ప్రజలు తమ పొదుపును ఇన్వెస్ట్ చేసేందుకు కేపిటల్ మార్కెట్‌లను ఎంచుకుంటున్నట్లు రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. బ్యాంకుల్లో పార్క్ చేయడం లేదా పెట్టుబడి పెట్టడం కంటే మార్కెట్స్‌ను మెరుగైనవిగా భావిస్తున్నట్లు చెప్పారు. మోడరన్ బిఎఫ్ఎస్ఐ సమ్మిట్ 2024లో ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయ కుటుంబాలు సాధారణంగా పెట్టుబడులకు బ్యాంకులను మొదటి ఎంపికగా చూసేవని దాస్ గుర్తుచేశారు. కానీ కాలం మారుతున్న క్రమంలో కేపిటల్‌మార్కెట్లు, ఇతర ఆర్థిక మధ్యవర్తులకు ప్రాధాన్యత పెరుగుతున్నట్లు తెలిపారు. ఈ విషయంలో వినియోగదారుల ప్రవర్తనలో గుర్తించదగిన మార్పు కనిపించినట్లు పేర్కొన్నారు. మార్కెట్లలో ఇన్వెస్ట్‌మెంట్స్ వల్ల మంచి రాబడులే కాకుండా పలు ట్యాక్స్ బెనిఫిట్స్ కూడా లభిస్తుండడం ప్రాధాన్యత సంతరించుకున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. సాంప్రదాయ పెట్టుబడి సాధనాల నుంచి దూరంగా మ్యూచువల్ ఫండ్స్, ఇతర సేవింగ్స్ పథకాల్లోకి ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రవాహం పెరుగుతూ పోతోందని ఆర్‌బిఐ గవర్నర్ వెల్లడించారు. ఈ మార్పు బ్యాంకింగ్ రంగంపై గణనీయమైన ప్రభావం చూపించనున్నట్లు చెప్పారు. క్రెడిట్, డిపాజిట్ల మధ్య అంతరాన్ని తగ్గించడానికి బ్యాంకులు ప్రత్యామ్నాయ పద్ధతులను అన్వేషించాలని సూచించారు. ఇదే సమయంలో స్టాక్ మార్కెట్లలో ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్‌లో పెరుగుతూ పోతున్న ధోరణిపై మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి కూడా ఆందోళన వ్యక్తం చేసింది. హెడ్జింగ్ కోసం ఉద్దేశించిన ఫ్రేమ్‌వర్క్‌ను స్పెక్యులేషన్ పంథాలో ఉపయోగించడం సరికాదని భావిస్తోంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.